PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 159 | విజయవాడ, శనివారం 13 జనవరి 2024 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 13 January 2024 | Rs

కోటి సంతకాల సేకరణ ప్రారంభం

- సమ్మె శిబిరాల్లో ముగ్గులు, భోగి మంటలతో నిరసన
- 32వ రోజు కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

లోపలి పేజీలో..

సుమిత్ మూడేళ్ల తర్వాత..

- ఆస్ట్రేలియన్ ఓపెన్ సింగిల్స్‌కు అర్హత



మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీకి సుమిత్ నాగల్ అర్హత సాధించాడు. శుక్రవారం జరిగిన అర్హతపోటీ ఆఖరిరౌండ్‌లో 28వ సీడ్ సుమిత్ 6-4, 6-4తో 14వ ర్యాంకర్ అలెక్స్ మోల్కాన్(స్లొవేకియా)ను వరుససెట్లలో చిత్తుచేశాడు. ఈ మ్యాచ్ సుమారు 2గంటల 3నిమిషాలసేపు సాగింది. ఎటిపి ర్యాంకింగ్స్‌లో నాగల్ 139వ స్థానంలో ఉండగా.. మోల్కన్ 118వ ర్యాంక్ ఆటగాడు. సోమవారం జరిగే తొలిరౌండ్‌లో సుమిత్ 31వ ర్యాంకర్ బుబ్లిక్(కజకిస్తాన్)తో తలపడనున్నాడు. 2020, 2019లో యుఎస్ ఓపెన్‌కు, 2021లో ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు అర్హత సాధించాడు.

'తరలింపు'పై స్టే కొనసాగింపు

- హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

ప్రభుత్వ కార్యాలయాలను విశాఖకు తరలింపు పై స్టే ఉత్తర్వులను రద్దు చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలన్న రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని హైకోర్టు తోసిపుచ్చింది. ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీళ్లను చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ దుర్గాప్రసాదరావులతో కూడిన ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం విచారించింది. అమరావతి నుంచి కార్యాలయాలను తరలించొద్దంటూ ఇచ్చిన తీర్పును నిర్వీర్యం కాకుండా చూడాల్సిన బాధ్యత తమపై ఉందని చెప్పింది. ఈ వ్యాజ్యాలను ప్రభుత్వం చెబుతున్నట్లుగా త్రిసభ్య ధర్మాసనం విచారణ చేయాలో లేక పిటిషనర్లు వాదిస్తున్నట్లు సింగిల్ జడ్జి విచారణ చేపట్టాలో తర్వాత తేల్చుతామని స్పష్టం చేసింది. పిటిషన్లపై డివిజన్ బెంచ్ విచారణ చేపట్టే వరకు విశాఖకు ప్రభుత్వ కార్యాలయాలను తరలించరాదని గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులు కొనసాగుతాయని తెలిపింది.

విశాఖలో క్యాంపు కార్యాలయాలు ఎన్నాళ్లు ఉంటాయి.? ఎంతమంది ప్రభుత్వ సిబ్బంది అక్కడికి వెళతారు. ఏయే శాఖలు అక్కడికి వెళతాయి. ఎన్ని రోజులు అక్కడ ఉంటారు. క్యాంపు ఆఫీసుల విస్తీర్ణం ఎంత ఉంది.? అని ప్రశ్నించింది. 'రాజధానిని తరలించొద్దని త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పు వల్ల ప్రభుత్వానికి ఇబ్బంది ఉందని చెప్పి క్యాంపు కార్యాలయాల తరలింపునకు పూనుకుందనే వాదన కూడా రైతుల్లో ఉందని పేర్కొంది. ప్రభుత్వం తరఫున ఏజీ ఎస్.శ్రీరామ్ వాదిస్తూ, విశాఖకు ప్రభుత్వ కార్యాలయాలను తరలించడం లేదని, ఉత్తరాంధ్ర అభివృద్ధి పనుల సమీక్ష కోసమే సిఎం క్యాంపు కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ వాదనను రాజధాని రైతుల తరఫున సీనియర్ అడ్వకేట్ వున్నం మురళీధరరావు తీవ్రంగా వ్యతిరేకించారు.

బిజెపిని ఓడించండి

భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక పిలుపు

- మద్దతు పార్టీలకూ గుణపాఠం చెప్పాలి
- సదస్సులో గళమెత్తిన పలు పార్టీల, ప్రజాసంఘాల నాయకులు, మేధావులు



భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక సదస్సు లో మాట్లాడుతున్న బివి రాఘవులు, రాకేష్ తికాయత్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

రాజ్యాంగానికి, ప్రజల ప్రజాస్వామిక హక్కులకు హాని తలపెట్టిన బిజెపిని, ఆ పార్టీ మిత్రపక్షాలను, మద్దతుదార్లను రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓడించాలని భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక పిలుపునిచ్చింది. దేశాన్ని అన్ని విధాలా అధోగతి పట్టించిన, సహజ వనరులతో సహా ప్రజా ధనాన్ని కార్పొరేట్లకు దోచిపెడుతున్న, ప్రజల్లో మత, కుల వైషమ్యాలకు కారణమైన మోడీ ప్రభుత్వంపై పార్టీలు, ప్రజాసంఘాలు, మేధావులు, ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని విజ్ఞప్తి చేసింది. ప్రమాదంలో పడ్డ దేశాన్ని రక్షించుకొనేందుకు యావత్ పౌర సమాజం ముందుకు రావాలని కోరింది. మోడీ ప్రభుత్వం మూటగట్టుకున్న దుష్పరిణామాలపై సాధారణ ప్రజలకు వివరించి చైతన్యపర్చే కర్తవ్యాన్ని భుజానికెత్తుకోవాలని తీర్మానించింది. 'మోడీ హటావో- దేశ్ బచావో' నినాదంతో భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ శుక్రవారం విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో సదస్సు నిర్వహించింది. ఈ కార్యక్రమానికి వేదిక కన్వీనర్, రైతు నాయకుడు, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అధ్యక్షత వహించారు. సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, ఆప్, జై భారత్ నేషనల్ పార్టీ నాయకులు, పలు ప్రజాసంఘాల ప్రతినిధులు, మేధావులు పాల్గొని సందేశాలిచ్చారు.

మను ఆధారిత రాజ్యాంగం వస్తుంది: వడ్డే హెచ్చరిక

వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి గెలిస్తే మను ఆధారిత రాజ్యాంగం తెస్తుందని వడ్డే శోభనాద్రీశ్వరరావు హెచ్చరించారు. ఇంకా ఏమన్నారంటే.. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసినప్పుడే ఆర్ఎస్ఎస్ ఈ రాజ్యాంగం తమకు అంగీకారం కాదందన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలి. దేశం రాష్ట్రాల సమాహారం అని రాజ్యాంగం పీఠికలో పేర్కొనగా, ఫెడరల్ స్ఫూర్తికి మోడీ సర్కారు విఘాతం కలిగిస్తోంది. సోదర భావంతో మెలగాల్సిన ప్రజల్లో మతం చిచ్చుపెట్టి లౌకికతత్వానికి ముప్పు తెచ్చిపెట్టింది. మన రాష్ట్రానికి విభజన హామీలు అమలు చేయకుండా ద్రోహం చేసింది. ఎన్నికల్లో బిజెపిని,మిత్రపక్షాలను ఓడించేందుకు అవిశ్రాంతంగా కృషి చేయాలి. అన్ని నియోజకవర్గాల్లో ఆ లక్ష్యం కోసం పని చేయాలి...

రైతు ఉద్యమం స్ఫూర్తిగా బలపడాలి: రాకేష్ తికాయత్

మోడీని ఓడించడానికి ఢిల్లీ రైతు పోరాటం స్ఫూర్తిగా దేశ వ్యాప్తంగా ఉద్యమం బలపడాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) జాతీయ నాయకులు రాకేష్ తికాయత్ అన్నారు. మతోన్మాదం దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్య. ప్రజలందరూ దు్ఖఖిస్తున్నారు. రైతులకు మద్దతు ధర దక్కకపోవడం పెద్ద సమస్యగా ఉంది. ఏ రైతూ సంతోషంగా లేడు. పెట్టుబడిదారుల కబంధ హస్తాల్లోకి రైతులను పెట్టేందుకు కుట్ర జరుగుతోంది. వీటన్నింటికీ విరుగుడు మహోద్యమమే. అందుకు అందరూ సిద్ధపడాలి. దేశం ప్రజాస్వామ్య పునాదులపై నడుస్తోంది. కాపాడుకొనేందుకు సమాయత్తం కావాలి..


ప్రజల మద్దతు కూడగట్టాలి: బివి రాఘవులు

బిజెపిని ఓడించేందుకు ప్రజల్లోకి వెళ్లి మద్దతు కూడగట్టే కర్తవ్యాన్ని తీసుకోవాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు పిలుపునిచ్చారు. 'రాజ్యాంగానికి మూల స్తంభాలైన ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సామాజిక న్యాయం, ఆర్థిక స్వావలంబన, సమాఖ్య వ్యవస్థను బిజెపి ధ్వంసం చేస్తోంది. ఇప్పుడు అడ్డుకోకపోతే తిరిగి రక్షించుకోవడానికి ఎంతో కష్టపడాలి. స్వాతంత్ర్యోద్యమ త్యాగాల ద్వారా రాజ్యాంగం వచ్చింది. రాజ్యాంగ ధ్వంసాన్ని నిరోధించకపోతే దేశానికి, స్వాతంత్ర్యానికి ద్రోహం చేసినట్లే. న్యూస్‌క్లిక్‌పై దాడులు, మీడియాపై ఆధిపత్యం, జర్నలిస్టులపై కేసులు బిజెపి ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం. సినిమాలపైనా దాడే. నటి నయనతారపై అక్కసు చూస్తున్నాం. సైన్స్ కాంగ్రెస్ జరగకుండా చేశారు. ఫెడరలిజం ఉండటం వల్లనే రాష్ట్రాలు ఇలాగైనా ఉన్నాయి. ఈ సభలో వైసిపి, టిడిపి, జనసేన లేవు. ఒక్క సీటు గెలవకపోయినా బిజెపికి ఎపిలోనే ఎక్కువ బలం. బిజెపి వద్ద మూడు పార్టీలూ

మిగతా 2లో

దేశంలో విస్తరిస్తున్న కోవిడ్

- వెయ్యి దాటిన జెఎన్ 1 కేసులు
- టాప్‌లో కర్ణాటక, 2వ స్థానంలో ఏపి



న్యూఢిల్లీ : దేశంలో కోవిడ్ చాప కింద నీరులా విస్తరిస్తోంది. దేశవ్యాప్తంగా నమోదైన కోవిడ్ సబ్-వేరియంట్ జెఎన్ 1 కేసుల సంఖ్య శుక్రవారం నాటికి 1000 దాటింది. తాజాగా ఉత్తరప్రదేశ్‌లో కూడా ఈ కేసులు బయటపడ్డాయి. దీంతో ఇప్పటివరకూ 16 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో జెఎన్ 1 కేసులు వెలుగుచూశాయి. ఈ విషయం ఇండియన్ సార్స్-కరోనావైరస్-2 జెనోమిక్స్ కన్సార్టియం (ఐఎన్ఎస్ఎసిఒజి) సంకలనం చేసిన సమాచారం ద్వారా వెల్లడయింది. శుక్రవారానికి దేశవ్యాప్తంగా మొత్తంగా 1,013 కేసులు గుర్తించారు. అత్యధికంగా కర్ణాటకలో 214 కేసులు నమోదు కాగా, ఆ తరువాత ఆంధ్రప్రదేశ్‌లో 189 కేసులతో దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. వీటి తర్వాత మహారాష్ట్రలో 170, కేరళలో 154, గుజరాత్‌లో 76, గోవాలో 66 కేసులు నమోదయ్యాయి. తెలంగాణ, రాజస్థాన్‌ల్లో చెరో 32, ఛత్తీస్‌గఢ్‌లో 25, తమిళనాడులో 22, ఢిల్లీలో 12, ఉత్తరద్రేశ్‌లో 6, హర్యానాలో 5, ఒడిషాలో 3, పశ్చిమ బెంగాల్‌లో 2, ఉత్తరాఖండ్‌లో ఒక్క కేసును కనుగొన్నారు. జెఎన్.1 కేసులు పెరుగుతున్న నేపథ్యంలో నిరంతరం నిఘా ఉంచాలని రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాలను కేంద్రం కోరింది. కరోనా వైరస్ నియంత్రణ కోసం కేంద్ర ఆరోగ్య శాఖ జారీ చేసిన నిబంధనలను పాటించాలని విజ్ఞప్తి చేసింది. కాగా, శుక్రవారం ఉదయానికి గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా కొత్తగా 609 కరోనా కేసులు గుర్తించారు. దీంతో ప్రస్తుతానికి దేశంలోని క్రియాశీల కేసుల సంఖ్య 3,368కు చేరుకుంది.

చర్చలు విఫలం

అంగన్‌వాడీల సమ్మె యథాతథం

- తొలగిస్తామన్న ప్రభుత్వ హెచ్చరికలు
- ఊరుకోబోమన్న సజ్జల



అంగన్‌వాడీ యూనియన్ల నాయకులతో చర్చిస్తున్న మంత్రి బొత్స, ప్రభుత్వ సలహాదారు సజ్జల, అధికారులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంగన్‌వాడీల సమ్మె నేపథ్యంలో ప్రభుత్వం జరిపిన చర్చలు మరోసారి విఫలమయ్యాయి. వేతనాలు పెంచేది లేదంటూ మొండిగా వ్యవహరించడంతోపాటు విధుల్లో చేరకపోతే తొలగిస్తామని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని చర్చల్లో పాల్గొన్న నేతలపై ప్రభుత్వం బెదిరింపులకు దిగింది. ఇప్పటి వరకూ అంగన్‌వాడీలను ప్రభుత్వం ఏమీ చేయలేదని, ఇక ముందు ఊరుకునేది లేదని ప్రభుత్వ ప్రతినిధులు హెచ్చరించారు. దీంతో చర్చలు అర్థాంతరంగా ముగిశాయి. ప్రభుత్వం అమానుషంగా వ్యవహరిస్తోందని, డబ్బులున్నా పెంచకూడదని నిర్ణయించుకున్నామని, వెంటనే విధుల్లోకి చేరకపోతే ప్రభుత్వం ఏమి చేయాలో అది చేస్తుందని చర్చలకు వచ్చిన ప్రభుత్వ ప్రతినిధులు బెదిరింపులకు దిగారని అంగన్‌వాడీ సంఘాల నాయకులు తెలిపారు. సమ్మె యథాతథంగా కొనసాగుతుందని, సంక్రాంతి అనంతరం మరింత ఉధృతం చేయడంతోపాటు, నిరవధిక నిరాహారదీక్షలు చేపడతామని అంగన్‌వాడీ సంఘాల నాయకులు హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం మూడుగంటలకు అంగన్‌వాడీ సంఘాల నాయకులను చర్చలకు పిలిచిన ప్రభుత్వం ఐదున్నర గంటలకు ప్రారంభించింది. ప్రభుత్వం తరుపున మంత్రి బొత్స సత్యనారాయణ, సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, మహిళా శిశు సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయలక్ష్మి, అంగన్‌వాడీల తరుపున ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బేబీరాణి, సుబ్బరావమ్మ, కోశాధికారి వాణిశ్రీ, ఉపాధ్యక్షులు సుప్రజ, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్(ఎఐటియుసి) నుండి లలితమ్మ, ప్రేమ, ఎపి ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(ఐఎఫ్‌టియు) నాయకులు వి.ఆర్.జ్యోతి, గంగావతి, భారతి పాల్గొన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం ముందుంచిన నాయకులు ప్రభుత్వం ఏమి చేయగలదో చెప్పాలని కోరారు. తమ కీలక డిమాండ్లయిన గ్రాట్యుటీ, వేతనాల పెంపుపై స్పష్టమైన హామీ ఇవ్వాలని సంఘాల నాయకులు కోరారు. నాలుగున్నర గంటల పాటు జరిగిన చర్చల్లో ప్రభుత్వం పాత అంశాలనే చెప్పింది మినహా కొత్తగా ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. పైగా సమ్మె విరమిస్తేనే గతంలో ఇచ్చిన హామీలపై జిఓలు ఇస్తామని, లేనిపక్షంలో ఏమి చేయాలో అదిచేస్తామని బెదిరింపులకు దిగింది. కీలకమైన అంశంలో స్పష్టత లేకుండా చర్చలు ఏమిటని నాయకులు ప్రశ్నించగా, చేయాలనుకున్నది చేస్తామని,

మిగతా 2లో

ఢిల్లీలో కదంతొక్కిన విద్యార్థిలోకం

- ఎన్ఇపిని తిరస్కరించాలని, బిజెపిని ఓడించాలని పిలుపు

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ పూర్తి చేయాలి

- సేవలపై అవగాహన కల్పించాలి
- వైద్యారోగ్యశాఖ సమీక్షలో సిఎం జగన్

సంక్రాంతి రద్దీ

- హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్

లోపలి పేజీలో..

రాజ్యసభ బరిలో టిడిపి?

- అసంతృప్తులతో వైసిపికి కష్టకాలం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రాజ్యసభ స్థానాలకు జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బరిలోకి దిగడానికి సిద్ధపడుతున్నట్లు తెలిసింది. సంఖ్యాబలం ప్రకారం టిడిపికి ఒక్కస్థానాన్ని కూడా గెలిచే అవకాశం లేకపోయినప్పటికీ, వైసిపిలో పెరుగుతున్న అసంతృప్తి తమకు అనుకూలంగా మారే అవకాశం ఉందని ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు. దీంతో కనీసం ఒకరిని, వీలైతే మరొకరిని కూడా రాజ్యసభ ఎన్నికల బరిలోకి దింపాలని టిడిపి భావిస్తున్నట్లు సమాచారం. రాజ్యసభకు రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న టిడిపికి చెందిన కనకమేడల రవీంద్రకుమార్, సిఎం రమేష్ (ప్రస్తుతం బిజెపి), వైసిపికి చెందిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పదవీకాలం ముగియనుండటంతో ఆ స్థానాలకు ఏప్రిల్ లోపు ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేపట్టింది. ప్రస్తుతం అసెంబ్లీలో పార్టీల వారీగా వున్న బలాబలాలను చూస్తే వైఎస్సార్ కాంగ్రెస్‌కు 151, తెలుగుదేశంకు 23 స్థానాలు వున్నాయి. అసెంబ్లీ బలబలాలను పరిశీలిస్తే మూడు రాజ్యసభ స్థానాలను వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సునాయాసంగా గెలిచే అవకాశం వుంది. అయితే సాధారణ ఎన్నికల్లో విజయం కోసం వైసిపి సిట్టింగ్‌లను మార్చేందుకు తీవ్రమైన కసరత్తు చేపట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే 59 స్థానాలకు అభ్యర్థులను మారుస్తూ వైసిపి అధిష్టానం మూడు విడతలుగా జాబితాలను విడుదల చేసింది. మరికొంత మందిని మార్చేందుకు కసరత్తు చేస్తోంది. ఇందులో అవకాశం దక్కని సిట్టింగ్‌లు అవమానంతో రగిలిపోతున్నారు. బహిరంగంగానే తమ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వైసిపిలో నెలకొన్న అసంతృప్తులను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు తెలుగుదేశం ఎత్తుగడలను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిసింది. వీరిలో కొందరితో ఇప్పటికే చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. 2014 ఎన్నికల్లో వైసిపి నుండి గెలిచిన ఎమ్మెల్యేల్లో 23 మంది టిడిపిలో చేరడంతో 2019 ఎన్నికలకు ముందు జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో మొదట టిడిపి మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఆర్థికంగా బలమైన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని వైసిపి రంగంలోకి దించడంతో తెలుగుదేశం మూడో అభ్యర్థిని పోటీకి పెట్టకపోవడంతో నాడు మూడు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. ఇప్పుడు అదే వ్యూహాన్ని అమలు చేయాలని టిడిపి భావిస్తోంది. టిడిపి నుండి 23 మంది మాత్రమే గెలుపొందినా, అందులో నలుగురు పార్టీని వీడి వైసిపిలో

మిగతా 2లో

తౌబాల్ నుంచి రాహుల్ న్యాయ యాత్ర

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈ నెల 14 నుంచి చేపట్టనున్న 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' ప్రారంభ వేదికను మార్చారు. మణిపూర్ రాజధాని ఇంఫాల్ నుంచి ఈ యాత్ర ప్రారంభించాలని తొలుత నిర్ణయించారు. రెండు రోజుల క్రితం కాంగ్రెస్ నాయకులు మణిపూర్ సిఎం బీరెన్ సింగ్‌ను కలిసి యాత్రకు అనుమతివ్వాలని కోరగా, శాంతి భద్రతల దృష్ట్యా నిరాకరిస్తున్నట్లు తెలిపారు. రాహుల్ యాత్రకు షరతులతో కూడిన అనుమతులిస్తూ ఇంఫాల్ జిల్లా మేజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో తౌబాల్ జిల్లాలోని ఓ ప్రయివేటు మైదానం నుంచి ప్రారంభించాలని నిర్ణయించినట్లు కాంగ్రెస్ మణిపూర్ పిసిసి అధ్యక్షులు కె మేఘచంద్ర తెలిపారు. జోడో న్యాయ్ యాత్రలో పాల్గొనేవారిని 'న్యాయ యోధులు'గా పరిగణిస్తామని, ఆసక్తి వున్నవారు 9891802024కు ఫోన్ చేయవచ్చునని పేర్కొన్నారు. ఈ నెల 14న మణిపూర్‌లో మొదలై మార్చి 30న ముంబయిలో ముగుస్తుంది. 15 రాష్ట్రాల్లోని 110 జిల్లాల మీదుగా 6,713 కిలోమీటర్ల మేర యాత్ర నిర్వహించనున్నారు.

జిఓ ఒకటి కొట్టివేత

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రంలోని బిఇడి కళాశాలల్లో తనిఖీలు చేసే అధికారాన్ని ఎపి ఉన్నత విద్యా మండలికి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఓ ఒకటిని కొట్టేస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి సుజాత శుక్రవారం తీర్పు చెప్పారు. చట్ట ప్రకారం ఏదైనా ఓ అధికారికే తనిఖీ అధికారాన్ని బదలాయించేందుకు వీలుందని తేల్చారు. ప్రైవేట్ బిఇడి కళాశాలల్లో తనిఖీలు చేసే అధికారాన్ని ఎపి ఉన్నత విద్యా మండలికి కల్పిస్తూ ఈ నెల 1న జిఓ ఒకటిని ప్రభుత్వం జారీ చేయడాన్ని ప్రైవేట్ బిఇడి కాలేజీల మేనేజ్‌మెంట్ల సంఘం అధ్యక్షులు కె గుండారెడ్డి, ఇతర కాలేజీలు హైకోర్టులో సవాల్ చేశారు. తనిఖీ చేసే అధికారం యూనివర్సిటీలకు మాత్రమే ఉందని పిటిషనర్ల తరపున న్యాయవాది మతుకుమిల్లి శ్రీవిజయ్ వాదించారు.

మధ్యంతర ఉత్తర్వులకు నిరాకరణ

ప్రజాశక్తి-అమరావతి

పులివెందుల కోర్టు విచారణపై మధ్యంతర ఉత్తర్వుల జారీ చేయాలన్న మాజీ మంత్రి వైఎస్ వివేకా కుమార్తె నర్రెడ్డి సునీత, అల్లుడు రాజశేఖరరెడ్డి, సిబిఐ అధికారి రామ్‌సింగ్ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. వీరిపై కింది కోర్టులో ఫిర్యాదు చేసిన వివేకా పిఎ కృష్ణారెడ్డి వాదనల తర్వాతే తగిన ఆదేశాలిస్తామని జస్టిస్ బి భానుమతి శుక్రవారం స్పష్టం చేశారు. తమను వేధిస్తున్నారంటూ కృష్ణారెడ్డి పులివెందుల కోర్టులో చేసిన ఫిర్యాదు తర్వాత కోర్టు ఆదేశాలతో పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేయాలని ఆ ముగ్గురూ వేసిన పిటిషన్లపై విచారణను ఫిబ్రవరి 22కు వాయిదా వేశారు.

చర్చలు విఫలం

(మొదటిపేజీ తరువాయి)

డిమాండ్లు, సమ్మెలు చేసినంత మాత్రాన పెంచాలని ఏమీ లేదని హెచ్చరింపు ధోరణిలో ప్రభుత్వ ప్రతినిధులుమాట్లాడారు. నోటీసులు ఇస్తున్నామని, విధుల్లో చేరకపోతే ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూడటంతోపాటు అవసరమైతే విధుల నుండి తొలగిస్తామని అన్నారు.

పెంచకూడదనేది ప్రభుత్వ నిర్ణయమన్నారు కె.సుబ్బరావమ్మ, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు)

ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ . చర్చల అనంతరం వెలగపూడి సచివాలయంలో చర్చల బృందం తరుపున మీడియాతో మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీకి అదనంగా వర్కర్‌కు రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.20 వేలు, హెల్పర్‌కు రూ.10 వేలు, మట్టి ఖర్చులు రూ.20 వేలు ఇస్తామని తెలిపారని చెప్పారు. మినీ వర్కర్లను వర్కర్ల స్థాయికి పెంపునకు సంబంధించి ఇంతవరకు జిఓ ఇవ్వలేదని వివరించారు. అయితే ప్రభుత్వం ఏమి చేయగలదో దానిపై నిర్దిష్ట హామీ ఇవ్వాలని కోరామని, వేతనం 2024 జులై నెలలో పెంచుతామని మాత్రం చెప్పారని, అయితే ఎంత పెంచుతామనేదీ చెప్పలేదని అన్నారు. పెంపుదల ఎంత అనేది స్పష్టమైన హామీ ఇవ్వాలని అందరం కోరామని, ప్రభుత్వం వైపు నుండి చలనం లేదని తెలిపారు. ఏది ఇవ్వగలుగుతారో అదన్నా చెప్పాలని కోరినా స్పందించలేదని పేర్కొన్నారు. తాము వేతనాలు పెరుగుతాయనే ఉద్దేశంతోనే చర్చలకు వచ్చామని, శుక్రవారం జరిగిన చర్చల్లో ఆ దిశగా ప్రభుత్వం ఎటువంటి ముందడుగూ వేయలేదని వివరించారు. పైగా డబ్బులున్నా పెంచకూడదని ప్రభుత్వం నిర్ణయించుకుందని, ఐదేళ్లకోసారి పెంచాలని పాలసీ పెట్టుకున్నామని చర్చల్లో తెలిపారని వివరించారు. వెంటనే విధుల్లో చేరాలని, చేరకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని, తొలగిస్తామని బెదిరించారని చెప్పారు. ఇటువంటి బెదిరింపులకు తలొగ్గేది లేదని అన్నారు. అంగన్‌వాడీలు ఎలాంటి పరిస్థితుల్లోనూ భయపడేది లేదని, జగనన్నకు విన్నపమన్న కార్యక్రమం పేరుతో కోటి సంతకాలు సేకరిస్తామనిపేర్కొన్నారు.

ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

అంగన్‌వాడీలు నిరంతరం సమ్మె చేస్తామంటే ప్రత్యామ్నాయం చేయక తప్పదని, ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. సమ్మె చేస్తే డిమాండ్లు నెరవేర్చేటట్లయితే అందరూ సమ్మెలు చేస్తారని అన్నారు. ప్రభుత్వం ఎంత వరకు చేయగలదో అంత చేస్తామని తెలిపారు. సమ్మెలో ఉన్నవారికి నోటీసులు ఇస్తున్నారని, అనంతరం చేయాల్సింది చేస్తామని హెచ్చరించారు. సమ్మె చేయాల్సినంత కాలం చేశారని, వివిధ రాజకీయ పార్టీలు వారిని రెచ్చగొడుతున్నాయని తెలిపారు. ఒక్కసారి నోటీసు ఇచ్చిన తరువాత అందరూ జాయిన్ కాకపోతే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అంగన్‌వాడీలు పెట్టిన కొన్ని డిమాండ్లపై హామీ ఇచ్చామని, సమ్మె విరమిస్తే వాటిని అమల్లోకి తీసుకొస్తామని అన్నారు. రిటైర్మెంట్ సమయంలో ఇంతవరకు రూ.50 వేలు ఇచ్చేవారని, దీనిపై కేంద్రానికి లేఖ రాసి అక్కడ నుండి వచ్చిన గైడెన్స్ ప్రకారం అమలు చేయాలి అనుకున్నాము. అప్పటి వరకూ వర్కర్లకు రూ.1.20 లక్షలు, హెల్పర్లకు రూ.20 వేల నుండి రూ.50 వేలకు పెంచాలని నిర్ణయించామని తెలిపారు. మట్టి ఖర్చులకు రూ.15 వేలు ఉంటేదాన్ని రూ.20 వేలకు పెంచామని పేర్కొన్నారు. గౌరవవేతనానికి సంబంధించినంత వరకు 2019 జులైలో సిఎం వెయ్యి రూపాయలు పెంచారని, ఎప్పుడైనా వేతనం సవరించాలంటే కనీసం ఐదు సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. శుక్రవారం జరిగిన చర్చల్లో వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఖచ్చితంగా పెంచుతామని హామీనిచ్చామని, దీన్ని మినిట్స్‌లోనూ రికార్డు చేశామని వివరించారు. అలాగే రిటైర్మెంట్ వయస్సును 60 నుండి 62 ఏళ్లకు పెంచామని తెలిపారు. ప్రమోషన్ వయస్సు పరిమితిని 45 నుండి 55 వరకు పెంచామని తెలిపారు. టిఎ, డిఎలు ఒకటి లేదా రెండు నెలలకు ఒకసారి ఇస్తామని తెలిపామన్నారు.

సంక్రాంతి రద్దీ

హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్



ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల వద్ద బారులుతీరిన వాహనాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

సంక్రాంతి పండుగ రద్దీ మొదలైంది. ఈ నెల 12 నుంచి 17వ తేదీ వరకు సెలవులు ఉండటంతో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని సొంతూళ్లకు జనం భారీగా తరలి వెళుతున్నారు. దీంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై భారీగా రద్దీ నెలకొంది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద శుక్రవారం ఉదయం నుంచి ట్రాఫిక్ నిలిచిపోయింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో టోల్‌ప్లాజా సిబ్బందితో కలిసి స్థానిక పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. హైదరాబాద్‌లోని ఎంజిబిఎస్, జూబ్లీబస్‌స్టేషన్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. రెగ్యులర్ బస్ సర్వీసులతో పాటు స్పెషల్ బస్సులను హైదరాబాద్ శివారు ప్రాంతాల నుంచి టిఎస్‌ఆర్‌టిసి నడుపుతోంది.

శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాద్ నుంచి బయలు దేరిన వాహనాలు ఉదయం 11 గంటలకు ఆంధ్రాలోకి ప్రవేశించడం ప్రారంభమయ్యాయి. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లులోని జిఎంఆర్ టోల్ గేట్, కంచికచర్ల మండలం కీసరలోని టోల్‌ప్లాజాల వద్ద వాహనాలు సంఖ్య భారీగా పెరిగింది. కీసర టోల్‌గేట్ వద్ద పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఒక్కొక్క వాహనం ముందుకు కదలడానికి సుమారు ఐదు నుంచి పది నిమిషాల సమయం పడుతోంది. నందిగామ, కంచికచర్ల, ఇబ్రహీంపట్నంతోపాటు విజయవాడలో వాహనాల రద్దీ పెరిగి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రోడ్డు దాటడానికి పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

టోల్‌ప్లాజా వద్ద పోలీసుల బందోబస్తు

ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు కంచికచర్ల ఎస్‌ఐ సుబ్రహ్మణ్యం తన సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నారు. టోల్ రుసుము వసూలుకు ఎక్కువ సమయం పట్టకుండా అవసరమైతే అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

అప్పీల్‌ల పరిష్కారానికి ఆదేశాలపై ఆర్‌టిసి ఉద్యోగ సంఘాల హర్షం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చిన్న చిన్న కారణాలతో క్రమశిక్షణ చర్యలకు గురై విధులకు దూరంగా వుంటున్న ఎపిఎస్‌ఆర్‌టిసి ఉద్యోగులకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం పట్ల ఆర్‌టిసిలోని ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. దాదాపు 20 నెలలుగా అప్పీల్‌కు అవకాశాలు లేక ఉద్యోగులు ఇంటివద్దనే వుండాల్సి వచ్చిందని, ఈ నేపథ్యంలో అప్పిలేట్‌కు మార్గదర్శకాలను ఆర్‌టిసి తయారుచేయడం పట్ల ఎన్‌ఎంయు, ఎంప్లాయీస్ యూనియన్, ఎస్‌డబ్ల్యుఎఫ్ వేర్వేరుగా హర్షం వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశాయి.

ఈ మేరకు ఎన్‌ఎంయు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పివి రమణారెడ్డి, వై శ్రీనివాసరావు, ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పలిశెట్టి దామోదరరావు, జివి నర్సయ్య, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలాని బాషా, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ సుందరయ్య, ఎం అయ్యపురెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కెఎస్ బ్రహ్మానందరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పుంగనూరులో పోలీసుల దాష్టీకం

- బిసివై కార్యకర్తలపై చెప్పులతో దాడి
- రామచంద్ర యాదవ్ అరెస్టు
- ధర్మ పోరాట సభ భగ్నం



బిసివై కార్యకర్తను చెప్పుతో కొడుతున్న పోలీసులు

ప్రజాశక్తి - పుంగనూరు (చిత్తూరు జిల్లా)

భారత యువజన చైతన్య పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ చేపట్టిన ధర్మ పోరాట సభను శుక్రవారం పోలీసులు భగ్నం చేశారు. జగన్ ప్రభుత్వ నిరంకుశ విధానాలపై ఆయన శనివారం ధర్మపోరాట సభకు పిలుపునిచ్చారు. చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం చదల్ల గ్రామంలో సభకు ఏర్పాట్లు చేస్తుండగా పలమనేరు డిఎస్‌పి సుధాకర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి అడ్డుకున్నారు. సభకు అనుమతిలేదని రామచంద్ర యాదవ్‌కు నోటీసు అందించారు.

సభకు అనుమతి ఇస్తే లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందని, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని, అనుమతి ఇవ్వడం కుదరదని నోటీసులో పేర్కొన్నారు. సభను రద్దు చేసుకోవాలని సూచించారు. సభ ఏర్పాట్లను అడ్డుకుంటుండగా బిసివై కార్యకర్తలు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో బిసివై కార్యకర్తలను పోలీసులు చెప్పులతో కొట్టారు. రామచంద్ర యాదవ్‌తోపాటు పలువురిని బలవంతంగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

అనంతరం వారిని విడిచిపెట్టారు. ఈ సందర్భంగా రామచంద్రయాదవ్ మీడియాతో మాట్లాడుతూ ప్రయివేట్ స్థలంలో సభను ఏర్పాటు చేసేందుకు పోలీసులు అడ్డంకులు సృష్టించడం, కార్యకర్తలపైన దాడులు చేయడం సరికాదన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా? నియంతృత్వ రాష్ట్రంలో ఉన్నామా? అని ప్రశ్నించారు. పోలీసుల తీరును ఖండించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గడిచిన నాలుగున్నర సంవత్సరాల్లో దాడులు, దౌర్జన్యాలు, అక్రమాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రెండు నెలల్లో వైసిపి పాలనకు అంతం పలికే సమయం ఆసన్నమైందని అన్నారు.

దౌర్జన్యం దారుణం : వాడ గంగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి

పుంగనూరులో ప్రజాస్వామ్యం రోజురోజుకూ ఖూనీ అవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రమూ చలించకపోవడం శోచనీయం. ధర్మపోరాట సభ ఏర్పాట్లలో రైతులు, కార్యకర్తలు ఉండగా పోలీసులు అణచివేయడానికి ప్రయత్నించడం దుర్మార్గం. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన పోలీసులే ఇష్టారాజ్యంగా దాడి చేయడం తగదు.

సమ్మె విరమణపై తప్పుడు రాతలు

సమగ్ర శిక్షా కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ జెఎసి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె విరమణ విషయమై ఆంధ్రజ్యోతి పత్రిక అవాస్తవాలు రాసిందని ఎపి సమగ్ర శిక్షా కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జెఎసి ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు జెఎసి గౌరవ అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జెఎసి ఆధ్వర్యంలో 22 రోజులు సమ్మె చేస్తే విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సమగ్ర శిక్షా ఉన్నతాధికారుల సమక్షంలో చర్చలు జరిగాయని గుర్తుచేశారు. సమ్మె చేస్తున్న ఉద్యోగుల డిమాండ్లతోపాటు, కొంతమందికి వేతనాలు పెంచుతామని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. దీంతో రాష్ట్ర జెఎసి ఉమ్మడి నిర్ణయంగా సమ్మెను విరమింపజేసిందని పేర్కొన్నారు. కావున ఏకపక్షంగా ఏమీ సాధించకుండా సమ్మెను విరమించారని ఆ పత్రిక తప్పుడు రాతలు రాయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులు వెనక్కిపోవడం వల్లే వెనక్కి తగ్గామని గాలి వార్తలు రాయడం ఏ జర్నలిజం కిందకు వస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. వ్యక్తుల ప్రయోజనం కంటే వ్యవస్థలో ఉండే దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి పత్రికలు సహకరించాలని కోరారు. విశాఖపట్నంలో డిసెంబరు 30న జరిగిన చర్చల్లో ప్రభుత్వం నిర్దష్టమైన హామీ ఇవ్వకపోవడంతో సమ్మెను కొనసాగించామని తెలిపారు. సమగ్ర శిక్షా, కెజిబివిలలో కొన్ని సంఘాల నాయకులు సమ్మెలోకి రాకుండా విచ్ఛిన్నానికి ప్రయత్నించిన ఉద్యోగ ద్రోహులు ఇటువంటి దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. దీనిని ఉద్యోగులు అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమ్మెకు రాకుండా బయటి నుంచి తప్పుడు ప్రచారం చేస్తున్న వారి మాటలను ఆ పత్రిక రాయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. బరిలో దించి ఏమీ లేకుండా వెనక్కి వెళ్లిపోయారని తప్పుడు రాతలు రాసిన పత్రిక యాజమాన్యం సంఘానికి క్షమాపణ చెప్పాలన్నారు. సమగ్ర శిక్ష జెఎసి నాయకత్వం ప్రజాతంత్రయుతమైన పద్ధతిని పాటించిందని, ఉద్యోగ సంఘాల నాయకులు చర్చించి సమ్మెను విరమిస్తూ ప్రకటన చేశారని తెలిపారు. ఎవరితో సంప్రదించకుండా సమ్మెను విరమించారని రాయడం సరికాదని, ఉద్యోగుల ఐక్యతను విచ్ఛిన్నం చేసి నష్టం చేయాలనే ప్రయత్నాలు మానుకోవాలని కోరారు.

చంద్రబాబు, పవన్ కలిసి నిరసన

- భోగి మంటల్లో ప్రజా వ్యతిరేక నిర్ణయ ఉత్తర్వులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కలిసి ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా నిరసన చేపట్టనున్నారు. ఈ నెల 14న రాజధాని అమరావతి ప్రాంతంలో ఇరువురు కలిసి కార్యక్రమం చేపట్టనున్నారు. వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులను ఇరువురూ కలిసి భోగి మంటల్లో వేసి నిరసన వ్యక్తం చేయనున్నారు.

స్వర్ణ యుగానికి నాంది పలికేలా సంకల్పం : చంద్రబాబు

ఐదేళ్ల రాతి యుగపాలనకు ముగింపు పలుకుతూ స్వర్ణయుగానికి నాంది పలికేలా ప్రజలంతా సంక్రాంతి సంకల్పం తీసుకోవాలని టిడిపి అధినేత చంద్రబాబు కోరారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.



వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, చిత్రంలో మంత్రి విడదల రజిని తదితరులు

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ పూర్తి చేయాలి

- సేవలపై అవగాహన కల్పించాలి
- వైద్యారోగ్యశాఖ సమీక్షలో సిఎం జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని నిర్ణీత లక్ష్యంలోగా పూర్తి చేయాలని వైద్యశాఖ అధికారులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. ఆరోగ్యశ్రీ సేవలను ఎలా వినియోగించుకోవాలన్న అంశంపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని చెప్పారు. వైద్యారోగ్యశాఖ అధికారులతో తాడేపల్లిలోని తన నివాసంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. కార్డుల పంపిణీ ప్రగతిని అధికారులను అడిగి సిఎం తెలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ వినియోగంపై ముమ్మరంగా ప్రచారం చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు చేయూతనిచ్చే కార్యక్రమం ఎలా జరుగుతున్నదో నిరంతరం సమీక్ష చేయాలని చెప్పారు. ప్రివెంటివ్ కేర్ అనేది ముఖ్యమని, ప్రతి ఇంటినీ జల్లెడ పట్టి క్యాంపుల ద్వారా అవసరమైన వారికి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రతి ఆరు నెలలకోసారి ఇది జరగాలని చెప్పారు. ఏ గ్రామంలో ఎంతమందికి బిపి, షుగర్ ఉన్నాయి, ఎంతమంది అనారోగ్యంతో బాధపడుతున్నారు, వారికి అందే వైద్యసేవలు తదితర డేటా మ్యాపింగ్ అనేది జరగాలన్నారు. రెండో క్యాంప్ తర్వాత ప్రతి కేసుకు సంబంధించి పరీక్షలు పూర్తిచేయాలని, మరోసారి పరీక్షలు అవసరముంటే చేయాలని తెలిపారు. ఆరోగ్యశ్రీ కార్డు పోయిన వారికీ వైద్యం అందాలని చెప్పారు. కొత్త వైద్య కళాశాలలకు అవసరమైన పరికరాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. జిల్లాల వారీ జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశ గురించి ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. మొత్తం 1,338 క్యాంపులు నిర్వహించామని, స్పాట్ టెస్టింగ్ 98,210 మందికి చేశామని, ఓపి ద్వారా 4,27,910 మంది వైద్యసేవలు పొందారని వివరించారు. సమీక్షలో వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజిని, సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి, వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబు, కార్యదర్శి మంజుల, డైరెక్టర్ జె నివాస్, ఎపిఎంఎస్‌ఐడిసి ఎమ్‌డి మురళీధర్‌రెడ్డి, ఆరోగ్యశ్రీ సిఇఒ డికె బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పాఠ్య ప్రణాళికలో ఫ్యూచర్ స్కిల్స్ విద్యాశాఖ సమీక్షలో సిఎం

ఫ్యూచర్ స్కిల్స్ అంశాన్ని పాఠ్యప్రణాళికలో పొందుపరిచే కార్యక్రమాన్ని త్వరగా పూర్తిచేయాలని విద్యాశాఖ సమీక్షలో సిఎం జగన్ ఆ శాఖ అధికారులను ఆదేశించారు. ఫైనాన్షియల్ లిటరసీలో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి మూడు పాఠశాలలకు ఫ్యూచర్ స్కిల్స్‌పై ఒక నిపుణుడు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఈ నెల 31న రాష్ట్రప్రభుత్వంతో ఐబి ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకోనున్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఐబి బోధనపై శిక్షణ కార్యక్రమాలతోపాటు టీచర్లకు, అధికారులకు ఐబి ప్రతినిధులు శిక్షణ ఇవ్వనున్నారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఐబి విద్యాబోధన ఒకటో తరగతితో ప్రారంభమవుతుందని అధికారులు చెప్పారు. ఈ సమీక్షలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సిఎస్ జవహర్ రెడ్డి, పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, కమిషనర్లు ఎస్ సురేష్‌కుమార్, కాటమనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వుడు నియోజకవర్గాల్లో జగన్ షాడోల పెత్తనం : టిడిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : రాష్ట్రంలోని 36 రిజర్వుడ్ నియోజకవర్గాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నియమించిన షాడోలే పెత్తనం చేస్తున్నారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో ఎమ్మెల్యేలు, ఆఖరికి మంత్రుల పరిస్థితి ఉత్సవ విగ్రహాల కంటే దారుణంగా ఉందని ఆరోపించారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాయలసీమలో దళిత ఎమ్మెల్యేలపై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రజా ప్రతినిధుల్ని సజ్జల రామకృష్ణారెడ్డి, గోదావరి జిల్లాల్లో మిథున్ రెడ్డి, ఉత్తరాంధ్ర వారిపై విజయసాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి అజమాయిషీ చేస్తున్నారని విమర్శించారు. చిత్తూరు వైసిపి అభ్యర్థిగా ఎర్రచందనం స్మగ్లర్ విజయానందరెడ్డి తప్ప జగన్‌కు మంచివాళ్లు దొరకలేదా? అని ప్రశ్నించారు. రెవెన్యూ అధికారులు ఇస్తున్న కులధ్రువీకరణ పత్రాలపై సిఎం జగన్ బొమ్మ ముద్రించొద్దని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య కోరారు. ఈ మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విడివిడిగా లేఖలు రాశారు.

రాజ్యసభ బరిలో టిడిపి?

(మొదటిపేజీ తరువాయి)

చేరారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వైసిపి నుండి నలుగురు ఎమ్మెల్యేలు టిడిపికి అనుకూలంగా వ్యవహరించడంతో ఆపార్టీ వారిని సస్పెండ్ చేసింది. తెలుగుదేశం నుంచి తమ పార్టీలోకి వచ్చిన ఇద్దరికి వైసిపి టికెట్ల కేటాయింపులో మొండిచెయ్యి చూపడంతో వారు ఆగ్రహంగా వున్నారు. వైసిపిలో సీట్లు రాని కొందరు ఎమ్మెల్యేలు దీనిని అన్ని విధాలా ఉపయోగించుకోవాలని భావిస్తున్నారు. కోటి నుండి రెండు కోట్ల వరకు ఒక్కో ఎమ్మెల్యే డిమాండ్ చేస్తున్నట్లు తెలిసింది. సిట్టింగ్‌లలో సీట్లు దక్కని వారితో తెలుగుదేశం టచ్‌లోకి పోతే రాజ్యసభలో మూడో సీట్ కష్టమేనని వైసిపి వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



అమరులకు సంతాపం తెలుపుతున్న పలుపార్టీల, ప్రజాసంఘాల నాయకులు, మేధావులు

బిజెపిని ఓడించండి

(మొదటిపేజీ తరువాయి)

సాగిలపడుతున్నాయి. ప్రాంతీయ పార్టీలను బిజెపి మింగుతుంది. మూడు పార్టీలూ ఆలోచించుకొని ప్రజల వెంట నడవాలి. లేకపోతే సాగిలపడే పార్టీలను పక్కకుతోసేసి ప్రజలు తమను తాము రక్షించుకుంటారు'...

అయోధ్యతో ఎన్నికలకు : అజీజ్ పాషా

అయోధ్య రామాలయాన్ని చూపించి ఎన్నికల్లో గెలవాలని బిజెపి చూస్తోందని సిపిఐ జాతీయ నాయకులు అజీజ్ పాషా అన్నారు. గత ఎన్నికల్లో మల్లే పుల్వామా వంటివి ఈసారి లేవు. పూరి శంకరాచార్య వంటి వారు అభ్యంతరం చెప్పినా వినట్లేదు. మూడు రాష్ట్రాల్లో గెలుపు చూసి భారీ మెజార్టీతో కేంద్రంలో వస్తామంటోంది గోడీ మీడియా. గెలిచిన రాష్ట్రాల్లో పెద్ద మెజార్టీ ఏమీ లేదు. 'ఇండియా' బ్లాక్ కలిసి ఉన్నట్లయితే బిజెపికి ఆ గెలుపు సాధ్యమయ్యేది కాదు. అయోధ్య వెళ్లకపోయినా కాంగ్రెస్ కూడా మృదు హిందుత్వ అంటోంది. కాంగ్రెస్ కర్ణాటక, తెలంగాణాలో వలే రావాలి తప్ప వేరే విధంగా కాదు. బిజెపి వలన దేశానికి ప్రమాదం. ప్రజలు ఐక్యంగా పోరాడాలి.

ప్రజా ఉద్యమాలే రక్ష: వి శ్రీనివాసరావు

ప్రజా ఉద్యమాలతో రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు చెప్పారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని, ఆ పార్టీ మద్దతుదార్లను ఎన్నికల్లో ఓడించాలన్నారు. 'ఈ రాష్ట్రంలో బిజెపికి ఒక్క ఎంపి కూడా లేడు. ఏం చేసిందని వైసిపి, టిడిపి, జనసేన బిజెపి పల్లకి మోస్తున్నాయి. బోయిలుగా ఎందుకు మారాయి? పదవుల కోసం, ఆస్తుల కోసం బిజెపి వద్ద మోకరిల్లి మీ వెనుక ఉన్న కోట్లాది ప్రజానీకానికి ద్రోహం చేస్తారా? ఓట్ల కోసం వచ్చినప్పుడు ఆ పార్టీలను నిలదీసి ప్రశ్నించండి. రైతు ఉద్యమానికి మోడీ తలవంచారు. ఇది ప్రజల విజయం. ప్రజా ఉద్యమాలకే మోడీ, ఆయన మద్దతుదార్లు భయపడుతున్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కార్మికుల ఉద్యమం వల్లనే జరగలేదు. ఇది ప్రజల విజయం. అంగన్‌వాడీలు వీరోచితంగా పోరాడుతున్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఎవరు పోరాడినా వారి వెంట పార్టీలు నడుస్తాయి...



రాకేష్ తికాయత్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న మూడు అంగన్‌వాడీ సంఘాల నాయకులు

ఇక్కడా 'ఇండియా' ఉండాలి: జెడి శీలం

బిజెపి, మిత్రులకు వ్యతిరేకంగా ఈ రాష్ట్రంలో కూడా ఇండియా వేదిక బలపడాలని కాంగ్రెస్ జాతీయ నాయకులు జెడి శీలం అన్నారు. రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం పోరాడే వారందరూ ఒక వేదిక మీదికి, కాంగ్రెస్‌తో కలిసి రావాలన్నారు. 'రాష్ట్రంలో బాబు, జగన్, పవన్.. బిజెపిగా నడుస్తున్నాయన్నాయి. బిజెపి కంటే కాంగ్రెస్ బెటర్. దౌర్భాగ్యంలో మహాభాగ్యం కాంగ్రెస్. మాతో అందరూ కలిసి రావాలి' అని అన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీలకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు చెప్పారు.

మోసం చేసే బిజెపి అక్కర్లేదు: తమ్మారెడ్డి

ప్రజలను మోసం చేసే బిజెపి దేశానికి అవసరం లేదని ప్రముఖ సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్ అన్నారు. పద్మావతి సినిమాకు మద్దతిచ్చినందుకు హైదరాబాద్‌లోని ఒక బిజెపి ఎంఎల్‌ఎ తెలుగు సినీ పరిశ్రమ కుటుంబాల్లోని మహిళలందరూ చెడ్డవాళ్లని కామెంట్ చేశారని గుర్తు చేశారు. రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిన తరుణంలో వచ్చే ఎన్నికల్లో ప్రజలు చైతన్యం ప్రదర్శించాలని భారత రాజ్యాంగ హక్కుల వేదిక రాష్ట్ర కన్వీనర్ కె విజయరావు అన్నారు.

రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు మంచి వారినే ఎన్నుకోవాలని ఎఐటియుసి జాతీయ నాయకులు వహీదా నిజాం సూచించారు. దేశంలో పరోక్ష ఎమర్జెన్సీ ఉందని, ఎపికి ద్రోహం చేసిన బిజెపిని ఓడించాలని ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన కమిటీ నాయకులు చలసాని శ్రీనివాస్ అన్నారు. బిజెపి ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం అంటోందని, ప్రజా ఉద్యమాలతో ఆ అధ్యాయాన్ని తిరిగి రాయాలని జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు వివి లక్ష్మీనారాయణ అన్నారు. ప్రొఫెసర్ ఆనంద్ కుమార్, ఎఐకెఎస్ జాతీయ నాయకులు రావుల వెంకయ్య, సిపిఐ రాష్ట్ర నాయకురాలు అక్కినేని వనజ తదితరులు మాట్లాడారు.

తీర్మానాలు

అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావం తెలుపుతూ సిఐటియు నాయకులు సిహెచ్ నర్సింగరావు, రాజకీయ తీర్మానాన్ని ఎఐటియుసి నాయకులు ఓబులేషు, సంతాప తీర్మానాన్ని కెవివి ప్రసాద్ ప్రవేశపెట్టారు. తొలుత అతిథులను ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వి వెంకటేశ్వర్లు వేదిక మీదికి ఆహ్వానించారు.

తిరుమల ఘాట్‌లో డ్రోన్ కలకలం

ప్రజాశక్తి - తిరుమల

తిరుమలలో మరోసారి డ్రోన్ కెమెరా ఎగురవేత కలకలం సృష్టించింది. తిరుమలలోని ఘాట్‌రోడ్డులో 53వ మలుపు వద్ద అస్సాం ఆర్మీ కమాండర్ కుటుంబం డ్రోన్ కెమెరాతో పరిసరాలను చిత్రీకరించడం వివాదాస్పదమయ్యింది. విషయం తెలుసుకున్న టిటిడి విజిలెన్స్ అధికారులు డ్రోన్ కెమెరాను స్వాధీనం చేసుకుని కమాండర్ కుటుంబాన్ని విచారణ జరిపారు. తిరుమలలో, పరిసర ప్రాంతాల్లో నో ఫ్లయింగ్ జోన్ ఉండడం వల్ల విమానాలుగాని, డ్రోన్ కెమెరాలను వాడడం నిషేదం. ఈ ఘటనలో చిత్రీకరించిన వీడియోలను తొలగించి కమాండర్ కుటుంబాన్ని పంపినట్టు సమాచారం. కాగా, శ్రీవారి ఆలయం పై నుంచి విమానాలు ఎగరడంపై గతంలో పలుమార్లు విమానయాన శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసి విమానాలు అటువైపు రాకుండా టిటిడి అధికారులు నిరోధించారు.

ఘాట్‌లో రెండు వేర్వేరు ప్రమాదాలు

- మహిళ మృతి
- మరొకరికి గాయాలు

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల డౌన్ ఘాట్ రోడ్డులో శుక్రవారం జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాలలో ఒక మహిళ మృతి చెందారు. మరొకరికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గుంటూరు జిల్లా మాచర్ల ఎర్రగడకు చెందిన సంతోష్, అతని భార్య జ్యోతి (23)తో కలిసి శ్రీవారిని సందర్శించి ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి బయలుదేరారు. 16వ మలుపు వద్ద బస్సును ఢీకొనడంతో జ్యోతికి తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను స్విమ్స్ ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరిశీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. 14వ మలుపు వద్ద జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో తమిళనాడుకి చెందిన లోకేశ్వరికి కాలు విరిగింది. మరో ఇద్దరికి గాయాలయ్యాయి.



ఏలూరులో కోటి సంతకాల సేకరణ బ్యానర్‌పై సంతకం చేస్తున్న ప్రముఖ ప్రజావైద్యులు రావి గోపాలకృష్ణయ్య



పుత్తూరులో రంగవల్లులు వేసి, భోగి మంటల్లో షోకాజ్ నోటీసులను దగ్ధం చేస్తున్న అంగన్‌వాడీలు

కోటి సంతకాల సేకరణ ప్రారంభం

- సమ్మె శిబిరాల్లో ముగ్గులు, భోగి మంటలతో నిరసన
- 32వ రోజు కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి - యంత్రాంగం

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 32 రోజులుగా మొక్కవోని దీక్షతో అంగన్‌వాడీలు సమ్మెను కొనసాగిస్తున్నారు. జగనన్నకు చెబుదాం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టారు. షోకాజ్ నోటీసులకు భయపడబోమని, సంక్రాంతి పండుగను సమ్మె శిబిరాల్లోనే చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం సమ్మె శిబిరాల్లో రంగువల్లులు, పిండివంటలు చేసి తమ నిరసనను తెలిపారు.

ఏలూరులోని అంగన్‌వాడీ సమ్మె శిబిరాన్ని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు జి.బేబీరాణి సందర్శించి, మాట్లాడారు. సమస్యలు పరిష్కరించకపోతే సంక్రాంతి పండుగ అనంతరం ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా అంగన్‌వాడీలు శాంతియుతంగానే ఉద్యమిస్తారని, ఎన్ని అవమానాలు చేసినా ఉద్యమాన్ని వీడేది లేదని తెలిపారు. భోగి మంటల్లో షోకాజ్ నోటీసులను దగ్ధం చేస్తామని, ఈసారి సంక్రాంతి ఇళ్లల్లో కాకుండా వీధుల్లో చేస్తామని హెచ్చరించారు. తొలుత ముఖ్యమంత్రికి కోటి మంది ప్రజల సంతకాల సేకరణ బ్యానర్‌పై ప్రముఖ ప్రజావైద్యులు డాక్టర్ రావి గోపాల కృష్ణయ్య తొలి సంతకం చేసి ప్రారంభించారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్రలో ఎస్మా జిఒ కాగితంతో నాలుక గీసుకుంటూ నిరసన తెలిపారు.

కర్నూలులో అంగన్‌వాడీలకు మద్దతుగా వామపక్షాలు, ప్రజా సంఘాలు ధర్నా చౌక్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముట్టడి చేపట్టారు. లోపలికి వెళ్లేందుకు యత్నించగా పోలీసులు నిలువరించారు. నంద్యాలలో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. గుంటూరులో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు షోకాజు నోటీసులు ఇవ్వటాన్ని నిరసిస్తూ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం వద్ద, సిడిపిఒ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి సమ్మె శిబిరంలో ముగ్గుల పోటీలు నిర్వహించి నిరసన తెలిపారు. పిడుగురాళ్లలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. తిరుపతి పాత కార్పొరేషన్ కార్యాలయం, పిచ్చాటూరు ఐసిడిఎస్ కార్యాలయాల వద్ద ప్లేట్లలో మట్టి పెట్టుకుని వేతనాలు పెంచకుంటే మట్టి తిని బతకాల్సిందేనంటూ నిరసన తెలిపారు. పుత్తూరులో 'ముగ్గులేసి, గొబ్బి పెట్టి, గొబ్బి పాటలు పాడుతూ' వినూత్నంగా నిరసన తెలిపారు.

విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం శిబిరం వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. వారి పోరాటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం మద్దతు తెలిపారు. అంగన్‌వాడీలపై ఎస్మాను ఎత్తివేయాలంటూ సిఐటియు విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యాన జగదాంబ సెంటర్ నుంచి డాబాగార్డెన్స్ నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకూ బైకు ర్యాలీ నిర్వహించారు. అనకాపల్లి జిల్లాలో ప్రజల నుంచి సంతకాల సేకరణ చేపట్టారు. అల్లూరి జిల్లాలోని పాడేరు, రంపచోడవరం, చింతూరు, విఆర్.పురం మండల కేంద్రాల్లో నిరసనలు చేపట్టారు.

ఉమ్మడి ప్రకాశం, శ్రీకాకుళం, పలాస, సోంపేట, కొత్తూరులో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. విజయనగరం జిల్లా మెరకముడిదాం మండల కేంద్రంలో సమ్మె శిబిరంలో పిండివంటలు వండి నిరసన తెలిపారు.పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో అన్ని చోట్లా సంతకాల సేకరణ చేపట్టారు. కొమరాడ మండల కేంద్రంలో భోగి మంటల్లో ఎస్మా జిఒ కాపీలను వేసి దగ్ధం చేశారు. నెల్లూరు కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన 24 గంటల రిలే దీక్షా శిబిరానికి మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధయ్య హాజరై సంఘీభావం తెలియజేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేసే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు.

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల వ్యాప్తంగా అంగన్‌వాడీల సమ్మె కొనసాగుతోంది. కడప, అన్నమయ్య జిల్లాల కలెక్టరేట్ల ఎదుట సంతకాల సేకరణ చేపట్టారు. కోనసీమ జిల్లా రామచంద్రపురంలో పిండి వంటలు చేస్తూ నిరసన తెలిపారు. తూర్పు గోదావరి, కాకినాడ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో సంతకాల సేకరణన చేపట్టారు. కాకినాడజిలా పెద్దాపురంలో అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని కేంద్ర మాజీ మంత్రి ఎంఎం.పల్లంరాజు సందర్శించి మద్దతు తెలిపారు.



మైనేని వెంకటరత్నంకు నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నేతలు

మైనేని గొప్ప దార్శనికుడు

- వర్ధంతి సభలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఐకోపాధ్యాయ పత్రికా సంపాదకులు, మైనేని వెంకటరత్నం గొప్ప దార్శకుడని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు అన్నారు. కర్నూలులోని కార్మిక కర్షక భవన్‌లో మైనేని వెంకటరత్నం వర్ధంతి సభ శుక్రవారం జరిగింది. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్ అధ్యక్షతన జరిగిన సభలో నక్కా వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె. సురేష్ కుమార్ పాల్గొన్నారు. తొలుత మైనేని చిత్రపటానికి యుటిఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటిఎఫ్ ఉద్యమ వ్యవస్థాపకుల్లో అప్పారి వెంకటస్వామితోపాటు మైనేని క్రియాశీలకంగా వ్యవహరించారని తెలిపారు. సర్వీస్‌ను కూడా త్యాగం చేసి యుటిఎఫ్ ఉద్యమానికి పాటుపడ్డారన్నారు. ఆయన గొప్ప సాహితీవేత్త అని పేర్కొన్నారు. ప్రగతిశీల ఉద్యమానికి ఆయన సాహిత్యం ఎంతగానో దోహదపడిందన్నారు. అలాంటి మహనీయుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు సురేష్ కుమార్ మాట్లాడుతూ మైనేని వెంకటరత్నం రచించిన వ్యాసాలు, పుస్తకాలు సమాజం మార్పు దిశగా ఉంటాయన్నారు. ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమం కొనసాగించాలని కోరారు. సభలో యుటిఎఫ్ నేతలు యెహోషువ, హేమంత్ కుమార్, జయరాజు, ఎల్లప్ప, ఇబ్రహీం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా ట్రిబ్యునల్ కేసు విచారణ 2 వారాలు వాయిదా

- కేంద్ర నిర్ణయంపై స్టే విధించాలని సుప్రీంను ఆశ్రయించిన ఎపి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఎపి, తెలంగాణ మధ్య నీటి పంపకాల కోసం గతేడాది కేంద్రం తెచ్చిన కృష్ణా ట్రిబ్యునల్-2 టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టిఒఆర్) అంశంపై ముందుకు వెళ్లకుండా స్టే ఇవ్వాలంటూ ఎపి సర్కారు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సర్వోన్నత న్యాయస్థానం రెండు వారాలు వాయిదా వేసింది. ఇరు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలపై కృష్ణా ట్రిబ్యునల్ విచారణ సాగించాలని గతేడాది అక్టోబరు 6న కేంద్రం గెజిట్ జారీ చేసింది. ఈ గెజిట్‌లోని కృష్ణా ట్రిబ్యునల్-2కు సంబంధించిన టిఒఆర్‌ను వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గతేడాది నవంబర్‌లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై మరోసారి శుక్రవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కెవి విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. గత విచారణ సందర్భంగా ధర్మాసనం ఆదేశాలకు అనుగుణంగా కౌంటర్ దాఖలు చేసినట్లు కేంద్ర జలశక్తి శాఖ తరపు సీనియర్ న్యాయవాదులు ధర్మాసనానికి నివేదించారు. అయితే ఈ కౌంటర్‌కు రీజైండర్ దాఖలు చేసేందుకు కొంత సమయం కావాలని ఎపి తరపున న్యాయవాదులు ధర్మాసనాన్ని కోరారు. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేస్తున్నట్లు స్పష్టం చేసింది. తెలంగాణ తరపున సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ హాజరయ్యారు.

ప్రభుత్వం దృష్టికి పోలీసుల సమస్యలు : డిజిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోలీసులు ఎదుర్కొంటున్న ఆర్థికపరమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2024 వార్షిక డైరీని మంగళగిరిలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసులు ఎదుర్కొంటున్న సరెండర్ సెలవులు, టిఎలు, డిఎలు రాకపోవడంతో పడుతున్న ఇబ్బందులకు సంబంధించి అసోషియేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. పోలీసుల ఆర్థికపరమైన అంశాల పరిష్కారం కోసం ప్రభుత్వం ఒక కమిటీ వేసిందని, ఆ కమిటీ నివేదిక రాగానే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వారికి డిజిపి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిజి శంకబ్రత బాగ్చీ, ఐటి వెంకట్రామిరెడ్డి, కెవి మోహన్‌రావు, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జనకుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహిద్దాం : సిఎస్ జవహర్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విజయవాడలో ఏర్పాటుచేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సిఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. సచివాలయంలో ఈ మేరకు సమీక్షా సమావేశాన్ని ఆయన శుక్రవారం నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 19న ప్రారంభించనున్న అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు మంత్రులు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ సభకు అన్ని జిల్లాల నుంచి ప్రజా ప్రతినిధులు, అధికారులు, అంబేద్కర్ యువజన సంఘాల ప్రతినిధులు వేలాదిగా హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి జి జయలక్ష్మి, సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి ఆర్ ముత్యాలరాజు, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరు ఎస్ ఢిల్లీరావు, పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా, విజయవాడ కార్పొరేషన్ కమిషనర్ స్వప్నిల్ పండాకర్ పాల్గొన్నారు.

కార్పొరేట్ల చేతుల్లో విద్య

- సుప్రీం కోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి.రమణ
- ఎస్‌టియు వజ్రోత్సవ వేడుకలు ప్రారంభం



ఎస్‌టియు వజ్రోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న ఎన్.వి.రమణ

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

ప్రస్తుతం విద్య కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లిందని సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి.రమణ అన్నారు. పాలక ప్రభుత్వాలు ప్రాథమిక విద్యకు ఇటీవల కాలంలో నిధుల కోత పెడుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరికి విద్య అందినప్పుడే సమాజం అభివృద్ధి పథంలో నడుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ యూనియన్ (ఎస్‌టియు) వజ్రోత్సవ వేడుకలు శనివారం కర్నూలులో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కర్నూలు ఎగ్జిబిషన్ గ్రౌండ్ మైదానంలో జరిగిన వేడుకలకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎన్‌వి.రమణ, సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, జాతీయ సమితి నాయకులు చాడ వెంకటరెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ముందుగా నగరంలోని శ్రీకృష్ణ దేవరాయ సర్కిల్ నుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎన్‌వి.రమణ మాట్లాడుతూ.. దేశంలో1.20 లక్షల ఏకోపాధ్యాయ పాఠశాలలు నడుస్తున్నాయని, దాదాపుగా 11 లక్షలకు పైగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కాలేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ ఐదో తరగతి చదివే పిల్లలకు రెండు అంకెల లెక్కలు కూడా చేయడం రావడం లేదని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో రెండు కార్పొరేట్ విద్యాసంస్థల్లో నడుస్తున్న విద్యా బోధన సమాజాన్నికి అభివృద్ధి చెందేలా లేదన్నారు. కేవలం యాంత్రిక బోధన మాత్రమే కొనసాగుతుందని విమర్శించారు. ఇటీవల కాలంలో విద్యాబోధన ఇంగ్లీష్ మీడియం పేరుతో కొనసాగుతోందని, అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికీ వారి మాతృభాషలోనే సాంకేతిక విద్య కొనసాగుతోందని తెలిపారు. మనదేశంలో మాతృభాషలోనే విద్యా బోధన అందించేలా ప్రభుత్వాలు దృష్టి సారించాలని, వేమన, సుమతి శతకంలోని పద్యాలను విద్యార్థులతో చదివించాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. మూఢనమ్మకాలను అనుసరించే విద్య ఉండకూడన్నారు. గతంలో వామపక్ష ఐక్య ఉద్యమాల ద్వారానే అనేక సమస్యలకు పరిష్కారం లభించేదని చెప్పారు. ఇటీవల కాలంలో దేశంలో అలాంటి ఒరవడి కొనసాగడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రధాన సమస్యలపై ఉమ్మడి ఐక్య కార్యాచరణతో ముందుకు సాగితే అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని సూచించారు. మార్క్స్ సిద్ధాంతం ఏదైతే చెప్పిందో అదే ఇప్పుడు జరుగుతుందని, ఈ సిద్ధాంతమే సమాజ మార్పుకు దిక్సూచి అని పేర్కొన్నారు.

హిందుత్వ భావజాలం బోధన తగదు: నారాయణ

ప్రస్తుతం దేశంలో హిందుత్వ భావజాల బోధనను పాలకులు అనుసరిస్తున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. ఇప్పటికైనా విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకువచ్చి పటిష్టమైన విద్యాబోధన జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాల విద్యను కాపాడుకోవాలి : యుటిఎఫ్

ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కోసం ఉపాధ్యాయ సంఘాలు పోరాడాలని నక్క వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో ఓపిఎస్ అమలు చేసే పార్టీలకు ఉపాధ్యాయులు మద్దతు పలకాలని సూచించారు. ఉపాధ్యాయ ఐక్య కార్యాచరణ ఉద్యమాలు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, కెడిసిసి బ్యాంకు చైర్మన్ ఎస్‌వి. విజయ మనోహరి, తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.

బైజూస్ విలువలో 95% కోత

- ఆ సంస్థ విలువ రూ.8200 కోట్లే
- అమెరికన్ సంస్థ బ్లాక్‌రాక్ అంచనా
- ఎడ్‌టెక్ సంస్థకు మరింత గడ్డుకాలం..!



న్యూఢిల్లీ : కరోనా కాలంలో ఒక వెలుగు వెలిగిన ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ విలువ ఇప్పుడు అమాంతం పడిపోయింది. ఆర్థిక సంక్షోభం వైపు అడుగులేస్తున్న బైజూస్ ప్రస్తుత విలువ ఒక్క బిలియన్ డాలర్ల (దాదాపు రూ.8,200 కోట్లు)కు పడిపోయిందని అమెరికా ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ, అసెట్ మేనేజర్ బ్లాక్‌రాక్ అంచనా వేసింది. 2022లో నిధులు సమీకరించిన సమయంలో బైజూస్ విలువ ఏకంగా 22 బిలియన్ డాలర్లు (దాదాపు 1.82 లక్షల కోట్లు)గా ఉంది. ఈ అంచనాతో పోలిస్తే 95 శాతం విలువ తగ్గిపోయింది. బైజూస్ ఒక్కో షేరు విలువను బ్లాక్‌రాక్ 2022 ఏప్రిల్‌లో 4,660 డాలర్లుగా అంచనా వేసింది. డిసెంబర్ నాటికి దాన్ని 2,400 డాలర్లకు.. తాజాగా 210 డాలర్లకు కుదించింది. బైజూస్‌లో తమ వాటాల ఆధారంగా మార్కెట్ క్యాపిటలైజేషన్ అంచనా వేసినట్లు బ్లాక్‌రాక్ వెల్లడించింది. మార్కెట్ క్యాపిటలైజేషన్ తగ్గింపుపై బైజూస్ స్పందించలేదు. కొత్తగా పెట్టుబడులు సమీకరించడంతో పాటు ఆర్థిక ఫలితాల వెల్లడిలో జాప్యం, రుణ దాతలతో న్యాయ పరమైన వివాదాలు తదితర అంశాలపై బైజూస్ తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటుంది. క్లిష్ట సమయంలో బ్లాక్ రాక్ విలువ తగ్గించడంతో బైజూస్ పరిస్థితి మరింత గందరగోళంగా మారనుంది. మరింత గడ్డు పరిస్థితుల్లోకి నెట్టబడనుంది. 2021లో బిలియన్ డాలర్ల పెట్టుబడులతో 1 శాతం వాటాను బ్లాక్‌రాక్ కొనుగోలు చేసింది. బైజూస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ తగ్గించడం బ్లాక్‌రాక్ సంస్థకు ఇది తొలిసారి కాదు. 2022 డిసెంబర్‌లో 11.5 బిలియన్ డాలర్లకు తగ్గించింది. బైజూస్ అంచనా విలువను బ్లాక్‌రాక్‌తో పాటు ఇతర ప్రముఖ సంస్థలు సైతం తగ్గిస్తూ వస్తున్నాయి. 2023 నవంబర్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన ప్రోసస్ ఎన్‌వి సంస్థ విలువను మూడు బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. బైజూస్‌లో ఈ కంపెనీకి 9.7 శాతం వాటాలున్నాయి. అంతకుముందు అమెరికాకు చెందిన బారన్ క్యాపిటల్ సైతం కంపెనీ విలువను 2023 జూన్ నాటికి 11.7 బిలియన్ డాలర్లుగా పేర్కొంది. కరోనా తర్వాత ఆన్‌లైన్ విద్యకు ఆదరణ తగ్గడంతో పాటు బైజూస్ విలువ పడిపోతోంది. బైజూస్ ఆర్థిక ఫలితాల వెల్లడిలోనూ తీవ్ర జాప్యం చేస్తోంది. దీంతో ఇన్వెస్టర్లకు ఆ సంస్థపై విశ్వాసం తగ్గడంతో కొత్త నిధులు పుట్టడం లేదు. తాజాగా విలువ తగ్గింపు ఆ సంస్థకు మరిన్ని ఆర్థిక కష్టాలను తెచ్చి పెట్టనున్నాయి.



ఎఫ్‌డిఐల్లో తగ్గుదల

- డిసెంబర్‌లో సగం పతనం

న్యూఢిల్లీ : భారత విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో తగ్గుదల చోటు చేసుకుంది. 2023 డిసెంబర్‌లో కేవలం 2.25 బిలియన్ డాలర్ల ఎఫ్‌డిఐలు వచ్చాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. ఇంతక్రితం ఏడాది ఇదే నెలలో 4.12 బిలియన్ డాలర్ల ఎఫ్‌డిఐలు నమోదయ్యాయి. 2023 నవంబర్‌లోనూ 4 బిలియన్ డాలర్ల ఎఫ్‌డిఐలు వచ్చాయి. ఎఫ్‌డిఐలను ప్రధానంగా మూడు విభాగాలుగా విభజించారు. ఇందులో ఈక్విటీ, రుణాలు, హామీలు. ఈక్విటీ కమిట్‌మెంట్‌లు డిసెంబర్ 2022లో 1.38 బిలియన్లుగా ఉండగా.. 2023 డిసెంబర్‌లో 646.7 మిలియన్లకు క్షీణించాయి. ఇది నవంబర్ 2023లో నమోదైన 1.09 బిలియన్ల కంటే కూడా గణనీయంగా తగ్గడం గమనార్హం.

గతేడాది డిసెంబర్‌లో రుణ హామీలు 625.91 మిలియన్ డాలర్లకు తగ్గాయి. ఈ విభాగంలో 2022 డిసెంబర్‌లో 1.15 బిలియన్ల ఎఫ్‌డిఐలు వచ్చాయి. 2023 డిసెంబర్‌లో విదేశీ గ్యారంటీలు 978.19 మిలియన్ డాలర్లకు తగ్గాయి. 2022 డిసెంబర్‌లో 1.58 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. భారత ఎఫ్‌డిఐల్లో తగ్గుదల ఉందని ఇటీవల ఓ సమావేశంలో ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అంగీకరించారు. వైబ్రెంట్ గుజరాత్ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయంలో భారత్ ఎఫ్‌డిఐల ఆకర్షణలో దూసుకుపోతుందన్నారు. దీనికి భిన్నంగా గణంకాలు నమోదు కావడం గమనార్హం.

ప్రలోభాల ఎర

- రంగవల్లుల పేరుతో భారీగా బహుమతులు
- మహిళా ఓటర్లను ఆకర్షించేందుకు కొత్త సంప్రదాయం
- వైసిపి, టిడిపి-జనసేన కూటముల పోటాపోటీ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఎన్నికల ముందే ప్రలోభాల ఎర మొదలైంది. జిల్లాలోని 19 నియోజకవర్గాల్లో అధికార, విపక్ష నేతలు సంక్రాంతి సంబరాల పేర వివిధ పోటీలు నిర్వహిస్తున్నారు. పోటీల మాటున ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అధికార వైసిపి, విపక్ష టిడిపి, జనసేన పార్టీ నేతలు పోటీపడుతున్నారు. ముఖ్యంగా మహిళలను ఆకట్టుకునేందుకు విలువైన బహుమతులు అందిస్తున్నారు. ప్రాంతీయ, డివిజన్ స్థాయిల్లో జరుగుతున్న ఈ పోటీలకు రూ.కోట్లు కుమ్మరిస్తున్నారు. పల్లెల్లో వార్డు, మండల స్థాయిలో పోటీలు జరుగుతున్నాయి. విజేతలతోపాటు పాల్గొన్న వారందరికీ కన్సొలేషన్ బహుమతులు అందజేసి ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు.

సంక్రాంతి పండుగ నేపథ్యంలో గోదావరి జిల్లాల్లో కోడి పందేలు, గుండాటల గురించి తెలిసిందే. ఈ పందేలను కట్టడి చేద్దామని ప్రతి ఏటా ప్రభుత్వ యంత్రాంగం ఎంత ప్రయత్నించినా విఫలమవ్వడం పరిపాటిగా మారింది. అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు సమన్వయంతో ప్రతి ఏటా బరులు ఏర్పాటు జరుగుతూనే ఉంది. సార్వత్రిక ఎన్నికలు కొద్ది నెలల్లోనే రానుండడంతో నాయకులు మరో అడుగు ముందుకు వేశారు. మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విలువైన బహుమతులు అందిస్తున్నారు. తూర్పుగోదావరి



రాజమహేంద్రవరంలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంపి మార్గాని భరత్‌రామ్

జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలో 52 డివిజన్లలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. తొలుత ఏరియా స్థాయిలో.. అనంతరం డివిజన్, నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నారు. వైసిపి ఎంపి మార్గాని భరత్‌రామ్ గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిగా స్కూటీ, ద్వితీయ బహుమతిగా కాసు బంగారం, మూడో బహుమతిగా ఓల్టాస్ ఎయిర్ కండిషనర్ అందించారు. ఇదే నియోజకవర్గానికి చెందిన టిడిపి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి చంద్రన్న సంక్రాంతి కానుక కిట్లను విరివిగా పంపిణీ చేస్తున్నారు. రాజానగరంలో జనసేన- టిడిపి సంయుక్త ఆధ్వర్యంలో భారీ ఎత్తున రంగవల్లుల పోటీలను శనివారం ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ పోటీల్లో విజేతలకు జనసేన నేత బత్తుల బలరామకృష్ణ మొదటి విజేతకు కాసు (8గ్రాములు) బంగారం, ద్వితీయ విజేతకు 5 గ్రాముల బంగారం, తృతీయ విజేతకు 3 గ్రామల బంగారం ప్రకటించారు. రాజానగరం ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షులు జక్కంపూడి రాజా రంగవల్లుల పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా వాషింగ్ మిషన్, ద్వితీయ బహుమతిగా మిక్సీ, తృతీయ బహుమతిగా డిన్నర్ సెట్ పంపిణీ చేస్తున్నారు. కాకినాడ జిల్లా కేంద్రంలో వైసిపి ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు నిర్వహిస్తున్నారు. విజేతలకు వాషింగ్ మిషన్లు, ఫ్రిజ్‌లు, గ్రైండర్‌లు, మిక్సీలు, మైక్రోఓవెన్‌లు బహుమతులుగా అందిస్తామని ప్రకటించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పరిధిలోనూ వైసిపి, టిడిపి నేతలు వేర్వేరుగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు.

టిడిపి పి.గన్నవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ స్పీకర్ బాలయోగి కుమారుడు హరీష్‌మాథూర్ ఆధ్వర్యంలో మహిళలు భారీగా రంగవల్లుల పోటీల్లో పాల్గొంటున్నారు. విజేతలతోపాటు, పాల్గొన్న వారందరినీ ఆకర్షించేందుకు వాషింగ్ మిషన్, ఫ్రిజ్‌లు, ఇతన కన్సొలేషన్ బహుమతులు అందించనున్నట్టు సమాచారం.

ఎంజి మోటార్ కొత్త ఆస్టర్ ఆవిష్కరణ



హైదరాబాద్ : ఎంజి మోటార్ ఇండియా కొత్త ఆస్టర్ 2024ను ఆవిష్కరించింది. దీని ఎక్స్‌షోరూం ప్రారంభ ధరను రూ.9.98 లక్షలుగా నిర్ణయించింది. ఈ కొత్త వేరియంట్‌ను గురువారం హైదరాబాద్‌లో ఎంజి మోటార్ ఇండియా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ గుప్తా విడుదల చేశారు. ఈ కొత్త వేరియంట్‌లో స్ప్రింట్, షైన్, సెలెక్ట్, షార్ప్ ప్రో, సావీ ప్రో మోడళ్లను అధునాతన యూజర్ ఇంటర్‌ఫేస్‌తో అప్‌డేట్ చేయబడిన ఐఎస్ఎంఎఆర్‌టి 2.0తో అందుబాటులోకి తెచ్చామన్నారు. ఎంజి ఆస్టర్‌ను 49 ఆధునిక బద్రతా ఫీచర్స్‌తో రూపకల్పన చేశామన్నారు.

మూడు రైళ్లకు గమ్యస్థానం పొడిగింపు

- ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో రైల్వే వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. రైల్వేశాఖ పొడిగించిన గుంటూరు-విశాఖపట్నం వరకు నడిచే ఉదయ్ ఎక్స్‌ప్రెస్, నర్సాపురం-హుబ్లీ మధ్య నడిచే అమరావతి ఎక్స్‌ప్రెస్, నంద్యాల-రేణిగుంట వరకు నడుస్తున్న ప్రత్యేక రైళ్లను గుంటూరు రైల్వే స్టేషన్‌లో ఆయన శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ మూడు రైళ్ల సర్వీసుల పొడిగింపు రాష్ట్ర ప్రజలకు మేలు చేస్తుందన్నారు. రాష్ట్రానికి రైల్వే కేటాయింపుల్లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.886 కోట్ల నుంచి రూ.8400 కోట్లకు పెంచినట్టు తెలిపారు. అత్యాధునిక సాంకేతికతతో రూపొందించిన వందేభారత్ రైళ్లు దేశ వ్యాప్తంగా 41 ప్రారంభిస్తే రాష్ట్రం మీదుగా ఐదు వెళ్తున్నాయన్నారు. గత పదేళ్లలో 25,800 కిలో మీటర్ల ట్రాక్ అభివృద్ధి పనులు చేపట్టగా, రాష్ట్రంలో 371 కిలోమీటర్ల మేరకు కొత్త ట్రాక్ నిర్మాణం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని రైల్వే లైన్లు విద్యుద్దీకరణ చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ రామకృష్ణ, మేయర్ కావటి మనోహర్ నాయుడు, మాజీ ఎమ్మెల్యే దారా సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



ఒప్పో నుంచి రెనో11 సిరీస్ విడుదల

న్యూఢిల్లీ : ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీదారు ఒప్పో కొత్తగా రెనో11 సిరీస్‌ను విడుదల చేసింది. ఇందులో ఒప్పో రెనో11 ప్రో 5జి, రెనో11 5జి ఫోన్లను ఆవిష్కరించింది. 50ఎంపి, 8ఎంపి, 32 టెలిఫోటో ఎంపి కెమెరాలు సహా సెల్ఫీ కోసం 32 ఎంపి కెమెరాను ఇందులో అమర్చింది. జనవరి 25 నుంచి లభ్యమవుతాయని తెలిపింది. ఒప్పో రెనో11 ప్రారంభ వేరియంట్ 8జిబి, 128 జిబి ధరను రూ.29,999గా నిర్ణయించింది.

సంపాదకీయం

నీతిబాహ్య రాజకీయాలు

శివసేన చీలిక బృందానికే పార్టీ అధికారిక గుర్తింపును కట్టబెడుతూ మహారాష్ట్ర శాసన సభాధిపతి రాహుల్ నార్లేకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామిక విలువలను అపహాస్యం చేస్తోంది. తన ముందుకు వచ్చిన అనర్హత పిటీషన్లను సంవత్సరాల తరబడి నానబెట్టి, చివరాఖరికి ఆయన చెప్పిన తీర్పు పక్షపాత వైఖరికి పరాకాష్టగా నిలిచిపోతుంది. ఎమ్మెల్యేల అధిక సంఖ్యను, ఎన్నికల సంఘం గుర్తింపునూ ఆసరాగా తీసుకొని ఈ నిర్ణయానికి వచ్చినట్టు నార్లేకర్ ప్రకటించినప్పటికీ- ఆది నుంచి అతడిది అధికార షిండే గ్రూపు పట్ల అనుకూల వైఖరే! బిజెపి ఏకపక్ష విధానాలతోనూ, అనుచిత జోక్యంతోనూ నాటి శివసేన ప్రభుత్వ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే తీవ్రంగా విభేదించటంతో – చీలిక దారిలో ఆ ప్రభుత్వాన్ని కూలగొట్టటానికి కాషాయ పార్టీ వ్యూహం రచించింది. ఏకనాథ్ షిండే తన సొంత పార్టీలో చీలిక తలపెట్టినప్పుడు లోపాయికారీగా తగు అండదండలు అందించింది. అదంతా ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని పైకి చెబుతూ- లోలోపల గవర్నరు కోషియార్ సహాయంతో మొత్తం నాటకం నడిపించింది.

2022 జూన్ 25న ఏకనాథ్ షిండే కొంతమంది ఎమ్మెల్యేలతో శివసేన నుంచి చీలిపోవడం, మూడు నాలుగు ప్రాంతాల్లో క్యాంపు రాజకీయాలు నడపడం, లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నాక బిజెపి మద్దతుతో ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధపడడం, గవర్నరు కోషియార్ అందుకు అంగీకరించటం చకచకా జరిగిపోయాయి. స్పీకరు నార్లేకర్ చీలిక గ్రూపునకు అనుకూలంగా వ్యవహరించటం అప్పుడే మొదలుపెట్టారు. శాసనసభలో షిండే, ఠాక్రే గ్రూపుల బలపరీక్షకు ఆదేశించారు. చీలిక గ్రూపులోని భరత్ షెట్ గాగ్వాలేకు విప్ జారీ అధికారం కట్టబెట్టారు. చీలిక గ్రూపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయమని నాటి డిప్యూటీ స్పీకరు నరహరి జరివాల్ ఇచ్చిన పిటిషన్‌ను స్పీకర్ మడత పెట్టి తన కుర్చీ కింద పెట్టుకున్నారు. ఇలా అన్ని సందర్భాల్లోనూ ఆయన రాజ్యాంగ విరుద్ధంగా, నీతిబాహ్యంగా వ్యవహరించారు. బిజెపి మద్దతుతో షిండే గ్రూపు అధికార పీఠం ఎక్కి నిలబడ్డానికి రాజ్యాంగబద్ధంగా ఏమేమి చేయకూడదో- అవన్నీ చేశారు.

ఈ మొత్తం వ్యవహారంపై ఉద్ధవ్ ఠాక్రే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలో బెంచి 2023 మే 11వ తేదీన ఏకగ్రీవ తీర్పును వెలువరించింది. గవర్నరు, స్పీకర్‌ల రాజకీయ పక్షపాత వైఖరులను తీవ్రంగా తప్పు పట్టింది. గవర్నరు కోషియార్ తన పరిధిని దాటి వ్యవహరించారని విమర్శించింది. స్పీకరు నార్లేకర్ చీలిక గ్రూపునకు విప్ అధికారం కట్టబెట్టటాన్ని ఆక్షేపించింది. "ఉద్ధవ్ థాకరే బలపరీక్షను ఎదుర్కోకుండానే రాజీనామా చేశారు. సంయమనం వహించి ఉంటే తిరిగి ఆయన్ని ఆ పీఠం మీద కూర్చోబెట్టటానికి కూడా ఆలోచించి ఉండేవారం." అని పేర్కొంది. అనర్హత పిటీషన్లపై స్పీకరు తక్షణం నిర్ణయం ప్రకటించాలని కూడా సూచించింది. అత్యంత తీవ్రమైన ఈ తలంటు పట్ల స్పీకరు నార్లేకర్‌కు పట్టింపు లేకుండా పోయింది. సుప్రీంకోర్టు పెట్టిన రెండు గడువులు ముగిసిపోయాక, జనవరి 10 లోపు తన అభిప్రాయం వెల్లడించాలన్న మరో గడువు నిర్ణయించాక- చిట్టచివరికి నోరు విప్పి, తన మొట్టమొదటి వైఖరికి అనుగుణంగానే తీర్పు చెప్పారు. ఇది పక్షపాత రహితంగా ఉండాల్సిన రాజ్యాంగబద్ధ స్థానానికి మాయని మచ్చ.

అధికారమే పరమావధిగా వ్యవహరించే పార్టీలకు, ఆ పార్టీల్లోని వ్యక్తులకు నీతి నియమాలూ, రాజ్యాంగ విలువలూ పట్టవని ఈ వ్యవహారంతో మరోసారి వెల్లడైంది. తనకు తాబేదార్లుగా మారని రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్న చోట బిజెపి కేంద్ర ప్రభుత్వం తన గవర్నర్ల ద్వారా ఇలాంటి నీతిమాలిన చర్యలకే పాల్పడుతోంది. ప్రజల చేత ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాల్లో గవర్నర్ల రూపేణా జోక్యం చేసుకొని రగడ సృష్టించటమే ధ్యేయంగా పనిచేస్తోంది. ఇలాంటి స్వార్థపూరిత ధోరణులు, రాజ్యాంగ విరుద్ధ పోకడలూ ప్రజాస్వామిక విలువలను మసకబారుస్తాయి. వ్యవస్థల స్వతంత్ర బలాన్ని, విలువనూ నిర్వీర్యం చేస్తాయి. గవర్నర్లు, స్పీకర్లూ చట్టబద్ధంగా నడుచుకుంటే ఆయా స్థానాలకు గౌరవం ఉంటుంది. ముసుగులుగా వేసుకోవటానికి మాత్రమే ఆ పదవులను ఉపయోగిస్తే- తీవ్రమైన కళంకం ఏర్పడుతుంది. సచ్ఛీలత గురించి ఉపన్యాసాలు దంచే బిజెపి నేతృత్వంలోనే ఈ నీతిబాహ్య రాజకీయాలు నడవడం ఆ పార్టీ అసలు రూపానికి ఆనవాలు.

మహనీయుల మాట




హింస ప్రతిహింసకు దారి తీస్తుంది.
అందుచేత పరమత సహనం కావాలి.
మతాన్ని అనుసరించడం,
అనుసరించకపోవడం
ప్రజల ఇష్టాయిష్టాలకు వదిలివేయాలి.
వ్యక్తికి మత స్వాతంత్ర్యం కావాలి.

- పీరీ బాయల్,

17వ శతాబ్దపు నాస్తికుడు.

బిజెపి చెప్పుల్లో కాంగ్రెస్ కాళ్లు



కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వ ఎత్తుగడనే చూద్దాం. అయోధ్యలో రాముడికి ప్రాణ ప్రతిష్ట చేస్తున్న రోజున అదే ముహూర్తాన ఆ రాష్ట్రంలో ప్రభుత్వ నిధులు పొందుతున్న దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేయాలని, మహా మంగళ హారతులివ్వాలని సిద్ధరామయ్య ప్రభుత్వం నిర్ణయించింది. లౌకిక విలువలు అంటే అర్థం మతం వ్యవహారాల్లో ప్రభుత్వ ప్రమేయం ఉండరాదు. కాని కాంగ్రెస్ ఆ విలువలను పాటించడానికి భయపడుతోంది. భయంతో బిజెపి చెప్పుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కాళ్లు దూర్చింది. ఆ ఎత్తుగడతో బిజెపిని ఓడించడం సాధ్యమేనా? అన్న ప్రశ్న వేసుకొనే సాహసం కూడా కాంగ్రెస్ చేయలేకపోతున్నది.

విశ్లేషణ



ఎస్. వినయకుమార్

అయినను అయోధ్యకు వెళ్లరాదని కాంగ్రెస్ అధిష్టానం ఎట్టకేలకు నిర్ణయించింది, సంతోషం. కొంత మల్లగుల్లాల తర్వాత, పెయిడ్ యాంకర్ల కవ్వింపు వ్యాఖ్యలకు బెంబేలెత్తకుండా కాంగ్రెస్ సరైన నిర్ణయం తీసుకొంది. మతం అన్నది వ్యక్తిగతమని కూడా చెప్పింది. కాని తాను అధికారంలో ఉన్న కర్ణాటకలో కాంగ్రెస్ తీరు భిన్నంగా ఉంది. అక్కడ ప్రభుత్వమే మతాన్ని, ప్రభుత్వాన్ని కలగాపులగం చేస్తోంది.

"అయోధ్యలో రామ మందిరం రావాలి. ఆ కీర్తి బిజెపికి కాకుండా కాంగ్రెస్‌కు దక్కాలి". ఇది అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావు ఎత్తుగడ. ఆయనకు కార్యదర్శిగా పని చేసిన సీనియర్ ఐఎఎస్ అధికారి పివిఆర్‌కె ప్రసాద్ తన ఆత్మకథలో వెల్లడించిన విషయం అది. పి.వి ది లోచనో, దురాలోచనో గానీ కాంగ్రెస్ అధిష్టానం ఆయన్ని దూరం పెట్టింది. బాబ్రీ మసీదు కూల్చివేత పాపాన్ని పి.వి నెత్తికి చుట్టి తాను బయట పడాలని చూసింది. ఆ ప్రయత్నం ఫలించలేదు. ఆ తర్వాత ఎన్నికల్లో బిజెపికి, అది ఊహించని సీట్లు వచ్చాయి. కాంగ్రెస్‌లో నెహ్రూ కాలం నుండే సాంప్రదాయ వాదులు భారీ సంఖ్యలో ఉన్నారు. నెహ్రూ ఆలోచనలు వేరు. అనేక మంది ఇతర నాయకుల ఆలోచలు వేరు. నెహ్రూ తర్వాత కాలంలో లౌకిక విలువలకు కట్టుబడాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్‌లో క్రమంగా పలుచబడింది. ఫక్తు ఫ్యూడల్ లక్షణాలు కాంగ్రెస్‌ను ముంచెత్తుతూనే ఉన్నాయి.

బిజెపి గోదా లోకి వెళ్లి ఓడించాలన్న వృథా ప్రయాస నుండి కాంగ్రెస్ ఇప్పటికీ బయటపడలేదు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వ ఎత్తుగడనే చూద్దాం. అయోధ్యలో రాముడికి ప్రాణ ప్రతిష్ట చేస్తున్న రోజున అదే ముహూర్తాన ఆ రాష్ట్రంలో ప్రభుత్వ నిధులు పొందుతున్న దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేయాలని, మహా మంగళ హారతులివ్వాలని సిద్దరామయ్య ప్రభుత్వం నిర్ణయించింది. లౌకిక విలువలు అంటే అర్థం మతం వ్యవహారాల్లో ప్రభుత్వ ప్రమేయం ఉండరాదు. కాని కాంగ్రెస్ ఆ విలువలను పాటించడానికి భయపడుతోంది. భయంతో బిజెపి చెప్పుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కాళ్లు దూర్చింది. ఆ ఎత్తుగడతో బిజెపిని ఓడించడం సాధ్యమేనా? అన్న ప్రశ్న వేసుకొనే సాహసం కూడా కాంగ్రెస్ చేయలేక పోతున్నది. ప్రజల మెప్పు కోసం మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ వసతి కల్పించింది. అలాంటి ప్రజాహిత కార్యక్రమాలు మరిన్ని చేపట్టవచ్చు. అవినీతి లేని చట్టబద్ధ పాలనను అందించవచ్చు. ఆ మార్గంపై దృష్టి పెట్టకుండా తాను కూడా మత రాజకీయాలకు పాల్పడి బిజెపిని ఓడించాలనుకోవడం వృథా ప్రయాసే కాదు రాజ్యాంగ వ్యతిరేకం కూడా.

కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె శివకుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ "ఏది ఏమైనా మేమందరం హిందువులమే కదా" అని వ్యాఖ్యానించారు. శివకుమార్ హిందువు కావచ్చు. సిద్ధరామయ్య హిందువు కావచ్చు. మంత్రి వర్గంలోనూ హిందువులే మెజారిటీ కావచ్చు. కాని వారు అన్ని మతాల ప్రజల చేత ఎన్నికయిన వారు. అన్ని మతాలకు, తరగతులకు ప్రాతినిధ్యం వహించాల్సిన వారు. మతం వ్యక్తిగతం కాని ప్రభుత్వం వ్యక్తిగతం కాదు కదా? అది రాజ్యాంగానికి కట్టుబడి మాత్రమే ప్రభుత్వం పరిపాలన చేయాలన్నది ప్రాథమిక సూత్రం. ఆ సూత్రాన్ని గాలికి వదిలేసి "ఎంతైనా మేమూ హిందువులమే కదా" అని ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉంటూ డి.కె. వ్యాఖ్యానించడం లౌకిక విలువల పట్ల ఆ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లు చాటదు.

ఈ నిర్ణయానికి ముందు కర్ణాటకలో ఒక సంఘటన చోటు చేసుకొంది. 2023 డిసెంబర్ 23న శ్రీకాంత్ పూజారి అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అతనో ఆటోరిక్షా డ్రైవర్. బాబ్రీ మసీదు విధ్వంసం తర్వాత 1992లో జరిగిన హింసాకాండలో పాల్గొన్నవాడు. రామమందిరంలో రాముడి ప్రాణప్రతిష్టకు ఒక నెల ముందు అరెస్టు జరిగింది. ఇంకేముంది లోక్‌సభ ఎన్నికలు సమీపంలో ఉండగా బిజెపికి దాని పరివారానికి ఒక సాకు, ఒక ఆయుధం దొరికింది. రామభక్తుడిని, కరసేవకుడిని అరెస్టు చేస్తారా అంటూ ఆందోళనకు దిగారు. ఇది ముస్లింలను సంతృప్తిపర్చే చర్య ముప్పై ఏళ్ల క్రితం నాటి కేసును ఇప్పుడు ఎందుకు తిరగదోడారో? అరెస్టు వెనుక ఎవరి హస్తం ఎవరి ప్రయోజనం ఉందోగానీ పోలీసు శాఖ మాత్రం దీర్ఘకాలం నుండి పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కరించే ప్రయత్నంలో భాగంగా పూజారిని అరెస్టు చేసినట్లు చెప్పింది. సహజంగానే బిజెపి పరివారం ఆ వివరణను పట్టించుకోలేదు.

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్వయంగా 'ఎక్స్' (గతంలో ట్విటర్) ద్వారా రంగంలోకి దిగారు. పూజారి అరెస్టును సమర్థిస్తూ అతను జూదరి, అక్రమ సారా సరఫరా చేసేవాడు, దాడులకు పాల్పడినవాడు అని చెప్పారు. హుబ్లీ దార్వాడ్ ప్రాంతంలో 26 నేరాలకు సంబంధించి అరెస్టు చేసిన 36 మంది జాబితాను కూడా ముఖ్యమంత్రి వెల్లడించారు. మతాన్ని అడ్డుపెట్టుకొని నేరాలకు పాల్పడుతున్న వారిని బిజెపి వెనకేసుకొస్తోందని విమర్శించారు. అయినప్పటికీ బిజెపి నాయకులు అనుమతి లేని ప్రదర్శనలు నిర్వహించి అరెస్టయ్యారు.

అయోధ్యలో పితాదీశ్వర్ జగద్గురు పరమహంస ఆచార్య అనే అతను సిద్ధరామయ్య దిష్టి బొమ్మను తగలబెట్టాడు. ఏకంగా కర్ణాటకలో ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. అయోధ్యలోని సంతులు అరెస్టులకు వ్యతిరేకంగా కర్ణాటక యాత్రకు బయల్దేరతారాని హెచ్చరించారు. హుబ్లీ దార్వాడ్ ప్రాంతంలో కొందరు "నేను రామ భక్తుడినే. నన్ను అరెస్టు చేయండి" అంటూ ప్ల కార్డులు పట్టుకొని తిరిగారు. ఈ నేపథ్యంలో 1992 అల్లర్లలో పాల్గొన్న మరో నిందితుడు ధర్మదాస్ పత్రికా గోష్టిని ఏర్పాటు చేసి ఇప్పటి దాకా తమ గురించి బిజెపి ఎందుకు పట్టించుకోలేదని న్యాయమైన ప్రశ్న వేశారు. పూజారిని అరెస్టు చేసిన పోలీసు అధికారిని సస్పెండ్ చేయాలన్న బిజెపి డిమాండ్‌ను కర్ణాటక ప్రభుత్వం ఆమోదించలేదు. అయితే ఈ సమయంలోనే తన తండ్రి అనారోగ్యంగా ఉన్నాడంటూ సదరు అధికారి లీవు పెట్టాడు. ఈలోగా కోర్టు పూజారికి బెయిల్ ఇవ్వడంతో పరిస్థితి సద్దుమణిగింది. ఈ పూర్వ రంగంలో కర్ణాటక ప్రభుత్వం గుడుల్లో జనవరి 22న మహా మంగళ హారతి ఇవ్వాలని ఆదేశించింది.

అందుబాటులో ఉన్న పురాణాల ప్రకారం, ఆ పురాణాలపై ఆధారపడి తీసిన సినిమాలు, టి.వి సీరియల్ ప్రకారం రాముడు మర్యాదస్తుడు, పురుషోత్తముడు, మృదు స్వభావి, మిత భాషి (అయినా వర్ణాశ్రమ ధర్మాన్ని పాటించలేదని శంబూకుణ్ణి చంపినాడు). మహర్షి వాల్మీకి రాముడిని ఏ రూపంలో చిత్రించారో ఆ రూపాన్ని మార్చడానికి ఎవరూ అంతగా సాహసించలేదు. కృష్ణుడితో ఆడుకొన్నట్లు రాముడితో ఆడుకోవడం కష్టం. బిజెపి పరివారం మాత్రమే ఆ పని చేసింది. రాముడితో రాజకీయాలాడుతోంది. రాముడి స్వభావాన్నే అది పూర్తిగా మార్చేసింది. రాముడు ఎప్పుడూ భుజంపై విల్లుతో చిరునవ్వుతో కన్పిస్తుంటాడు. బిజెపి వాళ్లు మాత్రమే విల్లు సంధించిన రాముడిని చూపెడ్తుంటారు. వారి నినాదం 'జై శ్రీరాం' ఉచ్చారణలో భక్తి బదులు కసి కన్పిస్తుంది. రామాయణం త్రేతాయుగం నాటిదని చెప్పడం వల్ల రావణుడు బతికిపోయాడు. లేదంటే రావణ బ్రహ్మకు బదులు ముల్లా ములాయం లా రావణుడు కూడా రావణ్ అలీనో, రావణ్ ఖానో అయి ఉండేవాడు.

బిజెపి రామతత్వం పూర్తిగా వేరు. బిల్కిస్ బానో కేసులో గుజరాత్ లోని బిజెపి ప్రభుత్వం ప్రదర్శించిన ఆత్రుతలో దాని "రామతత్వం" గమనించవచ్చు. ఘోరమైన నేరానికి పాల్పడి శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు ప్రభుత్వం రెమిషన్ ఇచ్చింది. కోర్టు ఆదేశాలపై రెమిషన్ ఇచ్చామని ఆ ప్రభుత్వం చెప్పినా దాని ఆత్రుత వెనక ఉన్న ఆంతర్యం ఏమిటో అర్థం కాకపోదు. అందులోని చట్ట వ్యతిరేకతను గుర్తించింది కనుకే గుజరాత్ ప్రభుత్వం తన అధికారాన్ని, విచక్షణను దుర్వినియోగం చేసిందని సుప్రీం కోర్టు చురక పెట్టింది.

ఈ సమయంలోనే క్రైస్తవుల విషయంలో బిజెపి మరో నాటకానికి తెర లేపింది. ప్రస్తుతం మణిపూర్‌లో క్రైస్తవుల ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోయింది. మణిపూర్ మండుతుండగానే మరోవైపు ప్రధాని నరేంద్ర మోడీ అధికార హోదాలో క్రిష్టమస్ సందర్భంగా క్రైస్తవులకు విందు ఏర్పాటు చేసి వారితో ఇష్టా గోష్టి జరిపారు. ఏసుక్రీస్తు బోధనలను కొనియాడారు. ఇస్లాం, క్రైస్తవం రెండూ విదేశీ మతాలని వాటికి దేశంలో స్థానం లేదని తాము చేసే వాదనను కాసేపు అటకెక్కించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు బిజెపి ఆడదల్చిన కొత్త నాటకంలోని ఎత్తుగడ ఏమిటో రెండు రోజుల్లోనే తేలిపోయింది. కేరళలో 200 మంది క్రైస్తవులు తాము బిజెపిలో చేరుతున్నట్లు ప్రకటించారు. కేరళలో స్నేహ యాత్ర చేయబోతున్నట్లూ వెల్లడించారు.

వనవాసి కళ్యాణ ఆశ్రమం పేరుతో ఆదివాసీ ప్రాంతాల్లో క్రైస్తవులపై, చర్చిలపై బిజెపి దాడులు చేసింది. అడపాదడపా అలాంటి సంఘటనల వార్తలు ఇప్పటికీ వస్తుంటాయి. ఆ దాడుల గురించి ప్రధానిని ఆయన క్రైస్తవ మిత్రులు ప్రశ్నించారో లేదో తెలియదు. ఒడిషాలో సామాజిక కార్యకర్త గ్రాహం స్టెయిన్స్‌ను, చిన్నారులైన ఆయన ఇద్దరు పిల్లలను వ్యానుకు గొళ్లెం పెట్టి సజీవంగా దహనం చేసిన ఘోరకృత్యం గురించి క్రైస్తవ మిత్రులు మాట మాత్రమైనా ప్రస్తావించారో లేదో తెలియదు. బహిరంగంగా మాత్రం ఎలాంటి ప్రకటనా రాలేదు. పట్టణాలకు సుదూరంగా అడవుల్లో బతుకుతున్న ఆదివాసీలను కూడా బిజెపి ముస్లింలకు వ్యతిరేకంగా రెచ్చగొట్టింది. అహ్మదాబాదు నరమేధంలో వారిని వాడుకొంది. ఆదివాసీ అన్నపేరును వనవాసిగా మార్చింది. అనాది నుండి వారంతా అడువుల్లో జీవించలేదని ముస్లిం పాలకుల బలవంతపు మత మార్పిడులను తప్పించుకోవడానికే వారు అడవుల్లోకి పారిపోయారని, అతుకు పడని కొత్త కథను అల్లి తప్పుడు చరిత్ర చెప్పింది. దాడులకు పాల్పడి అటవీ ప్రాంతాల్లో క్రైస్తవ మిషనరీలు చేపట్టిన చదువు చెప్పే పనికి మోకాలడ్డింది. ఒకే దెబ్బకు రెండు పిట్టలంటే అదే. ఆదివాసీలను క్రైస్తవులు, ముస్లింలపై రెచ్చగొట్టింది. చదువు వల్ల వారు చైతన్యవంతులు కాకుండా చేసింది. అలాంటి బిజెపి వాస్తవ రూపాన్ని ప్రజల ముందు ఉంచి ఎండగట్టాలి. దానికి బదులు కర్ణాటక లోని కాంగ్రెస్ ప్రభుత్వం గుడుల్లో మహా మంగళ హారతులకు పిలుపునిచ్చింది. బిజెపి చెప్పుల్లో తన కాళ్లు దూర్చి దాన్ని ఓడించాలనుకొంటోంది.

/ వ్యాసకర్త 'ప్రజాశక్తి' పూర్వ సంపాదకులు /

మున్సిపల్ కార్మికుల సమ్మె - కొన్ని అంశాలు

పోరాట స్ఫూర్తి



కె. ఉమామహేశ్వరరావు



కార్మిక వర్గంలో ఉన్న చీలికను ఉపయోగించుకొని సమ్మెను దెబ్బతీసేందుకు ప్రభుత్వం అన్ని రకాల ప్రయోగాలు చేసింది. పోటీ కార్మికులకు రోజుకి రూ.850 నుండి రూ.1000 వరకు, జె.సి.బి, ప్రొక్లెయినర్ల కాంట్రాక్టర్లకు రూ.50 నుండి రూ.60 వేలు ఇచ్చి పని చేయించేందుకు ప్రయత్నిస్తే కార్మికులు అడ్డుకున్నారు. కొన్ని చోట్ల సమ్మెలో లేని సంఘాల నాయకులే దళారులుగా మారి పోటీ కార్మికులను సరఫరా చేశారు. ప్రభుత్వం సైతం కార్మికులు పూర్తిగా నిద్ర మత్తులో వుండే సమయాన....అంటే తెల్లవారుజామున 3 నుండి 5 గంటల మధ్య పని చేయించేందుకు వేసిన ఎత్తుగడలను కార్మికులు చిత్తు చేశారు.

రాష్ట్రంలో ఎన్నికల గోదాలోకి దిగిన అధికార, ప్రతిపక్ష పార్టీల వ్యక్తిగత దూషణలతో రాజకీయాలంటేనే సామాన్య మధ్య తరగతి ప్రజల్లో ఏహ్యాభావం కలుగుతున్న తరుణమిది. ఈ పరిస్థితుల్లో మొదలైన అంగన్‌వాడీ, సమగ్రశిక్ష అభియాన్, మున్సిపల్ కార్మికుల సమ్మెలు ప్రజలందరి దృష్టిని ఆకర్షించే రీతిలో రాష్ట్ర రాజకీయ కలుషిత వాతావరణాన్ని ఒక్కసారిగా మార్చేశాయి. ప్రస్తుతం రాజకీయ పార్టీలు ఈ సమ్మెల చుట్టూ ఆలోచించాల్సి వచ్చింది. ప్రజలు కూడా జుగుప్సాకరమైన రాజకీయ వాతావరణం నుండి కొంత ఊరట పొందగలిగారు. కార్మిక వర్గానికి ఉన్న శక్తి అటువంటిది.

కార్మికుల్లో కూడా రాజకీయ చైతన్యం పెరుగుతోంది. ఎందుకంటే ఎన్నికలకు ముందు గద్దెనెక్కేందుకు రాజకీయ పార్టీలు హామీల వర్షం కురిపించడం, గద్దెనెక్కాక వాగ్దానాలను విస్మరించడం పరిపాటిగా మారిపోతోంది. ఈ పూర్వ రంగంలోనే మున్సిపల్ కార్మికులు 2023 డిసెంబర్ 26 నుండి ఎ.పి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సమ్మెలో కొన్నిచోట్ల ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, టిఎన్‌టియుసి, ఎంఆర్‌పిఎస్ సంఘాలు కూడా గొంతులు విప్పాయి. వైఎస్‌ఆర్‌టియుసి కార్మికులు కూడా విజయవాడ, తాడేపల్లి లాంటి చోట్ల తోటి కార్మికులతో సమ్మెలోకి వచ్చారు.

సమ్మె విచ్ఛిన్నానికి ప్రభుత్వ కుట్రలు

కార్మిక వర్గంలో ఉన్న చీలికను ఉపయోగించుకొని సమ్మెను దెబ్బ తీసేందుకు ప్రభుత్వం అన్ని రకాల ప్రయోగాలు చేసింది. పోటీ కార్మికులకు రోజుకి రూ.850 నుండి రూ.1000 వరకు, జె.సి.బి, ప్రొక్లెయినర్ల కాంట్రాక్టర్లకు రూ.50 నుండి రూ.60 వేలు ఇచ్చి పని చేయించేందుకు ప్రయత్నిస్తే కార్మికులు అడ్డుకున్నారు. కొన్ని చోట్ల సమ్మెలో లేని సంఘాల నాయకులే దళారులుగా మారి పోటీ కార్మికులను సరఫరా చేశారు. ప్రభుత్వం సైతం కార్మికులు పూర్తిగా నిద్ర మత్తులో వుండే సమయాన....అంటే తెల్లవారుజామున 3 నుండి 5 గంటల మధ్య పని చేయించేందుకు వేసిన ఎత్తుగడలను కార్మికులు చిత్తు చేశారు. చలిలో, దోమల్లో రాత్రి వేళల్లోనూ టెంట్లలోనే వుంటూ దళాలుగా ఏర్పడి గస్తీ చేసి మరీ పోటీ కార్మికులను, పోలీసులను ఎదుర్కొని సమ్మె పోరాటాన్ని కొనసాగించారు. నెల్లూరు, విశాఖ, అనంతపురం, తాడిపత్రి, ఒంగోలు, పుట్టపర్తి, ధర్మవరం, నర్సరావుపేట, ఏలూరు తదితర చోట్ల కార్మికులపై పోలీసు కేసులు నమోదు చేశారు. మున్సిపల్ అధికారులు బెదిరింపు నోటీసులు ఇచ్చారు. అయినా కార్మికులు బెదరలేదు.

అధికార పార్టీ నాయకుల దౌర్జన్యం

సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు అధికార పార్టీ నాయకులు నేరుగా రంగంలోకి దిగారు. అమలాపురం, తాడిపత్రి, పుట్టపర్తి, నర్సరావుపేట, విశాఖ, నెల్లూరులలో వారి అనుయాయులను, కార్పొరేటర్లు, కౌన్సిలర్లను దించడమేగాక, పెద్ద సంఖ్యలో జెసిబిలు, ట్రాక్టర్లను దించారు. ఈ ప్రయత్నాలను ఎదుర్కొనేందుకు కార్మికులు మురిగిపోయిన చెత్త మధ్య నిద్రపోయారు. పోటీ కార్మికులకు, పోలీసులకు దండాలు, దస్కాలు పెట్టి తమ పోరాటాన్ని విచ్ఛిన్నం చేయొద్దని వేడుకున్నారు. ఇంటింటికి లక్షలాది కరపత్రాలు పంచి 'మా న్యాయమైన పోరాటాన్ని బలపర్చండి' అని ప్రజలను అభ్యర్థించారు. ప్రభుత్వ నిర్బంధాన్ని, బెదిరింపులను ఎదుర్కొంటూ రకరకాల వినూత్న కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదుర్కొని ధైర్యంగా ముందుకు సాగడం, ఇంజనీరింగ్ విభాగంలోని కొత్త కొత్త సెక్షన్లు సమ్మెలో చేరడం, వేలాది మంది కార్యక్రమాల్లోకి రావడంతో సమ్మెకు దూరంగా ఉన్న కొన్ని సంఘాలు జనవరి 6న కాకుండా 3వ తేదీ నుండే సమ్మెలోకి రావడంతో సమ్మె పోరాటం మరింత విస్తరించింది.

ప్రభుత్వం తొలి నుండి పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులను కలవనివ్వకుండా విభజించి పాలించు సిద్ధాంతాన్ని ప్రయోగిస్తోంది. 2019లో గద్దెనెక్కాక పారిశుధ్య కార్మికులకు హెల్త్ అలవెన్స్ పేరుతో రూ.6000 ఇచ్చింది. నాటి నుండి ఇంజనీరింగ్ కార్మికులకు కూడా ఇవ్వాలని సిఐటియు సంఘం పోరాడుతూ వస్తోంది. జిఓ ఆర్‌టి నెం.30లో వేతనాలు తక్కువగా నిర్ణయించిన వాటర్ సప్లయ్, టౌన్ ప్లానింగ్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, సూపర్‌వైజర్లు మొదలగు 8 కేటగిరీలకు స్కిల్డ్, సెమీ స్కిల్డ్ జీతాల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నది. దీని ఫలితంగానే జిఓ ఆర్‌టి నెం.30 సవరణ ఫైలు ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో పెండింగ్‌లో ఉందని ప్రభుత్వం చెప్పింది. సర్టిఫికెట్లు లేక గత 20-25 ఏళ్లుగా నైపుణ్యంతో కూడిన విధులు నిర్వహిస్తున్న వారికి అన్‌స్కిల్డ్ జీతాలు ఇవ్వడాన్ని సిఐటియు సంఘం వ్యతిరేకించడమే కాదు. 3 లేదా 5 ఏళ్ల సీనియారిటీ ఆధారంగా స్కిల్డ్, సెమీ స్కిల్డ్ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం ససేమిరా అంటున్నది. సర్టిఫికెట్ లేకుండా టెక్నికల్ జీతాలు చెల్లించం అంటూ గత ఎనిమిదేళ్లుగా కాలయాపన చేస్తున్నది. వారికి స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా శిక్షణనిచ్చి సర్టిఫికెట్లు ఇవ్వాలని, నైపుణ్యానికి అనుగుణంగా జీతాలు చెల్లించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన ఫలితంగా ప్రభుత్వం అంగీకరించింది. జీతాల పెంపులో ప్రభుత్వం మొండి వైఖరి ప్రస్తుతం జీతాలు పెంచే విషయం గురించి చర్చల సందర్భంగా 2022 జనవరిలో ఆప్కాస్ వారందరికి జీతాలు పెంచారు. మరలా ఐదేళ్ల దాకా జీతాలు పెంచేది లేదంటూ ప్రభుత్వం మొండి పట్టు పట్టింది. మొండిగా ఉన్న ప్రభుత్వాన్ని దారికి తెచ్చేదాకా ప్రమాదకరమైన విధులు నిర్వహిస్తున్నవారికి నెలకు రూ.5-6 వేలు చొప్పున రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని పట్టుబట్టాం. "ఇక నుండి ఎవరికీ ఏ విధమైన అలవెన్స్‌లు ఇచ్చేది లేదు"ంటూ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ కరాఖండిగా చెప్పారు. అలాంటప్పుడు వీరికి కూడా 11వ పిఆర్‌సి కమిటీ సిఫార్సులకు అనుగుణంగా కనీస వేతనాలు రూ.20 వేలు ఇవ్వండి అనడిగాము. ఒక్క రూపాయి పెంచేది లేదంటూ ప్రభుత్వం మొండిగా వ్యవహరించింది.

సమ్మె ప్రారంభమై 16 రోజులు గడుస్తున్న పరిస్థితుల్లో పారిశుధ్య కార్మికుల్లో రూ.21 వేలు జీతంపైన ఎంతో కొంత పెంచితే మంచిది. లేదంటే తర్వాత చూసుకుందాం అనే చర్చ ప్రారంభం కావడం, కార్మికులు 123 మున్సిపాల్టీలలోని ఇంజనీరింగ్ కార్మికులు సమ్మెలోకి రాకపోవడంతో...కొంత విరామం తీసుకోవాలి. మరలా ఊపిరి పీల్చుకున్న తర్వాత మరో దశ పోరాటాన్ని కొనసాగించవచ్చు. అనే ఉద్దేశంతోనే సమ్మెను వాయిదా వేయడం జరిగింది.

సర్టిఫికెట్లు లేనివారికి శిక్షణ, సర్టిఫికెట్ల మంజూరు, పని ఆధారంగా జీతాల చెల్లింపు, స్కిల్డ్, సెమీ స్కిల్డ్, జీతాల చెల్లింపు సమస్యలపై 9 మంది అధికారులతో కూడిన కమిటీని 10వ తేదీనే ప్రకటించడం జరిగింది.

శానిటేషన్ మరియు ఇంజనీరింగ్ విభాగ కార్మికులందరికీ మొదటిసారిగా రిటైర్మెంట్ బెనిఫిట్ కింద 10 సంవత్సరాలు సర్వీసు ఉన్నవారికి రూ.75,000, ఎక్స్‌గ్రేషియో, సాధారణ మృతికి 2 లక్షలు, ప్రమాద మృతికి 5 లక్షల నుండి 7 లక్షల రూపాయలు, దహన సంస్కారాలకు 15 వేల నుండి 20 వేల రూపాయలకు పెంపుదలకు ప్రభుత్వం అంగీకరించింది. సంక్రాంతి పండుగ సందర్భంగా ఒక్కో కార్మికుడికి రూ.1000 చెల్లిస్తారు. అలాగే సమ్మెకాలం జీతాల చెల్లింపుకు, కార్మికులపై నమోదు చేసిన పోలీసు కేసులు ఉపసంహరించేందుకు కూడా ప్రభుత్వం అంగీకరించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 11వ పిఆర్‌సి బేసిక్ రూ.20,000 కంటే శానిటేషన్ కార్మికులకు రూ.21,000, శానిటేషన్ డ్రైవర్లు, యుజిడి కార్మికులకు 18,500 నుండి రూ.24,500 బేసిక్ జీతంగా మారింది.

కార్మిక వర్గం సమిష్టిగా పోరాడితే ఎంతటి నిర్బంధాన్నైనా, విచ్ఛిన్నాన్నైనా ఎదుర్కొని పోరాడి విజయం సాధించగలరని రుజువైంది.

/ వ్యాసకర్త ఎ.పి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి /

జనవాక్యం

తప్పు సరిదిద్దిన సుప్రీం

గుజరాత్ అల్లర్లలో నిండు గర్భిణి బిల్కిస్ బానోని అత్యాచారం చేసి, వారి బంధువుల్ని హత్య చేసిన కేసులో యావజ్జీవ శిక్ష పడిన 11 మంది నేరస్తులను జైలు నుండి ముందే విడుదల చేసిన గుజరాత్ ప్రభుత్వం నిర్ణయాన్ని కొట్టివేస్తూ వారిని మళ్ళీ జైలుకి పంపమని సుప్రీం తీర్పు నివ్వడం మంచి పరిణామం. న్యాయస్థానం పట్ల, చట్టం పట్ల, బాధితురాలిలోనే కాకుండా ప్రజల్లో విశ్వాసం నింపే మంచి తీర్పు. ప్రస్తుత నిబంధనల మేరకు అత్యాచారం, హత్య కేసుల్లో యావజ్జీవ శిక్ష పడే ఖైదీలకు ఇలా క్షమాభిక్ష, శిక్ష తగ్గింపు కోసం అడిగే అవకాశం లేదు. అందుకనే వారు 1992 నుండి 2014 వరకు అమలౌతున్న నిబంధనల మేరకు శిక్ష తగ్గించమని కోరడం, వెంటనే గంపగుత్తగా గుజరాత్ రాష్ట్ర పభుత్వం సరేననడం, కేంద్రం కూడా ఆమోదం తెలపడం జరిగి పోయింది. ఇలాంటి హీన నేరంలో ముందే విడుదలయిన 11 మందికీ వారి ప్రాంతంలో ఘనమైన స్వాగతం దొరికింది. 2022లో ఈ ఉదంతం బాధితురాలికే కాకుండా చూసే వాళ్లకు కూడా తీవ్ర అన్యాయం అనిపించింది. ఇప్పుడా నిర్ణయాన్ని సుప్రీం కొట్టివేయడం జరిగిన తప్పును సరిదిద్దే చర్య. అప్పటి ఆదేశాలతో గుజరాత్ రాష్ట్ర పభుత్వం తనకు లేని అధికారాన్ని చూపించి తనతో బాటు, మరో పదిమందిని విడుదల చెయ్యడం ద్వారా అధికార దుర్వినియోగం చేసిందని. ఎందుకంటే ఈ నేరాన్ని విచారణ చేసి, తీర్పు వెలువరించింది మహారాష్ట్ర లోని న్యాయస్థానం. కాబట్టి శిక్ష తగ్గింపుపై నిర్ణయాధికారం ఆ ప్రభుత్వానికి తప్పించి వేరే ఎవరికీ ఉండదు. పైగా ప్రభుత్వాలకు శిక్ష తగ్గింపు అధికారాన్ని ఇచ్చింది కొన్ని అరుదైన, సమాజానికి హాని కలిగించని వ్యక్తిగత కేసుల్లో తప్ప అన్నింటిల్లో కాదు. ఆ విచక్షణ పాటించకపోతే చట్టం స్ఫూర్తి గానీ, న్యాయం భావన గానీ కొరగాకుండా పోతాయి. సుప్రీం తీర్పు సమాజంలో, అధికార కేంద్రాల్లో బాధ్యత నింపాలి. బాధితుల పట్ల న్యాయంగా వ్యవహరించే విజ్ఞత కలిగించాలి.

- డా.డి.వి.జి. శంకరరావు,
మాజీ ఎంపీ, విజయనగరం.

మీ రచనలను
పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

తక్షణమే బకాయి జీతాలివ్వాలి

- కార్పొరేషన్ కార్యాలయం గేటువద్ద పంపుహౌస్ కార్మికుల బైఠాయింపు
- రాత్రి వరకూ కొనసాగిన నిరసన

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరం జిల్లా నెల్లిమర్ల నగర ప్రజానీకానికి తాగునీరు అందిస్తున్న ముషిడిపల్లి, నెల్లిమర్ల, సారిపల్లి మాస్టర్ పంప్ హౌస్ కార్మికులకు బకాయి జీతాలు చెల్లించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి వరకూ నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఆందోళన కొనసాగించారు.

ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఎ.జగన్మోహన్‌రావు మాట్లాడుతూ పంప్ హౌస్ కార్మికులకు 2022 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ 2023 నవంబర్, డిసెంబర్ వేతనాలు, నెల్లిమర్ల పంప్ హౌస్ కార్మికులకు 2023 నవంబర్, డిసెంబర్ వేతనాలు, ముషిడిపల్లి పంప్ హౌస్ కార్మికులకు 2023 డిసెంబర్ నెల వేతనాలు బకాయిలు ఉన్నాయని, పండగ పూట జీతాలు చెల్లించకుండా కార్మికులను వారి కుటుంబాలను పస్తులు ఉంచడం భావ్యం కాదని అన్నారు. మొత్తం 70 మంది పంప్ హౌస్ కార్మికులకు 2023 జూన్‌లో పెరిగిన 2000 వేతనం కూడా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జీతాలు చెల్లించకపోతే పంపింగ్ నిలుపుదల చేస్తామని హెచ్చరించారు. రాత్రి 8 గంటల సమయంలో డిఇ అప్పారావు వచ్చి రెండు నెలల వేతనం ఇస్తామని ప్రకటించడంతో ఆందోళనను తాత్కాలికంగా విరమించారు. ఆందోళనలో చంద్రరావు, మురళి, నారాయణ రావు, అరుణ్, సత్యనారాయణ, రామ్మోహన్ నాయుడు, గౌరి, లక్ష్మణరావు, సన్యాసిరావు బంగారు నాయుడు పాల్గొన్నారు.

'స్వచ్ఛ సర్వేక్షణ్'లో బొబ్బిలికి రెండో ర్యాంకు

ప్రజాశక్తి-బొబ్బిలి (విజయనగరం జిల్లా) : పాలిసీన్ నిషేధంలో రాష్ట్రానికే దిక్సూచిగా నిలిచిన విజయనగరం జిల్లా బొబ్బిలి మున్సిపాలిటీకి రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరోసారి గుర్తింపు లభించింది. స్వచ్ఛ సర్వేక్షణ్ 2023-24 సంవత్సరానికి గాను రాష్ట్ర స్థాయిలో బొబ్బిలి ద్వితీయ స్థానంలో నిలిచింది. లక్ష లోపు జనాభా కలిగిన పురపాలక సంఘాలతో పోటీపడి సౌత్ ఇండియా స్థాయిలో ఎనిమిదో ర్యాంకు సాధించింది. ఇంటింటి నుంచి తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించడం, తడి చెత్త నుంచి ఎరువులు తయారు చేసే ప్రక్రియ, చెత్త నుంచి సంపద సృష్టించడం, ట్విన్ బిన్స్ పద్ధతి అనుసరించడం, సామూహిక మరుగుదొడ్ల నిర్వహణ, కాలువలో షిల్టు తొలగించడం, తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని రాష్ట్రస్థాయిలో బొబ్బిలి మున్సిపాలిటీకి ర్యాంకును కేటాయించారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో వార్డుల్లో పర్యటించడం, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడంతోపాటు ప్రజల్లో చైతన్యం కలిగించేలా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో బొబ్బిలి మున్సిపాలిటీకి రెండో ర్యాంకు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తంచేశారు. పట్టణ ప్రజలు, మున్సిపల్ కార్మికులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. వీరందరి సహకారంతోనే ఈ ర్యాంకు సాధించినట్లు ఆయన వివరించారు.

మళ్లీ ధరల సెగ

- నాలుగు నెలల గరిష్టానికి ద్రవ్యోల్బణం
- పడిపోయిన పారిశ్రామికోత్పత్తి



ముంబయి : ప్రజా జేబులకు అధిక ధరలు చిల్లులు పెడుతున్నాయి. రిటైల్ ద్రవ్యోల్బణం మళ్లీ ఎగిసిపడి.. నాలుగు మాసాల గరిష్ట స్థాయికి చేరింది. మరోవైపు డిమాండ్ లేమితో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ పడిపోయింది. కేంద్ర గణాంకాల శాఖ రిపోర్ట్ ప్రకారం.. 2023 డిసెంబర్‌లో వినియోగదారుల ద్రవ్యోల్బణం సూచీ (సిపిఐ) 5.69 శాతానికి పెరిగింది. ఇంతక్రితం నవంబర్‌లో 5.55 శాతంగా ఉండగా.. 2022 డిసెంబర్‌లో 5.72 శాతంగా నమోదయ్యింది. వరుసగా నాలుగో నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ నిర్దేశిత స్థాయి కంటే ఎక్కువగా నమోదు కావడం ఆందోళనకరం. గడిచిన నెలలో ముఖ్యంగా ఆహారోత్పత్తుల ధరలు అధికంగా పెరిగాయి. 2022 డిసెంబర్‌లో ఆహార వస్తువుల ద్రవ్యోల్బణం 4.19 శాతంగా ఉండగా, గత నెలలో 9.53 శాతానికి ఎగబాకింది. 2023 నవంబర్‌లో 8.7 శాతంగా నమోదయ్యింది. ఆహార వస్తువుల ధరల్లో అనిశ్చితి రిటైల్ ద్రవ్యోల్బణం పెరుగుదలకు ప్రధాన కారణమని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. రోజు వారీగా వినియోగించే కీలక కూరగాయల ధరల్లో పెరుగుదలతో భవిష్యత్‌లో ద్రవ్యోల్బణం సూచీ మరింత పెరిగే సంకేతాలు కనబడుతున్నాయన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో పంచదార ధరలు పెరగడం కూడా ఆందోళనకరమేనన్నారు.

పారిశ్రామికోత్పత్తి డీలా..

దేశంలో ప్రజల కొనుగోలు శక్తి తగ్గడం, డిమాండ్ లేమి ప్రభావాలతో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ ప్రతికూలతను ఎదుర్కొంటుంది. 2023 నవంబర్‌లో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపి) 2.4 శాతానికి క్షీణించి.. ఎనిమిది నెలల కనిష్టానికి పడిపోయింది. 2023 మార్చి తర్వాత ఇదే అత్యల్పం. ఈ మాసంలో కేవలం 1.7 శాతం పెరుగుదలను నమోదు చేసింది. గడిచిన నవంబర్‌లో విద్యుత్ రంగం 5.8 శాతం, గనుల రంగం 6.8 శాతం వృద్ధిని కనబర్చాయి. దుస్తులు, ఫర్నీచర్, కంప్యూటర్, ఎలక్ట్రానిక్ అండ్ ఆప్టికల్ ప్రొడక్ట్ పరిశ్రమల్లో ఏకంగా 20 శాతానికి పైగా ప్రతికూల వృద్ధి చోటు చేసుకోవడం ఆందోళనకర అంశం.

వైసిపిని వీడేబాటలో మరికొందరు

ప్రత్యామ్నాయం చూసుకుంటున్న సిట్టింగ్‌లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిలను మారుస్తూ తీసుకున్న చర్యలు ఆ పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. మరోసారి పోటీచేసేందుకు అవకాశం దక్కని ఎమ్మెల్యేలు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ ప్రత్యామ్నాయం చూసుకుంటున్నారు. గత ఏడాది జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నలుగురు ఎమ్మెల్యేలు పార్టీకి దూరం కాగా, టికెట్‌ల కేటాయింపు ప్రక్రియ మొదలుకాగానే మరో ఇద్దరు పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి సన్నిహితులుగా గుర్తింపు పొందిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వైసిపికి రాజీనామా చేశారు. వీరిద్దరూ కాంగ్రెస్‌పార్టీకి టచ్‌లోకి పోయారు. మాజీ మంత్రి కొలుసు పార్థసారధి, ఎమ్మెల్యేలు కైలే అనిల్‌కుమార్, రక్షణనిధి తెలుగుదేశం పార్టీ టచ్‌లోకి పోయినట్లు తెలిసింది. హైదరాబాద్ నుండి చంద్రబాబునాయుడు ఉండవల్లి రాగానే తెలుగుదేశంలో కలిసేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా వైసిపి అధిష్టానం తీరుపై ఆగ్రహంతో వున్నట్లు తెలిసింది. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డికి కాదని మరొకరికి అవకాశం ఇస్తే తాను పోటీచేసేది లేదని వైసిపి అధిష్టానానికి తేల్చిచెప్పేశారు. మాగుంటను మరోసారి పోటీలో నిలిపేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర వ్యతిరేకత చూపుతున్నట్లు తెలిసింది. అదే జరిగితే మాగుంటతోపాటు బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీని వీడి ప్రత్యామ్నాయం చూసుకుంటున్నట్లు తెలిసింది. మాగుంట తెలుగుదేశం నుండి, బాలినేని జనసేన నుండి బరిలో నిలిచేలా వారిద్దరూ వ్యూహం రచించుకున్నట్లు సమాచారం. నర్సారావుపేట ఎంపి లావు కృష్ణదేవరాయలు, మచిలీపట్నం ఎంపి బాలశౌరి ప్రత్యామ్నాయం ఆలోచించు కుంటున్నట్లు తెలిసింది. అలాగే చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా, పూతలతట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, పిఠాపురం ఎమ్మెల్యే దొరబాబు అధిష్టానం తీరును బహి రంగంగానే తప్పు పడుతున్నారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే తనకు అవకాశం ఇవ్వకుండా వెలంపల్లి శ్రీనివాస్‌కు అవకాశం ఇవ్వడం పట్ల ఆగ్రహంగా ఉన్నారు. ఆయన అనుచరులంతా కాంగ్రెస్ వైపు పోదామని ఒత్తిడిని తెస్తున్నట్లు తెలిసింది.

ఎండిఎం కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలి

- మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శ్రీకాకుళం జిల్లాలో వంట చేస్తుండగా అగ్నిప్రమాదం జరిగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన కార్మికురాలు మలిపెద్ది రమ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షల నష్టపరిహారం చెల్లించాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ కోరింది. పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌కు సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నర్సింగరావుతో కలిసి యూనియన్ నాయకులు శుక్రవారం సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. జాడుపల్లి గ్రామంలోని ఎంపిపి పాఠశాలలో 20 ఏళ్లుగా రమ కార్మికులుగా పనిచేస్తోందని, ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రమాదాలకు గురవుతున్న కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. నష్టపరిహారంతోపాటు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, జగనన్న గోరుముద్దకు మెనూఛార్జీలు పెంచాలని, ఉద్యోగ భద్రత తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి, సిఐటియు నాయకులు ఆర్‌వి నరసింహారావు పాల్గొన్నారు.

హెచ్‌విడిసి సిస్టం రివర్స్‌లో ఉపయోగించుకోవాలి

- ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాయగఢ్-పుగలూరు-త్రిచూర్ (ఆర్‌పిటి) 6 వేల మెగావాట్ల హై వోల్టేజ్ డైరెక్ట్ కరెంట్ (హెచ్‌విడిసి) ట్రాన్స్‌మిషన్ సిస్టమ్‌ను పూర్తి సామర్ధ్యంతో రివర్స్‌మోడల్ ఉపయోగించుకునే అవకాశాన్ని సదరన్ రీజినల్ పవర్ కమిటీ (ఎస్‌ఆర్‌పిసి) చర్చించాలని ఆ కమిటీ ఛైర్మన్, రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తెలిపారు. ఈ సిస్టంను దిగుమతి మోడ్‌కు మాత్రమే ఆమోదించిందన్నారు. కానీ స్వాభావికత రూపకల్పన కారణంగా 50 శాతానికి పైగా ఎగుమతి మోడ్‌తో ఉపయోగించుకోవచ్చునని ఈ అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఎస్‌ఆర్‌పిసి సమావేశం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా విజయానంద్ మాట్లాడుతూ.. దక్షిణ ప్రాంతంలోని విద్యుత్ లోటును అందుకోవడానికి ఈ ప్రాంతంలోనే విద్యుత్ దిగుమతి చేసేందుకు అంతర్రాష్ట్ర ట్రాన్స్‌మిషన్ విధానం ఈ లింక్‌ను ప్రతిపాదించిందని తెలిపారు. రాయగఢ్-పుగలూరు లింక్ రివర్స్ పవర్‌ను ఇప్పటికే ఉన్న పరికరాలతో ఎలాంటి మార్పు లేకుండా సాధ్యమైన మేరకు గరిష్ట పరిమితికి పెంచేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిఎస్‌ఎన్‌పిడిసిఎల్ సిఎమ్‌డి కె వరుణ్ రెడ్డి, కెఎస్‌ఇబిఎల్ అదనపు ప్రధాన కార్యదర్శి రాజన్ ఎన్ ఖోబ్రగాడే, పవర్‌గ్రిడ్ సిఎమ్‌డి ఆర్‌కె త్యాగి, తమిళనాడు ట్రాన్స్‌కో ఎమ్‌డి ఎం రామచంద్రన్, పిసికెఎల్ ఎమ్‌డి వి కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

రూ.6.03 కోట్ల సిటిఎస్ వజ్రాలు పట్టివేత

- శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘటన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి దుబాయ్‌కి అక్రమంగా తరలిస్తున్న డైమండ్స్, నగదును డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి దుబాయ్ వెళ్లడానికి ఇద్దరు ప్రయాణికులు ప్రయత్నించారు. ముందస్తు సమాచారం మేరకు డిఆర్‌ఐ అధికారులు అప్రమత్తమయ్యారు. నిందితులు ఎయిర్‌పోర్టుకు రాగానే బోర్డింగ్ ఏరియా దగ్గర అదుపులోకి తీసుకుని విచారించారు. వారి బ్యాగుల్లో చాక్లెట్ ప్యాకెట్లలో సీల్ చేసిన తెల్లటి కాగితాల్లో చుట్టి జిప్ చేసిన విలువైన రాళ్లు, ల్యాబ్ గ్రోన్ డైమండ్స్, కెమికల్ వేపర్ డిపోజిషన్(సివిడి) డైమండ్స్/నేచురల్ డైమండ్స్‌ను గుర్తించారు. సుమారు రూ.6.03 కోట్ల విలువైన 5569.64 సీటీఎస్ సహజ వజ్రాలు, విదేశీ కరెన్సీ రూ.9,83,509తో పాటు, లక్ష రూపాయల భారతీయ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు.

ఒక్కొక్కరిపై రూ.2.50 లక్షల అప్పు

- మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు

ప్రజాశక్తి - మండపేట (డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా)

వైసిపి తీరుతో నేడు రాష్ట్రంలో ఒక్కొక్కరి నెత్తిన రూ.2.50 లక్షల అప్పు ఉందని మాజీ ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. ఈ నెల 20న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేటలో నిర్వహించే 'రా.. కదలిరా' సభ ఏర్పాట్ల సన్నాహక సమావేశం శుక్రవారం జరిగింది. అనంతరం ఎమ్మెల్యేలు వేగుళ్ల జోగేశ్వరరావు, నిమ్మకాయల చినరాజప్పలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. బడ్జెట్ నిబంధనలకు విరుద్ధంగా సిఎం జగన్ ఇష్టానుసారంగా ఖర్చు పెడుతున్నారని విమర్శించారు. ఆర్థిక మంత్రి బుగ్గనకు ఒఎంబి, వేజెస్ మీన్స్, కార్పొరేట్ బారోయింగ్ తదితర విషయాలపై అవగాహన లేకుండానే రూ.4.5 లక్షల కోట్ల అప్పు అని అంటున్నారన్నారన్నారు. వైసిపి ప్రభుత్వం దిగిపోయే సమయానికి రూ.13 లక్షల కోట్ల అప్పు అవుతోందని పేర్కొన్నారు.

కొత్తపల్లి గీతకు ఊరట

ప్రజాశక్తి-అమరావతి

అరకు మాజీ ఎంపి కొత్తపల్లి గీత ఎస్‌టి కాదంటూ ప్రభుత్వం ఈ నెల 4న జారీ చేసిన జిఓ 2 అమలును హైకోర్టు నిలిపేసింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను 2 వారాలకు వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ నైనాల జయసూర్య శుక్రవారం ప్రకటించారు. తన కుల ధ్రువీకరణ పత్రాన్ని రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ గీత హైకోర్టును ఆశ్రయించారు. గీత ఎస్‌టియేనని 2016లో కలెక్టరు సర్టిఫికెట్ జారీ చేశారని, అప్పుడు సమగ్ర విచారణ కూడా జరిగిందని సీనియర్ అడ్వకేట్ ఎస్ఎస్ ప్రసాద్ వాదించారు. దీనిని తప్పుపడుతూ ఎపి ఎస్‌టి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఫిర్యాదుపై సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి వద్ద అప్పీల్ చేసిందని, అప్పీల్‌పై నిర్ణయం రాకపోవడంతో ఆ సంఘం హైకోర్టును ఆశ్రయించిందని చెప్పారు. సంఘానికి అప్పీల్ చేసే అర్హత లేదన్నారు. ఈ అప్పీల్‌పై రెండు వారాల్లో రాతపూర్వక అభ్యంతరాలు తెలియజేయాలని పిటిషనర్‌ను హైకోర్టు ఆదేశించిందని, అప్పీల్‌పై నిర్ణయం వెలువడకముందే గీత ఎస్‌టి కాదని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం చెల్లదన్నారు. కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించిన హైకోర్టు విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

డెబ్ట్స్ రికవరీ ట్రిబ్యూనల్ III

6వ అంతస్తు, అడిషినల్ కార్యాలయం భవనం, శాస్త్రి భవన్, హడ్డోవ్స్ రోడ్డు, నుంగంబక్కం, చెన్నై-600006

TRC No.667/2023 Dated: 06-01-2024

ఇ-వేలం విక్రయం

(ఆర్‌డిడిబి అండ్ ఎఫ్ఐ యాక్ట్, 1993 యొక్క సెక్షన్ 25 మరియు 29 తో చదువుతూ సెకెండ్ షెడ్యూల్ టు ది ఇన్‌కంట్యాక్స్ యాక్ట్, 1961 యొక్క రూల్ 52(2) క్రింద)

క్రింద పేర్కొన్న ఆస్తులను "ఎక్కడ ఉంది మరియు అలాగే/అది ఏమిటో/ఫిర్యాదు లేకుండా" ప్రాతిపతికన ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా విక్రయం జరుగును. మెసెర్స్.కంధేరి ఫ్రూట్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన వెబ్‌సైట్ : https://www.bankeauctions.com మరియు ఎ.ఓ.నం.68/2013 లో బ్యాంక్ ఆఫ్ బరోడకు 31.12.2023 నాటికి చెల్లించవలసిన రూ.4,77,82,215/- (నాలుగు కోట్ల డెభై ఏడు లక్షల ఎనభై రెండు వేల రెండు వందల పదిహేను రూపాయలు మాత్రమే) 6 ఇతరుల కొరకు రికవరీ మరియు టిఆర్‌సి నం.403/2022 లో రూ.46,90,70,894/- (నలభై ఆరు కోట్ల తొంభై లక్షల డెభై వేల ఎనిమిది వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు డిఆర్‌సి నం.139/2019 లో రూ.5,31,38,460/- (ఐదు కోట్ల ముప్పై ఒక్క లక్షల ముప్పై ఎనిమిది వేల నాలుగు వందల అరవై రూపాయలు మాత్రమే) 31.12.2023 నాటికి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన బకాయిలు.

ఆస్తి వివరణ

అంశం నం.1

ఎ.పి., చిత్తూరు జిల్లా, బాలాజీ తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సత్యవీడు రిజిస్ట్రేషన్ ఉపజిల్లా, సత్యవీడు తాలూక, చిన్నఎట్టిపక్కం గ్రామం వద్ద మామిడి తోటతో స్థలం, ఎస్.నం.లు. 96-ఎ, 88-2, 96-సి, 94-1బి, 96-బి, 100-బి, 88-1 కొలిచే **27.50 ఎకరాలు.**

శ్రీమతి. కవితకు చెందిన 1-(ఎ) : ఎస్.నం.88/1 స్థలం విస్తీర్ణం 4.67 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం :** రోడ్డు, **దక్షిణం :** ఎస్.నం.88/2లో స్థలం, **తూర్పు :** ఎస్.నం.102లో స్థలం, **పడమర :** ఎస్.నం.96లో స్థలం.

శ్రీ.కె.మదన్ మోహన్ కు చెందిన 1-(బి) : ఎస్.నం.94/1-బి స్థలం విస్తీర్ణం : 3.34 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం :** పొంతవక్కం రోడ్డు, **దక్షిణం :** కెనాల్ మరియు రవీంద్రన్ మరియు ఇతరుల స్థలం, **తూర్పు :** కెనాల్ మరియు పోరంబోకు, **పడమర :** శ్రీ.రామచంద్రన్ మరియు ఇతరుల సొంత స్థలం మరియు కామన్ పాసేజ్.

శ్రీమతి.కవిత కు చెందిన 1-(సి) : ఎస్.నం.88/2 స్థలం విస్తీర్ణం : 1.85 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం :** ఎస్.నం.88/1లో స్థలం, **దక్షిణం :** ఎస్.నం.98 లో స్థలం, **తూర్పు :** ఎస్.నం.101 లో స్థలం, **పడమర :** ఎస్.నం.96 లో స్థలం.

శ్రీమతి. కవితకు చెందిన 1-(డి) : ఎస్.నం.100-బి-స్థలం విస్తీర్ణం : 2.24 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం :** ఎస్.నం.101లో స్థలం, **దక్షిణం :** ఎస్.నం.100ఎ లో స్థలం, **తూర్పు :** ఎస్.నం.102 లో స్థలం, **పడమర :** ఎస్.నం.98 లో స్థలం.

శ్రీ.కె.మదన్ మోహన్ కు చెందిన 1-(ఇ) : ఎస్.నం.96-సి స్థలం విస్తీర్ణం : 5.40 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం :** రోడ్డు, **దక్షిణం :** ఎస్.నం.96ఎ స్థలం, **తూర్పు :** ఎస్.నం.88/1 లో స్థలం, ప్రస్తుతం శ్రీమతి. కవిత సొంతం, **పడమర :** ఇర్రిగేషన్ కెనాల్.

శ్రీ.కె.మదన్ మోహన్ కు చెందిన 1-(ఎఫ్) : ఎస్.నం.96-బి స్థలం విస్తీర్ణం : 5.00 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం :** ఎస్.నం.96/ఎ, **దక్షిణం :** తేవరం సొంత స్థలం, **తూర్పు :** జయకుమార్ సొంత స్థలం, **పడమర :** ఇర్రిగేషన్ కెనాల్ పోరంబోకు.

శ్రీ.కె.మదన్‌మోహన్ కు చెందిన 1-(జి) : ఎస్.నం.96-ఎ స్థలం విస్తీర్ణం : 5.00 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం :** ఎస్.నం.96/సి, **దక్షిణం :** ఎస్.నం.96/బి లో సెవెంతియ సొంత స్థలం, **తూర్పు :** ఎస్.నం.88/2 లో స్థలం, **పడమర :** ఇర్రిగేషన్ కెనాల్.

అంశం : 2

మెసెర్స్.దండముడి అనన్ని ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన : ఎ.పి., కృష్ణాజిల్లా, పుట్రెల గ్రామం వద్ద మామిడి తోట తో స్థలం కొలిచే 50..37 ఎకరాలు.

1) ఎ.పి., కృష్ణాజిల్లా, విస్సన్నపేట తాలూక లోని పుట్రెల గ్రామం మరియు పంచాయతీలో ఆర్ఎస్.నం.709 విస్తీర్ణం 4.56 ఎకరాలు. **హద్దులు : ఉత్తరం :** వేమిరెడ్డిపల్లి గ్రామం యొక్క సరిహద్దులో రోడ్డు, **దక్షిణం :** మాదపాటి రామిరెడ్డి మరియు కె.గణపతి రెడ్డి స్థలం, **తూర్పు :** మద్దిరెడ్డి సీతారామిరెడ్డి మరియు మద్దిరెడ్డి ప్రభాకరరెడ్డి స్థలం, **పడమర :** కె.సత్యనారాయణరెడ్డి స్థలానికి వెళ్లడానికి 3 గజాల వెడల్పు మార్గం.

2) ఎ.పి., కృష్ణాజిల్లా, విస్సన్నపేట తాలూక లోని పుట్రెల గ్రామం మరియు పంచాయతీలో మామిడి తోటతో స్థలం మొత్తం బయట పరిధిలో 23.80 ఎకరాలు. ఆర్.ఎస్.నం.707 విస్తీర్ణం : 2.39 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం :** జి.శ్రీనివాసరావు మామిడి తోట, **దక్షిణం :** 3 గజాల వెడల్పు మార్గం, [illegible]

[illegible]

14) ఎ.పి., కృష్ణాజిల్లా, విస్సన్నపేట తాలూక లోని పుట్రెల గ్రామం మరియు పంచాయతీలో మామిడి తోటతో స్థలం మొత్తం బయట పరిధి 23.80 ఎకరాలు., ఆర్.ఎస్.నం.707 విస్తీర్ణం : 2.00 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం :** కొప్పుల సత్యనారాయణరెడ్డి మామిడి తోట, **దక్షిణం :** 3 గజాల వెడల్పు మార్గం, **తూర్పు :** గోలి శ్రీనివాసరావు మామిడి తోట, **పడమర :** గోలి శ్రీనివాసరావు మామిడి తోట.

మొత్తం : 50.37 ఎకరాలు.

అంశం నం.3

మెస్సెర్స్.కందేరి ఫ్రూట్ ప్యాక్ ప్రై.లిమిటెడ్ కు చెందిన : ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా, పుత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ ఉపజిల్లా పరిధిలో ఉన్న నారాయణవనం మండలం, సముదాయం గ్రూప్, కాశీమిట్ట గ్రామం మరియు పంచాయతీ వద్ద ఉన్న ఎస్.నం.392/1 లో కలిగి ఉన్న ఫ్యాక్టరీ, స్థలం మరియు భవనంతో విస్తీర్ణం 12.23 ఎకరాలు. **హద్దులు : ఉత్తరం :** సర్వే నం.లు. 390 మరియు 393లో రోడ్డు మరియు స్థలం, **దక్షిణం :** ఎస్.నం.400/2ఎ లో ఆస్తి, **తూర్పు :** ఎస్.నం.394 మరియు 395 లో ఆస్తి, **పడమర :** ఎస్.నం.391లో ఆస్తి.

ఇ-వేలం తేది మరియు సమయం	**21.02.2024 (బుధవారం) ఉ.11.00 గం. మరియు 12.00 గం.** అమ్మకం ముగిసే వరకు ఒక్కొక్కటీ 3 నిమిషముల అపరిమిత పొడిగుంపుతో
అప్‌సెట్ ధర	**అంశం నం.1 : రూ.4,00,00,000/-** (నాలుగు కోట్ల రూపాయలు మాత్రమే) **అంశం నం.2 : రూ.5,00,00,000/-** (ఐదు కోట్ల రూపాయలు మాత్రమే) **అంశం నం.3 : రూ.3,50,00,000/-** (మూడు కోట్ల యాభై లక్షల రూపాయలు మాత్రమే)
బయానా మొత్తం	అప్సెట్ ధర యొక్క 10 శాతం
ఇఎమ్‌డితో బిడ్ ఫారం సమర్పణకు చివరి తేది	"ది రికవరీ ఆఫీసర్, డిఆర్‌టి-3, చెన్నై" కు అనుకూలంగా క్రెడిట్ కరెంట్ **ఎకౌంట్ నం.163302000000200,** ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, కెథెడ్రల్ శాఖ, చెన్నై-600 002. శాఖ కోడ్ : 0109; ఐఎఫ్‌ఎస్‌సి కోడ్ : **IOBA0000109** కు ఇఎమ్‌డితో **EFT/NEFT/RTGS** ద్వారా **19.02.2024 (శుక్రవారం)**న లేదా అంతకు ముందు బదిలీ చేయగలరు.
బిడ్ గుణకము	**అంశం నం.1 : రూ.5,00,000/-** **అంశం నం.2 : రూ.5,00,000/-** **అంశం నం.3 : రూ.5,00,000/-**
ఆస్తి తనిఖీ	అంశం నం.1 మరియు 3 కొరకు 29.01.2024 (సోమవారం) ఉ.11.00 గం. నుండి మ.3.00 గం. మరియు అంశం నం.2 కొరకు (31.01.2024)

ఏ పరిస్థితులలోనైనా భౌతిక రూపంలో వేలం ట్రిబ్యునల్ ఆమోదించబడదు మరియు ఎటువంటి విచారణలు స్వీకరించబడవు.

పై వేలం మరియు ఇ-వేలం బిడ్ ఫారమ్ మరియు డిక్లరేషన్ ఫారమ్ మరియు వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల గురించి ఇతర వివరాలు వెబ్‌సైట్ : **https://www.bankeauctions.com** లో అందుబాటులో ఉన్నాయి/ సర్వీస్ ప్రొవైడర్ సంప్రదించాల్సిన వ్యక్తి : **శ్రీ.ప్రభాకరన్-7418281709,** ఆస్తి వివరాలు, ఏవైనా ఉంటే **బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇంటర్నేషినల్ బిజినెస్ శాఖ,** నం.45, మూర్ వీధి, 4వ అంతస్తు, చెన్నై-600 001 నుండి పొందగలరు. (సంప్రదించాల్సిన వ్యక్తి : **శ్రీ.వివేక్ రమేష్ కుల్కర్నీ, బ్యాంక్ ఆఫ్ బరోడ యొక్క చీఫ్ మేనేజర్ (సెల్ నం.: 9620429007)** ఇ మెయిల్ : **madove@bankofbaroda.com** మరియు **శ్రీ.వినోద్ కుమార్, డిప్యూ.మేనేజర్ ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ (సెల్ నం.9940656723)** సంప్రదించవచ్చు.

(రమేష్ మన్నార్)
రికవరీ ఆఫీసర్

Home First Finance Company India Limited,

CIN:L65990MH2010PLC240703,
Website: homefirstindia.com
Phone No.: 18003008425
Email ID: loanfirst@homefirstindia.com

స్వాధీనతా నోటీసు

రెఫ్ : సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 యొక్క సబ్ రూల్ (1) కింద స్వాధీనతా నోటీసు.

ఏదైతే, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువసంతకందారుడు, క్రింద ఇవ్వబడిన దాని సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసుకు అనుగుణంగా, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క యాక్ట్ నం.54) కింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) కింద అతని అందించబడిన అధికారాలను ఉపయోగిస్తూ సంబంధిత నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోపట మిగిలిన బకాయిలు చెల్లించమని పేరు క్రింద మిమ్మల్ని/ రుణగ్రహీతలను కోరడమైనది.

మీరు/రుణగ్రహీతలు, ఏది ఏమైనా నిర్ణీత సమయంలోపట మిగిలిన బకాయిలు చెల్లించుటలో విఫలం చెందినారు, కావునా **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారు అధ్యాయనం చేసి మరియు ఆక్కడ క్రింద రూల్స్‌తో చదువుతూ SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) నిబంధనల క్రింద నిర్ణయించే హక్కులు కలిగి ఉండి, ఇక్కడ దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ అస్సెట్స్ స్వాధీనం చేసుకోవడమైనది:

క్ర. సం.	ఖాతా, రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారుల పేరు	తనఖా ఆస్తి వివరణ	యు/ఎస్ 13(2) డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు తేది నాటికి మొత్తం బకాయిలు (రూ.లో)	స్వాధీనతా తేది
1.	రాయపుడి ప్రమీళ, రాయపుడి మధుబాబు	హౌ.నం.145/2ఎ, డో.నం.4-60, గుంటూరు సబ్ డివిజన్, తాడికొండ మండలం, ఎల్ఎఎమ్ జిపి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, 522034.	03-11-2023	13,24,210	09-01-2024

రుణగ్రహీత మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత/హామీదారుడు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద అతను అధికారాలు అధ్యాయనం చేస్తూ ఇక్కడ వివరించిన ఆస్థిని దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు.

ప్రత్యేకంగా రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా పైన సూచించిన ఆస్తులు/సెక్యూర్డ్ అస్సెట్స్ ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారు పూర్తి మొత్తం చెల్లింపు వరకు తదుపరి వడ్డీతో ఆస్తులు/సెక్యూర్డ్ అస్సెట్స్ ఎదురుగా పైన పేర్కొన్న మొత్తం **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** చార్జ్‌కు లోబడి ఉండవలెను. సెక్యూర్డ్ అస్సెట్స్ విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలు ఆహ్వానించడమైనదని రుణగ్రహీతలు శ్రద్ధ వహించవలెను.

ప్రదేశం: గుంటూరు
తేది: 13.01.2024

సం/- ఆధీకృత అధికారి,
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref. B1/06/2024 ది.03-01-2024

ఫారం-సి

ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు
(10ఎ మినహాయింపు ఇచ్చినపుడు చట్టంలోని 11వ విభాగం క్రింద)
(6/12 నియమం చూడండి)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా **పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు** గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న కూనవరం మండలం, కొండరాజుపేట గ్రామంలోని గిరిజన రైతులకు చెందిన భూమి పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం నిమిత్తం కూనవరం మండలం, కొండరాజుపేట గ్రామము నందు **ఎ. 3.32 సెంట్లు** భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

షెడ్యూలు

మండలం: కూనవరం — గ్రామం: కొండరాజుపేట

వ. నెం.	సర్వే సబ్ డివిజన్ నెం.	పూర్తి విస్తీర్ణం ఎకరాలు	భూ సేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు	భూ స్వభావం	యజమాని/ పట్టాదారుని పేరు లేదా అనుభవదారుని పేరు	దిక్కులు వివరములు ఉ	ద	తూ	ప	భూమిపైఉన్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు
1	4/4	0.50	0.50	మెరక	వెబ్‌ల్యాండ్ అడంగలు: జోడె మల్లయ్య తండ్రి సుబ్బయ్య ఆశక్తిగలవారు సోడె కృష్ణ తండ్రి సీతయ్య	సర్వే నెం.3	సర్వే నెం. 4/5	సర్వే నెం.6	సర్వే నెం.2	..
2	23/2	1.52	1.52	మెరక	వెబ్‌ల్యాండ్ అడంగలు: మొట్టం సీతయ్య తండ్రి బ్రహ్మయ్య ఆశక్తిగలవారు పీసం ముత్తమ్మ భర్త ధర్మయ్య (0.51) ఇరకం లాలమ్మ భర్త ముత్తయ్య (0.50) పీసం శాంతమ్మ భర్త నారాయణ (0.50)	సర్వే నెం. 20	సర్వే నెం. 22	సర్వే నెం. 23/4	సర్వే నెం.19	తాడి-4
3	26/9	0.53	0.53	మెరక	వెబ్‌ల్యాండ్ అడంగలు పట్టాదారు: సోడె చినరామయ్య తండ్రి తమ్మయ్య అనుభవదారు: సోడె రాంబాబు తండ్రి చిన రామయ్య ఆశక్తిగలవారు మచ్చా వెంకటరమణ భర్త రాంబాబు	సర్వే నెం.2 6/4	సర్వే నెం. 26/5	సర్వే నెం. కూనవరం గ్రామము	సర్వే నెం. 26/3	..
4	34/6	0.77	0.77	మెరక	వెబ్‌ల్యాండ్ అడంగలు: సోడె తమ్మయ్య తండ్రి మల్లయ్య ఆశక్తిగలవారు పీసం ముత్తమ్మ భర్త ధర్మయ్య (0.26) ఇరకం లాలమ్మ భర్త ముత్తయ్య (0.26) పీసం శాంతమ్మ భర్త నారాయణ (0.25)	సర్వే నెం.3 4/5	సర్వే నెం.3 5	సర్వే నెం.33	సర్వే నెం.34/5	..
	మొత్తం	3.32	3.32							

పని గంటల సమయంలో ఏదేని పని రోజున పని గంటలలో (సమయంలో) స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లానును పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కూనవరం యూనిట్-2, చింతూరు వారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావాదేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు. భూ సేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15 (పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- **ఎస్.సరళవందనం,** స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, 1వ ఫ్లోర్, ప్లాట్ నెం.50, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.
ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన, రుణదాతకు మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే ''ఎక్కడ ఉన్నది అక్కడే'' ''ఉన్నది ఉన్నట్లే'' మరియు ''యదాతథం'' ప్రాతిపదికపై **05.02.2024** తేదీన విక్రయించబడునని దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు / హామీదారులు / సహపూచీదారుల నుండి బకాయిపడిన మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రస్తుడు(లు) మరియు గ్యారంటీదారుడు(లు)లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచి (ఫోన్: 99852 02444)

వ.నెం.1: ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారుల యొక్క పేర్లు & చిరునామా, సింబాలిక్ స్వాధీనత యొక్క తేదీ మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు: ఋణగ్రహీతలు/హామీదారులు/సహపూచీదారులు: మెస్సర్స్ శ్రీ సాయి ఫణీంద్ర వాణిజ్య తరఫున యజమాని: శ్రీ ఫణికుమార్ దివ్వెల, చిరునామా: నెం. 68/5, ఏటుకూరు బైపాస్ రోడ్డు, గుంటూరు-522003. 2) శ్రీ ఫణికుమార్ దివ్వెల, తండ్రి: కోటేశ్వరరావు దివ్వెల, చిరునామా: నెం.68/5, ఏటుకూరు బైపాస్ రోడ్డు, గుంటూరు-522003. 3) శ్రీ వెంకటేశ్వరరావు కుప్పం, తండ్రి: శ్రీ కుప్పం వీర్రాజు, ఫ్లాట్ నెం.201, హ్యాపీ హోమ్స్ అపార్ట్‌మెంట్స్, మోతినగర్, హైదరాబాద్. 4) శ్రీమతి మోహిణిదేవి దివ్వెల, తండ్రి: శ్రీ కోటేశ్వరరావు దివ్వెల, 5) శ్రీ కోటేశ్వరరావు దివ్వెల, తండ్రి: శ్రీ డి.వెంకటేశ్వర్లు, ఇరువురు వ.నెం.(4)&(5) చిరునామా: డి.నెం. 19-15-59, ఐపిడి కాలనీ, 2వ లైను, సంగడిగుంట, గుంటూరు-522003. 6) శ్రీ వెంకటనాగ చందు దివ్వెల, తండ్రి: శ్రీ ఫణికుమార్ దివ్వెల, డి.నెం. 19-15-59/ఎ, ఐపిడి కాలనీ, 2వ లైను, సంగడిగుంట, గుంటూరు-522003. 7) శ్రీమతి కుప్పం ధాన్యవతి, భర్త: శ్రీ కె.వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం.201, హ్యాపీహోమ్స్ అపార్ట్‌మెంట్స్, మోతీనగర్, హైదరాబాద్. నిర్మాణాత్మక స్వాధీనత తేది: 21.06.2023. బకాయి మొత్తం: i) PSOD A/c No. 2557000700086701 క్రింద రూ.1,02,04,161/- (అక్షరాల ఒక కోటి రెండు లక్షల నాలుగు వేల నూట అరవై ఒకటి రూపాయలు మాత్రమే) + 01.12.2023 నుండి వడ్డీ మరియు ఖర్చులు మొ॥ వాటితో సహా ii) PSTL A/c.No.2557001801151401 క్రింద రూ.34,63,568.65/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల అరవై మూడు వేల ఐదు వందల అరవై ఎనిమిది రూపాయలు మరియు అరవై ఐదు పైసలు మాత్రమే) + 01.12.2023 నుండి [illegible]

[illegible]

రిజర్వుడ్ ధర: రూ.44,00,000/- [illegible]
చెల్లించవలసిన బయానా: రూ.4,40,000/- [illegible]

[illegible]

రిజర్వుడ్ ధర: రూ.25,00,000/- [illegible]
చెల్లించవలసిన బయానా: రూ.2,50,000/- [illegible]

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ - భవానీపురం బ్రాంచి (ఫోన్: 0866-2411488(G) / 9581116617 (BM))

[illegible]

రిజర్వుడ్ ధర: రూ.1,41,40,000/- [illegible]
చెల్లించవలసిన బయానా: రూ.14,14,000/- [illegible]

[illegible]

రిజర్వుడ్ ధర: రూ.34,00,000/- [illegible]
చెల్లించవలసిన బయానా: రూ.3,40,000/- [illegible]

[illegible] www.karnatakabank.com [illegible] www.auctionbazaar.com [illegible] M/s.ARCA Emart Pvt. Ltd. [illegible] Email-ID:- contact@auctionbazaar.com, support@auctionbazaar.com [illegible]

తేది: 08.01.2024, ప్రదేశం: హైదరాబాద్ — సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref. B1/07/2024 — ఫారం-సి — **ది.04-01-2024**

ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు
(6/12 నియమం చూడండి)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా **పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు భూమి స్థలసేకరణ నిమిత్తం చింతూరు మండలం, మల్లెతోట గ్రామము** నందు ఏ. 69.99 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

షెడ్యూలు

మండలం:		చింతూరు				గ్రామం:			మల్లెతోట	
క్రమ సంఖ్య	సర్వే నెంబర్	భూ స్వభావము	భూసేకరణ కొరకు సేకరించు విస్తీర్ణం (ఎకరాలలో)	పట్టాదారు పేరు మరియు చిరునామా	ఆసక్తిగల రైతు పేరు & చిరునామా	దిక్కులు వివరములు				భూమిపై వున్న భవనములు లేదా చెట్లు లేదా ఇతరములు
						ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	
1	4/5A	మెట్ట	0.50	ధర్మాల రాంబాబు తండ్రి చిన ముత్తయ్య	ధర్మల కాంతమ్మ భర్త రాంబాబు	.4/5	4/1,4/2	5	3,51	తాడి-4
2	4/5C	మెట్ట	0.17	ధర్మాల బూబమ్మ తండ్రి ఎర్ర ముత్తయ్య	ధర్మల సత్యనారాయణ ఎర్రముత్తయ్య	.4/5	4/1,4/2	5	3,51	తాడి-1
3	4/5D	మెట్ట	0.15	ధర్మాల శ్రీరాములు తండ్రి పిచ్చయ్య	ధర్మల శ్రీరాములు తండ్రి పిచ్చయ్య	.4/5	4/1,4/2	5	3,51	తాడి-1
4	4/5 E	మెట్ట	0.15	ధర్మాల సీతమ్మ భర్త రాముడు	ధర్మల పెద్ద పొద్దయ్య తండ్రి రాముడు	.4/5	4/1,4/2	5	3,51	0
5	4/5 F	మెట్ట	0.18	ధర్మాల అదేమ్మ భర్త పాపయ్య	ధర్మల అదేమ్మ భర్త పాపయ్య	.4/5	4/1,4/2	5	3,51	0
6	5/з B	మెట్ట	0.20	ధర్మాల సీతమ్మ భర్త రాముడు	ధర్మల పెద్ద పొద్దయ్య తండ్రి రాముడు	7	.5/1	6,7	5/2,5/4	0
7	5/3C	మెట్ట	0.23	ధర్మాల బూబమ్మ తండ్రి ఎర్ర ముత్తయ్య	ధర్మల సత్యనారాయణ ఎర్రముత్తయ్య	7	.5/1	6,7	5/2,5/4	0
8	5/3 D	మెట్ట	0.25	ధర్మాల సీతమ్మ భర్త గంగయ్య	ధర్మల సీతమ్మ భర్త గంగయ్య	7	.5/1	6,7	5/2,5/4	0
9	5/3F	మెట్ట	0.95	ధర్మాల రాంబాబు తండ్రి చిన ముత్తయ్య	ధర్మల కాంతమ్మ భర్త రాంబాబు	7	.5/1	6,7	5/2,5/4	0
10	5/3G	మెట్ట	0.37	ధర్మాల సీతమ్మ భర్త రాముడు	ధర్మల పెద్ద పొద్దయ్య తండ్రి రాముడు	7	.5/1	6,7	5/2,5/4	తాడి-3
11	7/1	మెట్ట	1.05	ధర్మాల బూబమ్మ భర్త చిన ముత్తయ్య	ధర్మల సత్యనారాయణ ఎర్రముత్తయ్య	.7/2	.7/2,5	.7/2	.7/5	0
12	9/1	మెట్ట	0.70	ధర్మాల వెంకమ్మ భర్త చిన ముత్తయ్య	ధర్మల సత్యనారాయణ ఎర్రముత్తయ్య	.9/2	8	.9/2	.9/2	0
13	17/8	మెట్ట	0.60	ధర్మాల బూబమ్మ భర్త ఎర్ర ముత్తయ్య	ధర్మల సత్యనారాయణ ఎర్రముత్తయ్య	.17/9,19	10	.17/7,17/6	18	0
14	18/8	మెట్ట	2.25	ధర్మాల బూబమ్మ భర్త ఎర్ర ముత్తయ్య	ధర్మల సత్యనారాయణ ఎర్రముత్తయ్య	18/7,18/9, 18/10	.18/8	.18/1,18/5	45	మామిడి-3 తాడి-24
15	33/1	బంజరు	1.00	ధర్మాల బూబమ్మ భర్త ఎర్ర ముత్తయ్య	ధర్మల సత్యనారాయణ ఎర్రముత్తయ్య	.33/5	39	35	.33/2,33/4	చింత-4
16	38/5A	బంజరు	0.10	ధర్మాల బూబామ్మ భర్త ఎర్ర ముత్తయ్య	ధర్మల సత్యనారాయణ ఎర్రముత్తయ్య	35,39	.38/3	.19,37	38/4,39	0
17	38/5B	బంజరు	0.10	ధర్మాల శ్రీరాములు తండ్రి పిచ్చయ్య	ధర్మల శ్రీరాములు తండ్రి పిచ్చయ్య	35,39	.38/3	.19,37	38/4,39	0
18	38/5C	బంజరు	0.05	ధర్మాల బూబమ్మ భర్త ఎర్ర ముత్తయ్య	ధర్మల సత్యనారాయణ ఎర్రముత్తయ్య	35,39	.38/3	.19,37	38/4,39	0
19	38/5E	బంజరు	0.05	ధర్మాల సీతమ్మ భర్త గంగయ్య	ధర్మల సీతమ్మ భర్త గంగయ్య	35,39	.38/3	.19,37	38/4,39	0
20	38/5F	బంజరు	0.05	ధర్మాల శ్రీరాములు తండ్రి పిచ్చయ్య	ధర్మల శ్రీరాములు తండ్రి పిచ్చయ్య	35,39	.38/3	.19,37	38/4,39	0
21	38/5G	బంజరు	0.05	ధర్మాల ఆదేమ్మ భర్త పాపయ్య	ధర్మల అదేమ్మ భర్త పాపయ్య	35,39	.38/3	.19,37	38/4,39	0
22	38/5H	బంజరు	0.12	ధర్మాల ఆదేమ్మ భర్త పాపయ్య	ధర్మల అదేమ్మ భర్త పాపయ్య	35,39	.38/3	.19,37	38/4,39	0
23	38/5J	బంజరు	0.10	ధర్మాల సీతమ్మ భర్త రాముడు	ధర్మల పెద్ద పొద్దయ్య తండ్రి రాముడు	35,39	.38/3	.19,37	38/4,39	0
24	38/5K	బంజరు	0.40	ధర్మాల రాంబాబు తండ్రి చిన ముత్తయ్య	ధర్మల కాంతమ్మ భర్త రాంబాబు	35,39	.38/3	.19,37	38/4,39	0
25	41/3A	బంజరు	0.27	ధర్మలా శ్రీరాములు తండ్రి పిచ్చయ్య	ధర్మల శ్రీరాములు తండ్రి పిచ్చయ్య	39	.41/1	.41/2	.41/4	తాడి-11
26	41/3B	బంజరు	0.20	ధర్మలా సీతమ్మ భర్త రాముడు	ధర్మల పెద్ద పొద్దయ్య తండ్రి రాముడు	39	.41/1	.41/2	.41/4	తాడి-11
27	41/3C	బంజరు	0.20	ధర్మలా సీతమ్మ భర్త గంగయ్య	ధర్మల సీతమ్మ భర్త గంగయ్య	39	.41/1	.41/2	.41/4	తాడి-11
28	41/3D	బంజరు	0.23	ధర్మలా ఆదేమ్మ భర్త పాపయ్య	ధర్మల అదేమ్మ భర్త పాపయ్య	39	.41/1	.41/2	.41/4	తాడి-12
29	41/3E	బంజరు	0.25	ధర్మలా బూబమ్మ భర్త ఎర్ర ముత్తయ్య	ధర్మల సత్యనారాయణ ఎర్రముత్తయ్య	39	.41/1	.41/2	.41/4	తాడి-12
30	41/3F	బంజరు	0.65	ధర్మలా రాంబాబు తండ్రి చిన ముత్తయ్య	ధర్మల కాంతమ్మ భర్త రాంబాబు	39	.41/1	.41/2	.41/4	తాడి-11
31	47/2	బంజరు	0.60	మడకం లచ్చమ్మ భర్త బాలయ్య	మడకం లక్ష్మయ్య తండ్రి బాలయ్య	56	55	.47/5	.47/3	0
32	48/11 A	మెట్ట	0.78	ధర్మలా రాంబాబు తండ్రి చిన ముత్తయ్య	ధర్మల కాంతమ్మ భర్త రాంబాబు	46	.48/9	48/5,48/4,48/3, 48/10	47	తాడి-10
33	48/11B	మెట్ట	0.28	ధర్మలా శ్రీరాములు తండ్రి పిచ్చయ్య	ధర్మల శ్రీరాములు తండ్రి పిచ్చయ్య	46	.48/9	48/5,48/4,48/3, 48/10	47	తాడి-10
34	48/11 C	మెట్ట	0.25	ధర్మలా సీతమ్మ భర్త గంగయ్య	ధర్మల సీతమ్మ భర్త గంగయ్య	46	.48/9	48/5,48/4,48/3,48/10	47	తాడి-10
35	48/11 D	మెట్ట	0.27	ధర్మలా సీతమ్మ భర్త రాముడు	ధర్మల పెద్ద పొద్దయ్య తండ్రి రాముడు	46	.48/9	48/5,48/4,48/3,48/10	47	తాడి-10
36	48/11E	మెట్ట	0.30	ధర్మలా ఆదేమ్మ భర్త పాపయ్య	ధర్మల అదేమ్మ భర్త పాపయ్య	46	.48/9	.48/5,48/4,48/3,48/10	47	తాడి-10
37	48/11F	మెట్ట	0.15	ధర్మలా బూబామ్మ భర్త ఎర్ర ముత్తయ్య	ధర్మల సత్యనారాయణ ఎర్రముత్తయ్య	46	.48/9	48/5,48/4,48/3,48/10	47	తాడి-11 చింత-1
38	48/11G	మెట్ట	0.82	ధర్మలా రాంబాబు తండ్రి చిన ముత్తయ్య	ధర్మల కాంతమ్మ భర్త రాంబాబు	46	.48/9	48/5,48/4,48/3,48/10	47	తాడి-10
39	51/4B	మెట్ట	0.15	ధర్మలా బూబామ్మ భర్త ఎర్ర ముత్తయ్య	ధర్మల సత్యనారాయణ ఎర్రముత్తయ్య	.51/2,51/5	1	.51/3	52	తాడి-5
40	51/4C	మెట్ట	0.15	ధర్మలా శ్రీరాములు తండ్రి పిచ్చయ్య	ధర్మల శ్రీరాములు తండ్రి పిచ్చయ్య	.51/2,51/5	1	.51/3	52	0
41	51/4D	మెట్ట	0.15	ధర్మలా సీతమ్మ భర్త రాముడు	ధర్మల పెద్ద పొద్దయ్య తండ్రి రాముడు	.51/2,51/5	1	.51/3	52	0
42	51/4E	మెట్ట	0.15	ధర్మలా సీతమ్మ భర్త గంగయ్య	ధర్మల సీతమ్మ భర్త గంగయ్య	.51/2,51/5	1	.51/3	52	0
43	51/4F	మెట్ట	0.28	ధర్మలా రాంబాబు తండ్రి చిన ముత్తయ్య	ధర్మల కాంతమ్మ భర్త రాంబాబు	.51/2,51/5	1	.51/3	52	తాడి-6
44	54/5A	మెట్ట	0.08	ధర్మలా సీతమ్మ భర్త గంగయ్య	ధర్మల సీతమ్మ భర్త గంగయ్య	.54/6	53	.54/4	55	0
45	54/5B	మెట్ట	0.07	ధర్మలా శ్రీరాములు తండ్రి పిచ్చయ్య	ధర్మల శ్రీరాములు తండ్రి పిచ్చయ్య	.54/6	53	.54/4	55	0
46	54/5D	మెట్ట	0.08	ధర్మలా బూబామ్మ భర్త ఎర్ర ముత్తయ్య	ధర్మల సత్యనారాయణ ఎర్రముత్తయ్య	.54/6	53	.54/4	55	0
47	54/5E	మెట్ట	0.10	ధర్మలా ఆదేమ్మ భర్త పాపయ్య	ధర్మల అదేమ్మ భర్త పాపయ్య	.54/6	53	.54/4	55	0
48	54/5F	మెట్ట	0.25	ధర్మలా రాంబాబు తండ్రి చిన ముత్తయ్య	ధర్మల కాంతమ్మ భర్త రాంబాబు	.54/6	53	.54/4	55	0
49	54/5G	మెట్ట	0.50	ధర్మలా రాంబాబు తండ్రి చిన ముత్తయ్య	ధర్మల కాంతమ్మ భర్త రాంబాబు	.54/6	53	.54/4	55	0
50	54/5H	మెట్ట	0.17	ధర్మలా బూబామ్మ భర్త ఎర్ర ముత్తయ్య	ధర్మల సత్యనారాయణ ఎర్రముత్తయ్య	.54/6	53	.54/4	55	0
51	54/5I	మెట్ట	0.18	ధర్మలా సీతమ్మ భర్త గంగయ్య	ధర్మల సీతమ్మ భర్త గంగయ్య	.54/6	53	.54/4	55	0
52	54/5J	మెట్ట	0.20	ధర్మలా శ్రీరాములు తండ్రి పిచ్చయ్య	ధర్మల శ్రీరాములు తండ్రి పిచ్చయ్య	.54/6	53	.54/4	55	0
53	54/5K	మెట్ట	0.15	ధర్మలా సీతమ్మ భర్త రాముడు	ధర్మల పెద్ద పొద్దయ్య తండ్రి రాముడు	.54/6	53	.54/4	55	0
54	54/5M	మెట్ట	1.07	ధర్మలా బూబామ్మ భర్త ఎర్ర ముత్తయ్య	ధర్మల సత్యనారాయణ ఎర్రముత్తయ్య	.54/6	53	.54/4	55	0
55	56/2	బంజరు	1.95	మడకం లచమ్మ భర్త బాలయ్య	మడకం లక్ష్మయ్య తండ్రి బాలయ్య	56/3	57	.56/1	60	0
56	56/4	బంజరు	0.73	మడకం లచ్చయ్య తండ్రి ముత్తయ్య	మడకం బొజ్జి తండ్రి రామయ్య మడకం శ్రీను తండ్రి రామయ్య	63	56/1	44	56/5	తాడి-7
57	62	బంజరు	9.43	వెట్టి లక్ష్మమ్మ భర్త లక్ష్మయ్య	వెట్టి లక్ష్మమ్మ భర్త లక్ష్మయ్య మడకం భద్రయ్య	63,64	60,56	63	61	0
58	65/2	బంజరు	5.55	ధర్మలా రాములమ్మ భర్త పెద బొజ్జి	ధర్మాల రాములమ్మ భర్త పెద్ద బొజ్జి	67,66	63	43,42,44	64,Village no. 37 Choppalli	0
59	65/3	బంజరు	4.42	కూర బుల్లమ్మ భర్త కన్నయ్య	కూర వీరయ్య తండ్రి కన్నయ్య కూర తమ్మయ్య తండ్రి రాజులు	67,66	63	43,42,44	64,Village no. 37 Choppalli	0
60	65/4	బంజరు	5.00	ధర్మాల సత్తిబాబు తండ్రి లక్ష్మయ్య	ధర్మాల సత్తిబాబు తండ్రి లక్ష్మయ్య	67,66	63	43,42,44	64,Village no. 37 Choppalli	వెదురు పొదలు-15
61	65/5	బంజరు	4.18	ధర్మల లాలమ్మ భర్త రాముడు	ధర్మాల రామయ్య తండ్రి అప్పన్న	67,66	63	43,42,44	64,Village no. 37 Choppalli	వెదురు మొక్కలు-11
62	65/6	బంజరు	8.63	ధర్మాల వెంకమ్మ భర్త సత్యనారాయణ	కూర శేషయ్య తండ్రి నాగయ్య కూర రాజయ్య తండ్రి నాగయ్య కూర సంకురయ్య తండ్రి నాగయ్య కూర లక్ష్మయ్య తండ్రి నాగయ్య కూర పొద్దయ్య తండ్రి ముత్తయ్య	67,66	63	43,42,44	64,Village no. 37Choppalli	తాడి-50
63	65/7	బంజరు	2.42	కాక రాజమ్మ భర్త చిన నాగయ్య	కాకి లక్ష్మి భర్త సుబ్బ రావు కాక వెంకయ్య తండ్రి నాగయ్య కాక లక్ష్మయ్య తండ్రి నాగయ్య మీడియం రాజయ్య తండ్రి చంద్రయ్య మీడియం రెడ్డి తండ్రి చంద్రయ్య మీడియం బొజ్జి తండ్రి చంద్రయ్య గొర్రె సుబ్బ రావు తండ్రి వీరయ్య గొర్రె మల్లయ్య తండ్రి ముత్తయ్య గొర్రె రాజయ్య తండ్రి ముత్తయ్య గొర్రె సుధాకర్ తండ్రి రామయ్య గొర్రె లక్ష్మయ్య తండ్రి ముత్తయ్య గొర్రె రాంబాబు తండ్రి ముత్తయ్య	67,66	63	43,42,44	64,Village no. 37 Choppalli	0
64	82/2B	బంజరు	2.63	వెట్టి లక్ష్మయ్య భర్త లక్ష్మయ్య	వెట్టి భద్రయ్య తండ్రి లక్ష్మయ్య	82/1,85	83,74	84,85	81,83	తాడి-10
65	102/4	మెట్ట	2.55	వంజం అచ్చమ్మ భర్త రంగయ్య	వంజం తమ్మయ్య తండ్రి మల్లయ్య వంజం రమేష్ తండ్రి సీతారామయ్య	102/5,7	102/1,2	101	102/3	తాడి-20 మామిడి-1
66	104/2	బంజరు	3.75	కాక బజారి తండ్రి ముత్తయ్య	భూస్థితి చెరువు :కాక రంగయ్య తండ్రి కన్నయ్య కాక సుబ్బయ్య తండ్రి ముత్తయ్య కాక సీతయ్య తండ్రి సుబ్బయ్య	104/3	103	104/1	106	0
		మొత్తం	69.99							

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావాదేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

భూ సేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15 (పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- **ఎస్.సరళవందనం,** స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఎన్నికల వల

- ప్రత్యర్థులపై దర్యాప్తు ఏజెన్సీలను ఉసిగొల్పుతున్న కేంద్రం
- సార్వత్రికానికి మోడీ బృందం పాలి'ట్రిక్స్'

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దర్యాప్తు సంస్థల దాడులు మరోసారి తెరపైకి రాబోతున్నాయని కేంద్రంలోని బీజేపీ సర్కార్ సంకేతాలిస్తోంది. నెహ్రూ-గాంధీ, లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబాలను, పలువురు ప్రతిపక్ష నేతలను వెంటాడి వేధిస్తున్నారు. వారిలో కొందరికి జైలు జీవితం తప్పదని లీకులు ఇస్తునారు. జార్ఖండ్, ఢిల్లీ ముఖ్యమంత్రులు హేమంత్ సొరెన్, అరవింద్ కేజ్రీవాల్‌పై కూడా ఏజెన్సీల ఉచ్చు వేగంగా బిగుసుకుంటోంది. దర్యాప్తు సంస్థల డేగకన్ను పడిన నేతల్లో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ కూడా ఉన్నారు.

లాలూ కుటుంబంపై...

ఉద్యోగానికి బదులుగా భూమి కేసులో లాలూతో పాటు ఆయన కుమారుడు తేజస్వి యాదవ్, భార్య రబ్రీదేవిపై సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది. తండ్రీ కొడుకులకు ఈడీ తాజాగా సమన్లు సైతం జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి లాలూ ప్రసాద్ కుటుంబానికి చెందిన రూ.6 కోట్ల విలువైన ఆస్తులను ఇటీవలే జప్తు చేసింది. ఈ కేసులో సీబీఐ కూడా త్వరలోనే మరో ఛార్జిషీటు దాఖలు చేస్తుందని సమాచారం. ఐఆర్‌సీటీసీ ఉదంతంలో కూడా లాలూ కుటుంబంపై కేసు బనాయించారు. అయితే న్యాయమూర్తి బదిలీ కావడంతో విచారణ ఇంకా ప్రారంభం కాలేదు. ఈ కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలపై గత మార్చిలో లాలూ కుటుంబ సభ్యుల నివాసాలపై ఈడీ దాడులు చేసింది. 2017 జూలైలో ఐఆర్‌సీటీసీ హోటళ్ల టెండర్ నిబంధనలను మార్చారంటూ లాలూ కుటుంబంపై సీబీఐ కేసు నమోదు చేసింది.

ఇబ్బందుల్లో గాంధీ కుటుంబం

కాంగ్రెస్ యాజమాన్యంలోని యంగ్ ఇండియా లిమిటెడ్ నడిపిన నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో మనీ లాండరింగ్ జరిగిందన్న ఆరోపణలపై విచారణ జరుపుతున్న ఈడీ, రూ.751.9 కోట్ల ఆస్తులను తాత్కాలికంగా అటాచ్ చేసింది. కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీని గత జూన్, జులై నెలల్లో మూడుసార్లు దాదాపు 12 గంటల పాటు విచారించింది. అంతకుముందే రాహుల్ గాంధీని కూడా జూలైలో ఐదు సందర్భాలలో 50 గంటలకు పైగా ప్రశ్నించింది. ఈ కేసులో బీజేపీ నేత సుబ్రహ్మణ్యస్వామి ఫిర్యాదు మేరకు 2013లో ఆదాయ పన్ను శాఖ విచారణ ప్రారంభించింది. బికనీర్ భూముల కొనుగోలు కేసులో సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రాపై విచారణ కొనసాగుతోంది. వాద్రా, అతని తల్లిని దర్యాప్తు సంస్థ 2019లో ప్రశ్నించింది. తాజాగా ప్రియాంక గాంధీపై కూడా ఈడీ కేసు నమోదు చేసింది.



మనీష్ సిసోడియా | ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ | లాలూ ప్రసాద్ యాదవ్

కేజ్రీవాల్ జైలుకు వెళతారా?

ఎక్సైజ్ పాలసీ కేసులో ఆప్‌కు చెందిన ఇద్దరు సీనియర్ నేతలు... ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ ఇప్పటికే జైలులో ఉన్నారు. తాజాగా ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కూడా ఈడీ మూడుసార్లు సమన్లు జారీ చేసింది. అయితే ఆయన విచారణకు హాజరయ్యేందుకు నిరాకరించారు. తనకు ఇచ్చిన సమన్లు రాజకీయ ప్రేరేపితం, చట్టవిరుద్ధం అని విమర్శించారు. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)ని కూడా ఈ కేసులో ఇరికించాలని దర్యాప్తు సంస్థలు భావిస్తే ఆ పార్టీ నేతలకు మరంత ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ఈ కేసులో ఆప్‌ని కూడా నిందితుడిగా చేర్చాలని దర్యాప్తు సంస్థలు యోచిస్తున్నాయని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలిపారు. మనీ లాండరింగ్ కేసుకు సంబంధించి ఈడీ దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను స్థానిక కోర్టు పరిగణనలోకి తీసుకుంది.

వీరిపై కూడా...

బీఆర్‌ఎస్ నేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు కుమార్తె కవితను ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఈడీ ఇప్పటికే మూడుసార్లు ప్రశ్నించింది. కాగా ఉపాధ్యాయుల నియామక కుంభకోణం, బొగ్గు అక్రమ రవాణా కేసులలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీ, ఆయన భార్య రుజీనా బెనర్జీలను ఈడీ ప్రశ్నించింది. ఇక లోక్‌సభ నుండి ఇటీవలే సస్పెన్షన్‌కు గురైన టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రాపై సీబీఐ దర్యాప్తు జరుపుతోంది. ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్‌ను మహదేవ్ బెట్టింగ్ యాప్ కేసు వెంటాడుతోంది. బఘేల్ సీఎంగా ఉన్న సమయంలో గత సెప్టెంబరులో ఆయన రాజకీయ సలహాదారు వినోద్ వర్మ కుటుంబ సభ్యులను ఈడీ విచారించింది. ఇక అక్రమ మైనింగ్ కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలకు సంబంధించి జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌పై కూడా కేసు నమోదైంది. అక్రమ ఆస్తుల కేసులో జార్ఖండ్‌కు చెందిన కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ ధీరజ్ సాహుకు శిక్ష పడే అవకాశాలు కన్పిస్తున్నాయి. జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌లో అక్రమాలకు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణలపై రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా విచారణను ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో అబ్దుల్లా ఆస్తులను అటాచ్ చేశారు.

పంజరంలో చిలుకలు

పంజరంలో చిలుకలుగా మారిన దర్యాప్తు సంస్థలను మోడీ ప్రభుత్వం రాజకీయ అవసరాలకు వాడుకుంటోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఓ వైపు తమ నేతలంతా మిస్టర్ క్లీన్‌లే అన్నట్టు ఫోజులిస్తూ మరోవైపు ప్రత్యర్థి పార్టీల నాయకులను లక్ష్యంగా చేసుకొని వారిని వివిధ కేసుల్లో ఇరికించి వేధించాలని మోడీ బృందం భావిస్తోంది. అయితే బీజేపీ మత రాజకీయాలు, రాజకీయ ప్రత్యర్థులపై జరుపుతున్న వేధింపులను విజ్ఞులైన ప్రజలు గమనిస్తూనే ఉన్నారని పరిశీలకులు వ్యాఖ్యానించారు.

ఇంగ్లండ్‌తో తొలి రెండు టెస్టులకు టీమిండియా ఎంపిక

ముంబయి: ఇంగ్లండ్‌తో ఈనెల 25 నుంచి స్వదేశంలో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ జరగనుంది. తొలి రెండు టెస్టులకు సంబంధించి బిసిసిఐ శుక్రవారం రాత్రి ఆటగాళ్లను ప్రకటించింది. హైదరాబాద్ వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. రోహిత్ శర్మ జట్టుకు నేతత్వం వహించనున్నాడు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్‌కు తొలిసారి టెస్టు జట్టులో స్థానం దక్కింది. ఈ జట్టులో ఛెతేశ్వర్ పుజారా, అజింక్యా రహానె, ఇషాన్ కిషన్‌కు చోటు దక్కలేదు. భారత జట్టు: రోహిత్ శర్మ(కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా(వైస్ కెప్టెన్) శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్(వికెట్ కీపర్), కేఎస్ భరత్(వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ముకేశ్ కుమార్, అవేశ్ ఖాన్.

ఎంపి రఘురామకు 41ఎ నోటీసు ఇచ్చాకే చర్యలుండాలి : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

నర్సాపురం ఎంపి రఘురామ కృష్ణరాజుకు హైకోర్టులో వెసులుబాటు లభించింది. సంక్రాంతి సందర్భంగా తన నియోజకవర్గ ప్రజలను కలుసు కునేందుకు ఎపి వెళుతున్న తనపై పోలీసులు తప్పుడు కేసులు బనాయించకుండా, అక్రమంగా అరెస్టు చేయకుండా ఉత్తర్వులు ఇవ్వాలని ఆయన దాఖలు చేసిన వ్యాజ్యాన్ని శుక్రవారం జస్టిస్ బిఎస్ భానుమతి విచారణ జరిపారు. పిటిషనర్ రఘురామపై ఏమైనా కేసుల విచారణ చేయాలని పోలీసులు భావిస్తే సుప్రీంకోర్టు అర్నేష్‌కుమార్ కేసులో ఇచ్చిన మార్గదర్శకాలను అమలు చేయాలని ఆదేశించారు. సిఆర్‌పిసిలోని 41ఎ నిబంధనను అమలు చేయాలని తీర్పు చెప్పారు.

'తప్పుడు సమాచారం' ప్రమాదం

- వచ్చే రెండేళ్లలో భారత్‌కు పెను ముప్పు
- 'వరల్డ్ ఎకనామిక్ ఫోరం' నివేదిక హెచ్చరిక

న్యూఢిల్లీ : తప్పుడు సమాచారం విషయంలో భారత్‌ను వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ హెచ్చరించింది. తప్పుడు సమాచారం, ఉద్దేశపూర్వక తప్పుడు సమాచారం వచ్చే పార్లమెంటరీ ఎన్నికలకు ముందు, రాబోయే రెండేండ్లలో భారత్‌కు పెను ప్రమాదమని తన నివేదికలో పేర్కొన్నది. దీనితో పాటు వచ్చే రెండేండ్లలో భారత్‌కు అంటు వ్యాధులు, అక్రమ ఆర్థిక కార్యకలాపాలు, అసమానత, కార్మికుల కొరత ఇతర ప్రధాన ప్రమాదాలు అని సంస్థ తెలిపింది.

విద్యా, వ్యాపారం, ప్రభుత్వంలో 1,500 మంది నిపుణుల సర్వే ఆధారంగా వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 'గ్లోబల్ రిస్క్ రిపోర్ట్'ను రూపొందించింది. రాబోయే రెండు నుంచి పది ఏండ్లలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు ఎదుర్కొనే వివిధ రకాల నష్టాలను ఇది అంచనా వేస్తుంది. ఆర్థిక, పర్యావరణ, భౌగోళిక, సామాజిక, సాంకేతికత అనే ఐదు రకాల నష్టాలను నివేదిక పేర్కొన్నది. 'తప్పుడు సమాచారం' అనేది సాంకేతిక ప్రమాదాలలోని ఉప-వర్గం.

భారత్‌తో సహా రాబోయే రెండేండ్లలో ఎన్నికలు జరగనున్న దేశాల్లో తప్పుడు సమాచారం ప్రభుత్వాల చట్టబద్ధతను తీవ్రంగా అస్థిరపరుస్తుందని నివేదిక పేర్కొన్నది. కృత్రిమ మేధస్సుతో నడిచే తప్పుడు సమాచార ప్రచారాలను గుర్తించడం చాలా కష్టంగా మారిందనీ, మైనారిటీ కమ్యూనిటీల వంటి నిర్దిష్ట సమూహాలను లక్ష్యంగా చేసుకుంటుందని కూడా నివేదిక హెచ్చరించింది. ఇటువంటి కంటెంట్ ఓటర్లను ప్రభావితం చేయగలదనీ, నిరసనలకు ఆజ్యం పోసి హింసకు దారితీస్తుందని వివరించింది. అలాగే, ప్రజాస్వామ్య ప్రక్రియల క్షీణతకు దారితీస్తుందని హెచ్చరించింది.విపరీతమైన వాతావరణ సంఘటనలు చాలా దేశాలు ఎదుర్కొనే పెను ప్రమాదంగా ఉంటాయనీ, దీని తర్వాత భూమి వ్యవస్థలలో క్లిష్టమైన మార్పులు, జీవవైవిధ్య నష్టం, పర్యావరణ వ్యవస్థ పతనం, సహజ వనరుల కొరత ఏర్పడుతుందని పేర్కొన్నది. మోడీ పాలనలో దేశంలో ఇప్పటికే తప్పుడు సమాచారం తీవ్రమైన విషయాన్ని సామాజిక కార్యకర్తలు, విశ్లేషకులు చెప్తున్నారు. ఇది భారత్ వంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఏ మాత్రమూ శ్రేయస్కరం కాదని అంటున్నారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ, వాస్తవాలు, అవాస్తవాల విషయంలో అవగాహనను కలిగి ఉండాలని సూచిస్తున్నారు.

వృద్ధులు, జర్నలిస్టులకు రాయితీలు ఉండవు

- రైల్వే మంత్రి స్పష్టీకరణ

అహ్మదాబాద్: ఇప్పటికే ప్రతి ప్రయాణికుడికీ 55 శాతం రాయితీని రైల్వే శాఖ అందిస్తోందని, ఇక ప్రత్యేక రాయితీలు ఉండవని ఆ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. వృద్ధులకు, జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన రాయితీ పునరుద్ధరణ గురించి మీడియా ప్రతినిధులు అడిగినప్పుడు ఆయన పైవిధంగా స్పందించారు. ప్రతి ప్రయాణికుడూ ఇది వరకే రాయితీని అనుభవిస్తుండగా.. ప్రత్యేకంగా రాయితీ అవసరం లేదన్నట్లు పరోక్షంగా ఆయన బదులిచ్చారు. బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ సహా వివిధ అంశాలపై అహ్మదాబాద్‌లో అశ్వినీ వైష్ణవ్ సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. "ప్రతి ప్రయాణికుడికి రైల్వే శాఖ 55 శాతం రాయితీ అందిస్తోంది. ప్రయాణానికి రూ.100 ఖర్చవుతుంటే రూ.45 మాత్రమే ఛార్జి రూపంలో వసూలు చేస్తోంది. అంటే ప్రతి ప్రయాణికుడికి ఇది వరకే 55 శాతం రాయితీ ఇచ్చినట్లే కదా" అని సమాధానం ఇచ్చారు. కొవిడ్‌కు ముందు వృద్ధులకు, ప్రభుత్వ గుర్తింపు పొందిన జర్నలిస్టులకు రైలు టికెట్ ధరలో 50 శాతం రాయితీ వర్తించేది.ఈ అంశంపై లోక్‌సభ, రాజ్యసభల్లో పలువురు ఎంపీలు ప్రశ్నలు అడిగినప్పుడూ రైల్వే మంత్రి ఇదే తరహాలో సమాధానం ఇచ్చారు. మరోవైపు వృద్ధులకు రాయితీని రద్దు చేయడం ద్వారా 2022-23లో రైల్వే రూ.2,242 కోట్లు ఆర్జించినట్లు ఆర్‌టీఐ దరఖాస్తులో వెల్లడైంది.

కులగణనపై పిటిషన్ విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశ వ్యాప్తంగా జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది. కులగణన, బిసి రిజర్వేషన్ల పెంపుపై విచారణకు రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయాలని 2020లో ఆయన ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పందిస్తూ... బీహార్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే పిటిషన్లను ఈ పిటిషన్లతో వేరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కులగణన సంబంధించి దాఖలైన అన్ని పిటిషన్లపై ఫిబ్రవరి 5న విచారణ చేపడుతామని తెలిపారు.

ఏడేళ్ల తరువాత ఎఎన్-32 యుద్ధవిమాన శకలాల గుర్తింపు

న్యూఢిల్లీ : దాదాపు ఏడేళ్ల కిందట 29 మందితో అదృశ్యమైన భారత వాయు సేన (ఐఎఎఫ్)కు చెందిన ఎఎన్-32 రవాణ యుద్ధవిమాన శకలాలను చెన్నయ్ సమీపంలో బంగాళాఖాతంలో గుర్తించారు. ఈ విషయాన్ని ఐఎఎఫ్ శుక్రవారం వెల్లడించింది. 2016, జులై 22న చెన్నయ్ నుంచి పోర్ట్ బ్లెయిర్‌కు వెళుతున్న ఎఎన్-32 అదృశ్యమయింది. ఈ సమయంలో ఈ విమానంలో ఆరుగురు సిబ్బందితో సహా మొత్తం 29 మంది ఉన్నారు. అప్పటి నుంచి వివిధ విమానాలు, నౌకలు ద్వారా గాలింపు చర్యలు చేపట్టినా ఎఎన్-32 అచూకీని గుర్తించలేకపోయారు. అయితే తాజాగా అటానమస్ అండర్ వాటర్ వెహికల్ (ఎయువి) ద్వారా మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్‌సైన్సెస్ అధ్వర్యంలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (ఎన్ఐఓటి) ఎఎన్ 32 విమానం అచూకీని గుర్తించిందని ఐఎఎఫ్ తెలిపింది. చెన్నయ్ తీరానికి సుమారు 310 కిలోమీటర్లు (140 నాటికల్ మైల్స్) దూరంలో సుమారు 3.5 కిలో మీటర్లు లోతున ఎఎన్-32 శకలాలను గుర్తించినట్లు పేర్కొంది.

బెంగళూరు మహిళా సిఇఒ కేసు

- గోవాలో సీన్ రీక్రియేటింగ్‌కు యత్నం

బెంగళూరు : నాలుగేళ్ల కుమారుడిని హత్య చేసిన కేసులో అరెస్టయిన బెంగళూరుకు చెందిన ఎఐ స్టార్టప్ సిఇఒ సుచనాసేథ్‌ను శుక్రవారం పోలీసులు గోవాకు తీసుకుని వెళ్లారు. అక్కడ సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో సీన్ రిక్రియేటింగ్‌కు ప్రయత్నించారు. అయితే సుచనా సేథ్ నేరాన్ని అంగీకరించడం లేదు. అలాగే కుమారుడి మృతదేహాన్ని సూట్‌కేసులో ఎందుకు దాచిపెట్టారనే ప్రశ్నకు సంతృప్తికరమైన సమాధానం చెప్పడం లేదు. దర్యాప్తు ప్రక్రియకు సుచనా సేథ్ సహకరించడం లేదని పోలీసులు తెలిపారు. ఈ కేసులో చార్జిషీట్ దాఖలు చేసేందుకు పోలీసులకు 90 రోజుల గడువు ఉంది.

అయోధ్య ఆహ్వానం అందలేదు : అఖిలేష్ యాదవ్

లక్నో : అయోధ్యలో ఈ నెల 22న జరగనున్న రామమందిరం వేడుకకు సంబంధించిన ఆహ్వానం వ్యక్తిగతంగానీ, కొరియర్ ద్వారాగానీ తమకు అందలేదని సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ శుక్రవారం స్పష్టం చేశారు. అయితే ఆహ్వానితుల జాబితాలో అఖిలేష్ యాదవ్ పేరున్నట్లు విశ్వ హిందూ పరిషత్ నాయకులు పేర్కొన్నారు. కానీ తనకు ఆహ్వానం పంపలేదని అఖిలేష్ తెలిపారు. 'వారు (బిజెపి, ఆర్ఎస్ఎస్) మమ్మల్ని అవమానిస్తున్నారు. మాకు ఎలాంటి ఆహ్వానం అందలేదు. మేం ఏదైనా కార్యక్రమం నిర్వహిస్తున్నప్పుడు, తెలిసిన వారినే ఆహ్వానిస్తాం. అపరిచితులను ఆహ్వానించం. బహుశా మేము వారికి అపరిచితులమేమో' అని ఆయన అన్నారు. కొరియర్ ద్వారా ఆహ్వానం అందిందనే ప్రశ్నకు 'కొరియర్ ద్వారా పంపితే రుజువులు చూపించాలి' అని ఆయన అన్నారు.

జమ్ముకాశ్మీర్ అసెంబ్లీలో సీరియల్ షూటింగ్

- తీవ్రం ఆగ్రహం వ్యక్తం చేసిన ఒమర్ అబ్దుల్లా

శ్రీనగర్ : ప్రజాప్రతినిధుల చర్చలు, చట్టాల రూపకల్పన జరిగాల్సిన శాసనసభ కేంద్రంలోని బిజెపి వినాశకర చర్యల వల్ల షూటింగ్‌లు చేసుకొనే కమర్షియల్ ప్రాంతంగా మారిపోయింది. జమ్ముకాశ్మీర్ స్వయంప్రతిపత్తిని రద్దు చేసి విభజించిన తర్వాత అక్కడ ప్రజాస్వామ్య విలువలన్నీ కాలరాశారు. శాసనసభలో సభాపతి, సభానాయకుడు, ప్రతిపక్ష నేత కూర్చునే స్థానాల్లోనూ షూటింగ్ చేసుకోవడానికి జమ్ముకాశ్మీర్‌లోని బిజెపి అడ్మినిస్ట్రేటివ్ అనుమతించింది. ఇందుకు సంబంధించిన ఫోటోలు, ట్రెజరీ, ప్రతిపక్ష సభ్యుల స్థానాల్లో ఉన్న నటీనటులు ఫోటోలను మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఒమర్ అబ్దుల్లా సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ప్రజాస్వామ్య దేవాలయంగా పరిగణించే చట్ట సభను బిజెపి షూటింగ్ కేంద్రంగా మార్చి అప్రతిష్టపాల్జేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్‌సికి చెందిన మరోక నాయకులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సయ్యద్ బషీర్ అహ్మద్ వీరి ఈ విషయంపై స్పందిస్తూ 'అసెంబ్లీలో షూటింగ్‌కు అనుమతి ఇవ్వడం గతంలో ఎప్పుడూ జరగలేదు, ఆలోచనకే రాలేదు' అని విమర్శించారు.

మైనారిటీలపై పెరిగిన హింస

- మానవ హక్కులపై ప్రభావం
- జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, విమర్శకులపై దాడులు
- భారత్‌లో బిజెపి విధానాల ఫలితం
- 'హ్యూమన్ రైట్స్ వాచ్' నివేదిక



మణిపూర్‌లో ఆందోళన చేస్తున్న కుకీలు

న్యూఢిల్లీ : గతేడాది దేశంలో బిజెపి ప్రభుత్వ వివక్షాపూరిత పాలన, విభజన విధానాలతో మైనారిటీలపై హింస పెరిగింది. దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టించింది. దీంతో ఇవి ప్రభుత్వ విమర్శకులపై ప్రభావాన్ని చూపాయి. హ్యూమన్ రైట్స్ వాచ్ నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. ఇటీవల విడుదల చేసిన తన ప్రపంచ నివేదికలో ఈ విషయాలను హ్యూమన్ రైట్స్ వాచ్ తన 34వ ఎడిషన్‌లో వెల్లడించింది. ఈ నివేదిక 740 పేజీలను కలిగి ఉన్నది. హ్యూమన్ రైట్స్ వాచ్ 100 కంటే ఎక్కువ దేశాలలో మానవ హక్కుల పద్ధతులను సమీక్షించింది.

ఈ నివేదిక సమాచారం ప్రకారం.. మోడీ ప్రభుత్వం నిరంతర వివక్షాపూరిత పద్ధతుల ద్వారా దేశ ప్రపంచ నాయకత్వ ఆకాంక్షలను బలహీనపరిచింది. అధికార, మానవ హక్కుల దుర్వినియోగానికి సంబంధించి అధికారులను బాధ్యులను చేయటానికి చూసింది. ఈ చర్యలను ప్రశ్నించే ఎవరినైనా హింసించే చర్యలు జరిగాయని హ్యూమన్ రైట్స్ వాచ్ ఆసియా డిప్యూటీ డైరెక్టర్ మీనాక్షి గంగూలీ అన్నారు. అలాగే, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, విమర్శకులపై పలు విధాలుగా దాడులు జరిగాయి. విదేశీ నిధులను నియంత్రించే విదేశీ విరాళాల నియంత్రణ చట్టాన్ని ఉపయోగించడం ద్వారా ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఆరోపణలతో ప్రభుత్వేతర సంస్థలకు వేధింపులు ఎదురయ్యాయి.

బిబిసిపై దాడులు

దేశంలో ముస్లింలకు భద్రత కల్పించడంలో ప్రధాని మోడీ వైఫల్యాన్ని బిబిసి ఎత్తిచూపింది. దీంతో మోడీ సర్కారు బిబిసి పై ప్రతీకార చర్యలకు దిగింది. ఇందులో భాగంగా న్యూఢిల్లీ, ముంబయిలలోని బిబిసి కార్యాలయాలపై ఐటీ అధికారులు దాడులు నిర్వహించారు. దేశంలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటీ) నిబంధనల ప్రకారం అత్యవసర అధికారాలను ఉపయోగించి కేంద్రం గతేడాది జనవరిలో భారత్‌లో బిబిసి డాక్యుమెంటరీని నిరోధించిన విషయం విదితమే.

మైనారిటీలపై దాడులు

మతపరమైన, ఇతర మైనారిటీల పట్ల కేంద్రం వివక్షాపూరితమైన పద్ధతులను ఎత్తిచూపుతూ ఈ నివేదిక అనేక సంఘటనలను జాబితా చేసింది. 'జులై31న హర్యానా రాష్ట్రంలోని నుహ్ జిల్లాలో హిందూ ఊరేగింపు సందర్భంగా మతపరమైన హింస చెలరేగింది. అది వేగంగా అనేక పక్క జిల్లాలకు వ్యాపించింది. అయితే, హింసను అణచివేసే చర్య పేరుతో వందలాది ముస్లిం ఆస్తులు చట్టవిరుద్ధంగా కూల్చివేయబడ్డాయి. అనేక మంది ముస్లింలను అధికారులు నిర్బంధించారు.' అని నివేదిక పేర్కొన్నది. హర్యానాలోనీ బిజెపి రాష్ట్ర ప్రభుత్వం తీరును పంజాబ్ మరియు హర్యానా హైకోర్టు తప్పుబట్టిన విషయాన్నీ ఇది స్పష్టం చేసింది. ఈశాన్య భారత్‌లోని మణిపూర్ జాతి హింసను సైతం నివేదిక ఉటంకించింది. ఈ అల్లర్లలో వందలాది మంది గాయాలపాలు కాగా.. 200 మందికి పైగా మరణించారని వివరించింది. వేలాది మంది తమ ఇండ్లను వదిలి వెళ్లాల్సిన పరిస్థితులు వచ్చాయని నివేదిక పేర్కొన్నది.

జమ్మూకాశ్మీర్‌లో హక్కులకు పరిమితులు

జమ్మూ కాశ్మీర్‌లో భావప్రకటనా స్వేచ్ఛ, శాంతియుత సమావేశాలు, ఇతర హక్కులను భారత అధికారులు నిరంతరం పరిమితం చేశారని నివేదిక ఎత్తి చూపింది. భద్రతా బలగాలు చట్టవిరుద్ధమైన హత్యల సంఘటనలు ఏడాది పొడవునా కొనసాగాయని వివరించింది. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు, బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌పై మహిళా రెజ్లర్ల ఆరోపణలను సైతం పట్టించుకోని మోడీ సర్కారు తీరును నివేదిక ఎత్తి చూపింది.

కర్ణాటకలో 'యువనిధి' ప్రారంభం

బెంగళూరు : నిరుద్యోగుల కోసం 'యువనిధి' అనే పథకాన్ని కర్ణాటక ప్రభుత్వం శుక్రవారం ప్రారంభించింది. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శివమొగ్గలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా నిరుద్యోగ పట్టభద్రులకు, డిప్లమో హోల్డర్లకు రెండేళ్లపాటు ఆర్థిక సాయం అందించనున్నారు. నెలకు పట్టభద్రులకు రూ. 3 వేలు, డిప్లమో హోల్డర్లకు రూ. 1,500 వారివారి బ్యాంకు ఖాతాల్లో వేయనున్నారు. ఈ పథకం కోసం సుమారు 70 వేల మంది తమ పేర్లను నమోదు చేయించుకున్నారు.

'బేటీ బచావో బేటీ పడావో' లోగో పెట్టండి

- విద్యాసంస్థలకు యుజిసి ఆదేశం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వ 'బేటీ బచావో బేటీ పడావో (బిబిబిపి)' నినాదానికి సంబంధించిన లోగోను తమ ప్రాంగణంలో ఇన్‌స్టాల్ చేసుకోవాలని, అలాగే తమ వెబ్‌సైట్, స్టేషనరీ వస్తువులపై కూడా ఉపయోగించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) అన్ని విశ్వవిద్యాలయాలు, కళాశాలలను ఆదేశించింది. ప్రధాని మోడీ కటౌట్లతో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని యుజిసి గతంలో ఉన్నత విద్యా సంస్థలను కోరింది. ఈ మేరకు యుజిసి అన్ని విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు, అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్‌కు బిబిబిపి లోగోలను ఉపయోగించి బాలికల విలువపై అవగాహన కల్పించాలని లేఖ రాసింది. వెబ్‌సైట్, పోర్టల్‌లు, స్టేషనరీ వస్తువులు, ఈవెంట్లు, హెచ్ఇఐల ప్రాంగణంలో ఉన్న ప్రముఖ ప్రదేశాలలో బిబిబిపి లోగోను ఉపయోగించాలని నిర్దేశించింది. ఆడపిల్లల హక్కులు, మహిళల సాధికారత నిబద్ధతను తెలియజేసేందుకు ఈ ఉత్తర్వులు జారీ చేశామని యుజిసి కార్యదర్శి మనీష్ జోషి లేఖలో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి నిర్వహించిన కార్యక్రమాలను ఫోటోలను, వీడియోలను https://uamo.uec.ac.inలో అప్‌లోడ్ చేయాలని సూచించారు. అయితే యుజిసి ఉత్తర్వులపై విద్యావేత్తలు విమర్శలు గుప్పిస్తున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రాజకీయ వేదికలుగా మార్చేందుకు యుజిసి ఇలాంటి ఆదేశాలు జారీ చేస్తోందని పలువురు విద్యావేత్తలు విమర్శించారు. అవగాహన కార్యక్రమాల గురించి విద్యా సంస్థలు ఏమి చేయాలో యుజిసి నిర్దేశిస్తోందని, ఇది మంచిది కాదని, ఆయా సంస్థల స్వతంత్రను కాపాడాలని సూచించారు. యుజిసి ఉత్తర్వులు ప్రభుత్వానికి రాజకీయ ప్రచారాన్ని కల్పించే శాసనంగా ఢిల్లీ యూనివర్సిటీ (డియు) అకడమిక్ కౌన్సిల్ (ఎసి) సభ్యులు మాయా జాన్ అభివర్ణించారు. ఇటువంటి చర్యలు టీచింగ్, రీసెర్చ్ వంటి క్లిష్టమైన రంగాల నుండి విద్యాసంస్థ దృష్టిని మళ్లిస్తాయని అన్నారు. 'జి20పై అవగాహన, స్వచ్ఛతా ప్రచారం వంటి కార్యకలాపాలను నిర్వహించడానికి ప్రభుత్వం, యుజిసి విద్యా సంస్థలను క్రమం తప్పకుండా నడపడం ఒక నమూనాగా మారింది. ఇవి పూర్తిగా రాజకీయ ప్రచారమే' అని ఆమె అన్నారు. విద్యా సంస్థల స్వయం ప్రతిపత్తికి ఆటంకం కలిగించడానికి నిరంతర ప్రయత్నం జరుగుతోందని ఆమె విమర్శించారు.

హౌతీ రెబెల్స్ లక్ష్యాలపై అమెరికా, బ్రిటన్ భీకర దాడులు


అమెరికా, బ్రిటన్ దాడులను నిరసిస్తూ యెమెన్‌లో భారీ ప్రదర్శనలు

వాషింగ్టన్ : యెమెన్‌లో హౌతీ రెబెల్స్‌కి చెందిన లక్ష్యాలపై అమెరికా, బ్రిటన్ భీకరస్థాయిలో బాంబు దాడులకు పాల్పడ్డాయి. యుద్ధ నౌక నుండి ప్రయోగించిన తోమహాక్ క్షిపణులతో పెద్ద ఎత్తున దాడులకు దిగినట్లు అమెరికా అధికారులు మీడియాకు వెల్లడించారు. ఈ రెండు దేశాల మిలటరీలు లక్ష్యంగా పెట్టుకున్న వాటిల్లో లాజిస్టికల్ హబ్‌లు, వైమానిక రక్షణ వ్యవస్థలు, ఆయుధాల నిల్వ ప్రాంతాలు వున్నాయని వారు చెప్పారు. గాజాపై ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంతో రెచ్చిపోతున్న నేపథ్యంలో ఆ దేశానికి చెందిన వాణిజ్య నౌకలపై డ్రోన్‌లతో, క్షిపణులతో హౌతీలు దాడులు చేస్తుండటంతో ఈ ప్రతీకార దాడులకు దిగినట్లు అమెరికా మిలటరీ పేర్కొంటోంది. తక్షణమే దాడులు ఆపాలని, లేని పక్షంలో సైనిక చర్యను ఎదుర్కొనక తప్పదని అమెరికా, ఇతర భాగస్వామ్య దేశాలు హౌతీలను ఈ దాడుల ద్వారా బెదిరిస్తున్నాయి. అమెరికా, బ్రిటన్ బెదిరింపులను ఏమాత్రం లెక్క చేయని హౌతీ రెబెల్స్ మంగళవారం కూడా ఎర్ర సముద్రంలోని నౌకలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్ల దాడులు చేపట్టారు. దీంతో అమెరికా, బ్రిటన్ నౌకలు, అమెరికన్ యుద్ధ విమానాలు పెద్ద ఎత్తున దాడులకు పాల్పడ్డాయి. ఎర్ర సముద్రం రణరంగంగా మారిపోయింది. హౌతీలకు చెందిన 18 డ్రోన్‌లను, రెండు క్రూయిజ్ క్షిపణులను, నౌక విధ్వంసక క్షిపణులను కూల్చివేశారు. గురువారం ఈ దాడులను మరింత తీవ్రతరం చేశారు. నవంబరు 19 నుండి ఇప్పటివరకు డజన్ల సంఖ్యలో డ్రోన్‌లు, క్షిపణులను ఉపయోగించి రెబెల్స్ 27 సార్లు దాడులకు దిగారు.

అత్యవసరంగా భద్రతా మండలిని సమావేశపరచాలి : రష్యా

అమెరికా, బ్రిటన్ సైనిక దాడులకు పాల్పడిన నేపథ్యంలో వీటిపై చర్చించేందుకు అత్యవసరంగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిని సమావేశపరచాల్సిందిగా రష్యా కోరింది. ఐక్యరాజ్య సమితిలో రష్యా శాశ్వత రాయబార కార్యాలయం ఈ విషయం తెలిపింది. ఇదిలావుండగా, యెమెన్‌లో హౌతీ ప్రతినిధి స్పందిస్తూ, అమెరికా, బ్రిటన్‌లు జరిపే దాడిలో ఎలాంటి సమర్థనీయత లేదన్నారు. ఇజ్రాయిల్ వైపు వెళ్లే నౌకలను లక్ష్యంగా చేసుకోవడం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఇంటర్నెట్ షట్‌డౌన్

- మణిపూర్‌లో ప్రపంచంలోనే సుదీర్ఘకాలం నిలిపివేత

ఇంఫాల్ : ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో గతేడాది ఇంటర్నెట్ షట్‌డౌన్ అధికంగా ఉన్నది. గతేడాది ఇది ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘమైన సైబర్ బ్లాక్‌అవుట్. ఈ విషయాన్ని టాప్10వీపీఎన్ నివేదిక వెల్లడించింది.

ఈ నివేదిక సమాచారం ప్రకారం.. మణిపూర్‌లో ఇంటర్నెట్ షట్‌డౌన్ సంవత్సరంలో మొత్తం 5,000 గంటల కంటే ఎక్కువగా ఉన్నది. 2023లో భారత్‌లో మొత్తం 7,812 గంటల సమయం కలిగిన ముప్పై ప్రధాన ఇంటర్నెట్ షట్‌డౌన్‌లు విధించబడ్డాయి. మణిపూర్‌లో గతేడాది మే ప్రారంభంలో మెయిటీ, కుకీ కమ్యూనిటీల మధ్య జాతి ఘర్షణలు చెలరేగటంతో మొబైల్ ఇంటర్నెట్ నిలిపివేయబడింది. మణిపూర్‌లోని స్థానిక అధికారులు మే నుంచి డిసెంబర్ వరకు ఇంటర్నెట్ నిషేధాన్ని విధించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం స్వేచ్ఛగా మాట్లాడే హక్కును ఉల్లంఘించినందున మొబైల్ ఇంటర్నెట్ సేవలపై నిషేధాన్ని కొనసాగించలేమని డిసెంబర్ 1న మణిపూర్ హైకోర్టు రాష్ట్రంలోని బీజేపీ సర్కారుకు స్పష్టం చేసింది. 2023లో భారత్‌లో సోషల్ మీడియా షట్‌డౌన్‌లు మొత్తం 144 గంటలు ఉన్నాయి.

భారత్‌కు రూ.4,858 కోట్ల నష్టం

2023లో భారత్‌లో ఇంటర్నెట్ షట్‌డౌన్ కారణంగా సంభవించిన ఆర్థిక నష్టం రూ. 4,858 కోట్లు కావటం గమనార్హం. ఇంటర్నెట్ షట్‌డౌన్‌ల కారణంగా అత్యధిక ఆర్థిక నష్టాన్ని చవిచూసిన దేశాలు రష్యా (రూ. 33,376.41 కోట్లు), ఇథియోపియా (రూ. 13,201.13 కోట్లు), ఇరాన్ (రూ. 7,640.90 కోట్లు)లు ఉన్నాయి.

సిఇసి, ఇసి నియామక సవరణల చట్టంపై స్టే ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి), ఇతర ఎన్నికల కమీషనర్ల నియామకాలకు సంబంధించి గతేడాది డిసెంబర్‌లో కేంద్రం తీసుకొచ్చిన సవరణ చట్టంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ కాంగ్రెస్ నేత జయా ఠాకూర్, గోపాల్ సింగ్ సహా పలువురు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. జయా ఠాకూర్ తరపున సీనియర్ న్యాయవాది వికాష్ సింగ్ వాదనలు వినిపిస్తూ కేంద్రం తీసుకువచ్చిన చట్టం అధికార విభజన సూత్రాలకు విరుద్ధమన్నారు. ఈ చట్టంపై స్టే విధించాల్సిందిగా కోరారు. అయితే.. కేంద్రం వాదనలు వినకుండా స్టే విధించలేమని తెలుపుతూ ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. పిటిషన్ కాపీని కేంద్రం తరపు న్యాయవాదికి అందజేయాల్సిందిగా ధర్మాసనం సూచించింది. ఏప్రిల్లోగా సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి), ఎన్నికల కమిషనర్ల (ఇసి)లను ఎంపిక చేసేందుకు ఉద్దేశించిన అత్యున్నతస్థాయి కమిటీ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)ని తొలగించడంపై వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే.


జెబిసిఎస్ఆర్ భవన నమూనా

జెబిసిఎస్ఆర్‌కు 17న పునాది రాయి

న్యూఢిల్లీ : మార్క్సిస్టు యోధుడు జ్యోతిబసు పేరున కొల్‌కతాలోని న్యూటౌన్‌లో నిర్మించినున్న జ్యోతిబసు సామాజిక అధ్యయన, పరిశోధన కేంద్రం (జెబిసిఎస్ఆర్)కు ఈ నెల 17న పునాధి రాయి పడనుంది. ఈ విషయాన్ని లెఫ్ట్‌ఫ్రంట్ ఛైర్మన్ బిమన్‌బసు, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు, జెబిసిఎస్ఆర్ ట్రస్టీల్లో ఒకరైన మహ్మద్ సలీం మీడియాకు వెల్లడించారు. జ్యోతిబసు 15వ వర్ధంతిని పురష్కరించుకుని ఈ నెల 17న జెబిసిఎస్ఆర్‌కు పునాది రాయి వేడుకను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 'లౌకిక, ప్రజాతంత్ర గణతంత్రాన్ని పరిరక్షణ – సవాళ్లు' అనే అంశంపై చర్చా కార్యాక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

దేశంలో అతిపొడవైన సముద్రపు వంతెన ప్రారంభం

న్యూఢిల్లీ : దేశంలో అత్యంత పొడవైన సముద్రపు వంతెనను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం ప్రారంభించారు. 'ముంబయి ట్రాన్స్ హార్బర్ లింక్', 'అటల్ సేతు'గా పిలిచే ఈ సముద్ర వంతెన ముంబయిలోని సేవ్రీ నుండి రాయ్‌గఢ్ జిల్లాలోని నవాశేవాను కలుపుతూ నిర్మించారు. రూ.17,840 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ వంతెన ఆరు లేన్లను కలిగి వుంది. మొత్తం వంతెన పొడవు 21.8 కి.మీ కాగా, 16 కి.మీలకు పైగా అరేబియా సముద్రంపై వుంటుంది. ముంబయి, నవీ ముంబయిల మధ్య ప్రయాణ సమయాన్ని గంటన్నర నుండి సుమారు 20 నిమిషాలకు తగ్గిస్తుంది. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి పేరుమీద నిర్మించిన ఈ వంతెన ట్రాఫిక్‌ను సులభతరం చేయడం, రవాణాను మెరుగుపరచడంలో సహాయపడటమే కాకుండా ఆర్థికాభివృద్ధికి ఇంజిన్‌గా కూడా ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. భూకంపాలను సైతం తట్టుకొనేలా దీని నిర్మాణంలో అధునాతన సాంకేతికతను ఉపయోగించినట్లు వెల్లడించారు.

ఇజ్రాయిల్ మారణకాండపై ఐసిజెలో ముగిసిన వాదనలు

హేగ్ : గాజాలో ఇజ్రాయిల్ మారణకాండపై అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిజె)లో దక్షిణాఫ్రికా దాఖలు చేసిన పిటిషన్ విచారణలో వాదనలు ముగిసాయి. రెండో రోజు శుక్రవారం జరిగిన బహిరంగ విచారణలో ఇజ్రాయిల్ తన వాదనలు వినిపించింది. దక్షిణాఫ్రికా ఆరోపణలను ఇజ్రాయిల్ తిరస్కరించింది. గాజాలో ఒక జాతిపై మారణకాండకు పాల్పడుతున్నట్లు తమపై దక్షిణాఫ్రికా చేస్తున్న ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని, అసంబద్ధమైనవని ఇజ్రాయిల్ న్యాయ ప్రతినిధులు వాదనలు వినిపించారు. ఇతర ప్రజలను నాశనం చేయడానికి కాదని, తమ ప్రజలను రక్షించడానికి ఇజ్రాయిల్ ప్రయత్నం చేస్తోందని తెలిపారు. గురువారం విచారణలో గాజాలో ఇజ్రాయిల్ మారణహోమానికి పాల్పడుతుందని దక్షిణాఫ్రికా తన వాదనలు వినిపించింది.

దోషులందరినీ ఉరి తీయాలి

- 'బిల్కిస్ బానో' కేసు ప్రత్యక్ష సాక్షి

న్యూఢిల్లీ : బిల్కిస్ బానో లైంగికదాడి కేసులో ఏకైక సాక్షి.. నిందితులపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశాడు. వారిని ఉరి తీయాలనీ, లేకపోతే జీవితాంతం కటకటాల వెనక ఉంచాలని తెలిపాడు.

బిల్కిస్ బానోపై సామూహిక లైంగికదాడి, 14 మందిని హత్య చేసిన కేసులో జీవిత ఖైదు ఎదుర్కొంటున్న 11 మంది దోషులను ముందస్తుగా విడుదల చేయాలనే గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని భారత సుప్రీంకోర్టు రద్దు చేస్తూ ఈనెల 8న ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే. 2002లో గోద్రా అల్లర్లు జరిగినప్పుడు సాక్షి వయస్సు కేవలం ఏడేండ్లు. ఈయన బిల్కిస్ బానోకు బంధువు. మత హింసకు పాల్పడిన నిందితుల చేతిలో సాక్షి తన తల్లి, అక్కను కూడా కోల్పోయాడు. ప్రస్తుతం 28 ఏండ్ల వయస్సున్న ఈయన అహ్మదాబాద్‌లో తన భార్య, ఐదేండ్ల కొడుకుతో నివసిస్తున్నాడు. "నా కుటుంబసభ్యులను నా కండ్ల ముందు చంపటం చూసి నేను బాధను భరించాను. ఇన్నేండ్ల తర్వాత కూడా ఆ క్షణాలు నన్ను వెంటాడుతున్నాయి. నేను ఇప్పటికీ రాత్రి నిద్రలేచి అరుస్తున్నాను" అని బిల్కిస్ బానో కేసు సాక్షి తెలిపాడు.

ఢిల్లీలో కదంతొక్కిన విద్యార్థిలోకం

- విద్యారంగాన్ని బిజెపి నిర్వీర్యం చేసిందని ఆందోళన
- ఎన్ఇపిని తిరస్కరించాలని, బిజెపిని ఓడించాలని పిలుపు


ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ప్రదర్శనలో ప్రసంగిస్తున్న ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు విపి సాను

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వినాశకర విధానాల వల్ల దేశంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యమవుతోందని, రాబోయే ఎన్నికల్లో బిజెపిని తిరస్కరించాలని దేశంలోని విద్యార్థి లోకానికి 16 విద్యార్థి సంఘాల నేతలు ఉమ్మడిగా పిలుపునిచ్చాయి. 'దేశాన్ని రక్షించాలంటే, బిజెపిని ఓడించాలి. విద్యను పరిరక్షించాలంటే, నూతన విద్యా విధానం (ఎన్ఇపి)ని తిరస్కరించాలి' అంటూ విద్యార్థులు గర్జించారు. అఖిల భారత స్థాయిలో ఏర్పాటైన స్టూడెంట్ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఢిల్లీ వీధుల్లో 'చలో పార్లమెంటు మార్చ్' చేపట్టారు. దేశ నలుమూలాల నుంచి వేలాది మంది విద్యార్థులు ఈ మార్చ్‌కు తరలివచ్చారు. బృందాలుగా బారులు తీరిన విద్యార్థులు 'ప్రభుత్వ విద్యను కాపాడాలి.. విద్యా ప్రయివేటీకరణ, కాషాయికరణ, కార్పొరేటీకరణ ఆపాలి' అని నినదించారు. ఉచిత నిర్బంధ విద్యను పకడ్బందీగా అమలు చేయాలని, విద్యా సంస్థల్లో మతోన్మాద చర్యలు ఆపాలని డిమాండ్ చేశారు. విద్యా సంస్థల స్వతంత్రతను పరిరక్షించుకుందాం అంటూ నినదించారు. ఎన్ఇపి, సియుఇటి వంటి క్రూరమైన విద్యా విధానాలను వెనక్కి తీసుకోవాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ సహా 16 విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు ఈ మార్చ్‌లో పాల్గొన్నారు. ఐక్య విద్యార్థి మార్చ్‌ను అడ్డుకునేందుకు బిజెపి ప్రభుత్వం అడ్డుకునేందుకు విఫలయత్నం చేసింది. బిజెపి పాలిత రాష్ట్రాల నుంచి ఈ మార్చ్‌కు బయల్దేరిన విద్యార్థులను అక్కడే పోలీసులు అరెస్టు చేసి అడ్డుకున్నారు. ఈ ర్యాలీకి రాకుండా ఆంక్షలు విధించాలని, అన్ని రకాలుగా చర్యలు చేపట్టాలని విశ్వవిద్యాలయాల యాజమాన్యాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆయా విశ్వవిద్యాల యాలు విద్యార్థులపై ఆంక్షలు విధించింది. ఈ నిర్బంధ చర్యలన్నిటిని అధిగమించి వేలాది మంది విద్యార్థులు మార్చ్‌కు తరలిరావడం విశేషం. ఈ పార్లమెంటు మార్చ్‌కు విపి సాను, మయూఖ్ బిశ్వాస్ (ఎస్ఎఫ్ఐ), శ్రీరంగరాజ్ (ఎఐఎస్ఎఫ్), సౌమ్యదీప్ సర్కార్ (ఎఐఎస్‌బి), ప్రియాంక భారతి (సిజెఆర్‌డి), అనురాగ్ నిగమ్ (సివైఎస్ఎస్), ప్రిన్స్ ఎన్నారెస్ పెరియార్ (ద్రవిడియన్ స్టూడెంట్స్ ఫెడరేషన్), అనఘ ప్రదీప్ (డిఎస్ఎఫ్ కార్యదర్శి), చిన్న తంబి (ఎన్ఎస్‌యుఐ), రాందాస్ ప్రిని శివానందన్ (పిఎస్ఎఫ్), నౌఫల్ సైపుల్లా (పిఎస్ యు), అమన్ పాండే (ఆర్ఎల్డి ఛత్రసభ), ఇమ్రాన్ (సమాజ్‌వాదీ ఛత్రసభ), దేవవ్రత సైకియా (సత్రో ముక్తి సంగమ సమితి), సుజిత్ త్రిపుర (టిఎస్‌యు) తదితరులు నేతృత్వం వహించారు.

విద్యా వ్యతిరేక విధానాలను సహించం : విపి సాను

జంతర్ మంతర్ వద్ద చేపట్టిన ప్రదర్శనకు ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు విపి సాను అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలను, మతపరమైన మార్గాల్లో విభజించడమే బిజెపి అజెండా, అందుకనే విద్యా రంగాన్ని కాషాయీకరణ చేసేందుకు మోడీ సర్కార్ ప్రయత్నిస్తోందని విమర్శించారు. లౌకిక, ప్రజాస్వామ్య, సమాఖ్య వాదాలను అణిచేసేందుకు కుట్ర సాగుతోందని, దుర్మార్గమైన ఈ చర్యలను విద్యార్థిలోకం అంగీకరించబోదని తెలిపారు. ఫిబ్రవరి 1న చెన్నైలో మహాప్రదర్శన చేపట్టనున్నట్లు తెలిపారు. 'రాముడు' పేరిట బిజెపి దేశాన్ని దోచుకుంటోందని ఎస్ఎఫ్ఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శి మయూఖ్ బిశ్వాస్ విమర్శించారు. ఎన్ఇపి వంటి వినాశకర విధానాలతో విద్యా వ్యవస్థను సర్వ నాశనం చేస్తుందన్నారు. ఫెలోషిప్, ఉపకారవేతనాల రద్దుతో పేదలకు విద్యను దూరం చేసేందుకు మోడీ సర్కార్ కుట్ర పన్నుతోందని విమర్శించారు. ఎన్ఇపి, బిజెపి దుష్ప్రచారాన్ని ఎదుర్కొనేందుకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యామ్నాయ విద్యా విధానాల ఆవశ్యకతను ఎఐఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి దినేష్ శ్రీరంగరాజ్ వివరించారు. ఎఐఎస్ఎ ప్రధాన కార్యదర్శి ప్రసేన్‌జిత్ బోస్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా విద్యార్థులు బిజెపికి వ్యతిరేకంగా గళమెత్తాలని పిలుపునిచ్చారు. విద్యార్థులను ఆత్మహత్యలకు పురికొల్పే నీట్ పరీక్షను నిలిపివేయాలని డిఎంకె విద్యార్థి విభాగం నేత, ఎమ్మెల్యే ఎజిలరసన్ డిమాండ్ చేశారు.

ఐక్య విద్యార్థి మార్చ్ డిమాండ్లు ఇవీ..

చలో పార్లమెంటు మార్చ్ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాలు పలు డిమాండ్లను ముందుకు తెచ్చాయి. ఎస్ఎఫ్ఐ అఖిల భారత సహాయ కార్యదర్శి దీప్సితా ధర్ డిమాండ్ చార్టర్‌ను ర్యాలీలో చదివి వినిపించారు. అవి :

- ఫీజుల పెంపును ఉపసంహరించాలి. పిజి వరకు ఉచిత, నాణ్యమైన విద్యను అందించాలి.
- విద్యా సంస్థలో కుల, మత, సామాజిక వివక్షలను నిరోధించేందుకు రోహిత్ చట్టాన్ని తీసుకురావాలి. విద్య, ఉపాధిలో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి, ఇతర అట్టడుగున ఉన్న వర్గాల హక్కులు, అవకాశాలు పరిరక్షించాలి. ప్రయివేటు విద్యా, ఉపాధి రంగాల్లోనూ రిజర్వేషన్లు అమల్జేయాలి.
- అందరికీ విద్య, ఉపాధి హామీ కోసం భగత్‌సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావాలి.
- విద్యా సంస్థల్లో అన్ని రకాలుగా లింగ వివక్ష లేకుండా చేయాలి. లైంగిక వేధింపులు జరగకుండా చూడాలి. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అన్ని విద్యా సంస్థల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలను ఏర్పాటు చేయాలి.
- విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘ ఎన్నికలను నిర్వహించాలి. విద్యార్థి సంఘం ప్రజాస్వామిక హక్కులను నిర్ధారించాలి. అగ్నిపథ్ పథకాన్ని ఉపసంహరించుకోవాలి.

AUCTION NOTICE
IN THE HONOURABLE COURT OF THE XVI ADDITIONAL DISTRICT JUDGE AT NANDIGAMA, KRISHNA (NTR) DISTRICT.
E.P.No.181/2022
IN Arbitrtion Claim No.373/2021

Between: M/s. Shriram City Union Finance Limited, Ibrahimpatnam Branch, Rep by its Senior Manager, M. Kasi Veeranjaneyulu, S/o Late Narasimha Rao, Hindu, Aged about: 38 Years, R/o Vijayawada, Krishna Dist. ...DHR
And
Rama Rao Ramishetti and 2 others ...JDR

SALE OF IMMOVABLE PROPERTY
The General Public/ Interested biddeers are hereby informed that in the above E.P. the below mentioned immovable property belonging to Judgment Debtor herein are ordered for Sale in an open court auction, the said auction is to be held on **05-02-2024** in the premises of **XVI Additional District Judge at Nandigama at 10:30 A.M.**

SCHEDULE OF THE PROPERTY EXECUTION PETITION SCHEDULE FILED ON BEHALF OF THE D.H.R. PROPERTY BELONGS TO J.D.R.NO.1
An extent of 0.04 cents 959 Sq.Links or 240 Sq.Yards of Vacant Residential Site in R.S. No.208/4, 208/3, Plot No.161 situated in Tirumalagiri Village, Chillakallu Gram panchayat Area, Jaggaiahpet Sub-Registry, Krishna Dist., belongs **bounded by: East:** Plot No.136-40 Feet, **South:** 33 Feet Width Road-54 Feet, **West:** 33 Feet Width Road-40 Feet, **North:** Plot No.160-54 Feet.
Approx. Value of DHR: Rs.5,00,000/-
//BY ORDER OF THE COURT//
T.V.V.Sangameswara SARMA, Advocate
Nandigama, Krishna District

రాజకీయ సందిగ్ధంలో శింగనమల

- వైసిపి, టిడిపి రెండింటిలోనూ గందరగోళం
- ఖరారవని అభ్యర్థులు


జొన్నలగడ్డ పద్మావతి


బండారు శ్రావణి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

శింగనమల అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులెవరన్న సందిగ్ధత ఇంకా కొనసాగుతోంది. అటు అధికార వైసిపిలోనూ... ఇటు ప్రతిపక్ష టిడిపి రెండింటిలోనూ ఇదే పరిస్థితి కన్పిస్తోంది. ఎస్‌సి రిజర్వు నియోజకవర్గమైన ఈ ప్రాంతంలో రెండు పార్టీల నుంచి ఈసారి మార్పులుంటాయని ప్రచారమూ నడుస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా వైసిపి నుంచి జొన్నలగడ్డ పద్మావతి ఉన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆమెకు ఈసారి అవకాశం లేదని అధిష్టానం ఇప్పటికే సంకేతాలు ఇచ్చింది. జొన్నలగడ్డ పద్మావతి భర్త అలూరు సాంబశివారెడ్డి ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుల్లో ఒకరుగా చెప్పుకుంటూ ఉంటారు. సర్వేల్లో తగినంత సానుకూలత లేనందున మార్పు చేయాలని అధిష్టానం నిర్ణయించింది. గత వారంలో ఎమ్మెల్యే దంపతులు అక్కడే ఉండి టికెట్టు కోసం వారి ప్రయత్నాలు చేసుకున్నప్పటికీ ఆశించిన ఫలితం దక్కలేదు. ఈ క్రమంలోనే జొన్నలగడ్డ పద్మావతి సోషియల్ మీడియాలో సాగునీటి సమస్యపై మాట్లాడటం, అందులో వైసిపి ప్రజాప్రతినిధుల గురించి ప్రస్తావించడం పెద్ద దుమారమే రేపింది. విజయవాడలో ఈ అంశంపై మీడియా సమావేశం ఏర్పాటు చేసి మరీ వివరణిచ్చుకునే పరిస్థితి నెలకొంది. అనంతరం జొన్నలగడ్డ పద్మావతి దంపతులు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలసిన ఫోటోలు మీడియాకు అందజేశారు. పార్టీ కోసం పనిచేస్తామన్న ప్రకటన కూడా చేశారు. ఈ క్రమంలో కొత్త అభ్యర్థిని సూచించే బాధ్యత కూడా వీరిపైనే ఉంచినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో వైసిపి సర్వే బృందాలు ఎవరైతే బాగుంటుందని ఆరా తీసే పనిలో ఉన్నాయి. ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల పేర్లు పెద్దఎత్తున ప్రచారం నడుస్తున్నప్పటికీ ఎంపికపై కసరత్తు పూర్తవలేదు. మూడో జాబితా విడుదల సమయానికి అయినా ఈ నియోజకవర్గంపై వైసిపిలో స్పష్టత వస్తుందా లేక మరో జాబితా వరకు వేచి చూడాల్సి ఉంటుందా అన్నది చూడాల్సి ఉంది.

తెలుగుదేశం పార్టీలోనూ అయోమయమే..

ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలోనూ అయోమయమే కొనసాగుతోంది. 2019లో ఇక్కడ టిడిపి ఓటమి చెందింది. ఆ ఎన్నికల్లో పోటీ చేసిన బండారు శ్రావణినే కొంతకాలం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమించారు. ఇక్కడి నేతలకు, ఈమెకు మధ్య పొసగకపోవడంతో విబేధాలు తారా స్థాయికి చేరాయి. దీంతో నియోజకవర్గ ఇన్‌ఛార్జిని కాదని టుమెన్ కమిటీ పేరుతో ఇద్దరు నాయకులను తెరపైకి తెచ్చారు. వారి ఆధ్వర్యంలో అప్పుడప్పుడు కొన్ని కార్యక్రమాలు నిర్వహించారు. ఆ ఇద్దరు నాయకులు కూడా ఓసి సామాజిక తరగతికి చెందిన వారు కావడం గమనార్హం. ఎస్‌సి రిజర్వు నియోజకవర్గం కావడంతో ఎస్‌సి సామాజిక తరగతి నుంచి ఇన్‌ఛార్జిని నియమించాల్సి ఉంది. ఇప్పటికీ దీనిపై టిడిపిలో స్పష్టత రాలేదు. గతంలో పోటీ చేసి ఓటమి చెందిన బండారు శ్రావణినే మళ్లీ నియమిస్తారా లేక కొత్త వారిని నియమిస్తారా అన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. మరోవైపు మాజీ ఎపిసిసి అధ్యక్షులు సాకే శైలజనాథ్ టిడిపిలో చేరుతారన్న ప్రచారమూ ఉంది. చేరితే ఆయనకే టికెట్టు ఇస్తారా లేదా అన్నది కూడా చూడాల్సి ఉంది.

FORM NO.14
{See Regulation 33(2)}
OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.
DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)
R.P. No.64 of 2022 in OA No.795 of 2019
Canara Bank, Madhunagar Branch, Moghalrajpuram, Vijayawada
Versus
Sri Pattapu Nancharaiah & Another

To
(CD-1) Sri Pattapu Nancharaiah, S/o Ramachandraiah, H.No.1-42, Cherukumilli Village, Kruthivennu Mandal, Krishna District-521324.
(CD-2) Sri. Pattapu Ramesh Babu, S/o. Nancharaiah, H.No.1-42, Cherukumilli Village, Kruthivennu Mandal, Krishna District-521324.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/795/2019** an amount of **Rs.38,46,334.76 Ps. (Rupees Thirty Eight Lakhs Forty Six Thousand Three Hundred Thirty Four And Paisa Seventy Six Only)** along with pendentellite and future interest @ 11.75% p.a. with monthly rests w.e.f. 19/08/2019 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **17/01/2024** at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
Given under my hand and the seal of the Tribunal, on this date: 18/10/2023
(B.N.S.V.S.K. BANGARRAJU), Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

FORM NO.14
{See Regulation 33(2)}
OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.
DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)
R.P. No. 10 of 2023 in OA No.798 of 2019
Canara Bank, Madhunagar Branch, Vijayawada
Versus
Smt. Pattapu Vijayalaxmi & Another

To
(CDR-1) Smt. Pattapu Vijayalaxmi, W/o Nancharaiah, H.No.1-42, Cherukumilli Village, Kruthivennu Mandal, Krishna District-521324.
(CDR-2) Smt. Pattapu Krupaveni, W/o Naga Srinivasarao, H.No.1-42, Cherukumilli Village, Kruthivennu Mandal, Krishna District-521324.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/798/2019** an amount of **Rs.38,51,594.76 ps** (Rupees Thirty Eight Lakhs Fifty One Thousand Five Hundred Ninety Four And Paise Seventy Six Only) along with pendentellite and future interest @ 11.75% p.a. with monthly rests w.e.f. 20/08/2019 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **17/01/2024** at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.
(Given under my hand and the seal of the Tribunal, on this date: 18/10/2023)
(B.N.S.V.S.K.BANGARRAJU), Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

పరమాలపల్లిలో 'విరూపాక్ష'

- క్షుద్ర పూజలకు రూ.18 లక్షలు ఖర్చు!!
- ప్రశ్నించిన అంబేద్కరిస్టు గ్రామ బహిష్కరణ
- ఆలస్యంగా వెలుగులోకి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

గ్రామంలోకి దెయ్యాలు, భూతాలు, పిశాచాలు, ప్రేతాత్మలు ప్రవేశించకుండా అష్టదిగ్బంధనం చేసేందుకు ఏకంగా రూ.18 లక్షలు ఖర్చు చేసిందీ ఆ గ్రామ పెద్దరికం. దాన్ని ప్రశ్నించిన ఓ అంబేద్కరిస్టును గ్రామ బహిష్కరణ చేయడం విచారకరం. ఈ సంఘటన తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం అముడూరు పంచాయతీ పరమాలపల్లి దళితవాడలో ఆలస్యంగా వెలుగు చూసింది. పరమాలపల్లి అటవీప్రాంతానికి దగ్గరగా ఉండే ఓ చిన్న గ్రామం. సుమారు 150 దళిత కుటుంబాల వారు నివాసం ఉంటున్నారు. అయితే ఇటీవల ఆ గ్రామంలోని ఓ మహిళకు దెయ్యాల భయం పట్టుకుంది. తన మానసిక పరిస్థితి అంత బాగోలేకపోవడంతో తన ఇంట్లో దెయ్యం తిష్ట వేసినట్లు నమ్మింది. దాన్ని తరిమికొట్టేందుకు రాయలచెరువు ప్రాంతానికి చెందిన హరి అనే భూత వైద్యుడిని సంప్రదించారు. ఆయన చేత తన ఇంటికి మంత్రాలతో అష్టదిగ్బంధనం చేయించింది. అయినా ఆమె కుటుంబంలో మనశ్శాంతి కొరవడడంతో మళ్లీ భూత వైద్యుడిని సంప్రదించారు. దీంతో ఆయన దెయ్యం మీ ఇంట్లోనే కాదు, మీ ఊరి చుట్టూ ఉన్నాయనీ, గ్రామాన్ని అష్టద్భంధనం చేస్తే కానీ వాటిని తరిమి కొట్టలేమంటూ ఉచిత సలహా ఇచ్చాడు. దీంతో ఆమె భూత వైద్యుడి మాటలు గుడ్డిగా నమ్మి అష్టదిగ్బంధనం చేయించేందుకవసరమైన నిధులను, గ్రామ పెద్దల మద్దతును కూడగట్టే ప్రయత్నం చేశారు. ఆ మహిళ పొదుపు సంఘంలో ఓ లీడర్‌కూడా కావడంతో తన ఉపాయాన్ని పొదుపు మహిళల నుంచి మొదలు పెట్టారు. గ్రామంలో దెయ్యాలూ, భూతాలు తిరుగుతున్నాయనీ, అష్టదిగ్బంధనం చేస్తే కానీ అవి వెళ్లిపోవనీ, దానికి చాలా ఖర్చవుతుందంటూ వివరించారు. అది నమ్మిన పొదుపు మహిళలు తాము నెల నెలా చెల్లించే రుణం నుంచి రూ.మూడు వేలు ఆమె వద్ద చేర్చారు. ఆ గ్రామంలో ఉన్న 16 గ్రూపుల నుంచి సుమారు రూ.ఎనిమిది లక్షల నగదును వసూలు చేసి ఆ భూత వైద్యుడి చేతుల్లో పెట్టారు. అదీ చాలకపోవడంతో గ్రామ పెద్దలను ఒప్పించి గ్రామంలో నిల్వ ఉన్న నగదు రూ.పది లక్షలను కూడా తీసుకెళ్లి భూత వైద్యుడికి అప్పగించారు. ఈ తతంగమంతా గతేడాది జూలై నుంచి డిసెంబరు వరకు సాగింది. అయితే అదేనెలలో తమ పొదుపు రుణాల డబ్బులు భూత వైద్యుడికి ఖర్చు చేస్తున్న సంగతి తెలుసుకున్న అంబేద్కరిస్టు, ప్రజా గాయకుడు, రచయిత, ఆర్‌టిసి ఉద్యోగి బాలరాజు గట్టిగా ప్రశ్నించారు. తనకేమీ తెలియదనీ, గ్రూపులీడర్లు చేస్తున్న నిర్వాహకాన్ని ఆమె బాలరాజుకు విన్నవించారు. దీంతో బాలరాజు తాము క్షుద్రపూజలు చేసేందుకు నగదు చెల్లించబోమని, ఇలా చేయడం తప్పని వారించారు. అయినా వినకపోవడంతో 100కు డయల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఏర్పేడు పోలీసులు గ్రామంలోకి వచ్చి గ్రామస్తులను మందలించి వెళ్లారు. దీనిపై ఆగ్రహించిన పొదుపు మహిళలు, గ్రామ పెద్దలు డిసెంబరు 18న గ్రామంలో పంచాయితీ పెట్టి బాలరాజును నిలదీశారు. నువ్వు చేసింది తప్పనీ, గ్రామ కట్టుబాట్లకు తలొగ్గాలనీ, చేసిన తప్పుకు రూ.లక్ష జరిమానా కట్టాలంటూ హుకుం జారీ చేశారు. లేకుంటే గ్రామ బహిష్కరణ తప్పదని హెచ్చరించారు. దానికి బాలరాజు ససేమిరా అనడంతో చివరకు ఆ ఊరి గ్రామ పెద్దలు ఏకంగా గ్రామ బహిష్కరణ చేశారు. దీంతో బాలరాజు ఏర్పేడు పోలీసులను ఆశ్రయించారు. తనకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. ప్రస్తుతం బాలరాజు ఊరికి అవతలే తన కుటుంబంతో గడపాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ విషయమై ఏర్పేడు పోలీసు అధికారిని వివరణ కోరగా అలాంటిదేమీ లేదని చెప్పడం గమనార్హం.

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, A.P.
FORM – 17
(See Rule No. 53 of the Second Schedule to the Income Tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No.466 of 2018 in OA No.484 of 2017
Canara Bank, Chandramouli Nagar Branch, Guntur District
Versus
M/s. Durga Balaji Cotton Traders & Another

To
(CD 1) M/s. Durga Balaji Cotton Traders, Rep by its proprietor Sri Yenuganti Subba Rao, D.No.20-18-188/1, Workers Colony, DS Nagar, Guntur.
(CD 2) Sri Yenuganti Subba Rao, D.No.20-18-188/1, Workers Colony, DS Nagar, Guntur.

Whereas in execution of Recovery Certificate dated 23.05.2018 in **O.A. No.484 of 2017** for Rs.1,67,17,396/- with future interest @ 11.45% p.a. with monthly rests from 16.06.2016 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTIES
SCHEDULE-A: Land to an extent of 1500 sq.yds., in Plot no.20, as per regularized layout R.L.P.No.12/2008 regularized by VUDA, out of total extent of Acs.02-18 cents, situated at R.Agraharam Village within Guntur Zilla Parishad Limits, Guntur SRO, Guntur District, bounded by: East: East side of Plot no.20, South: 40 feet wide road, West: Plot no.21, North: Plot no.23.
(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 29th November, 2023)
(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam

సెలవుల్లోనూ 'శిక్ష'ణ..!

- ట్యాబ్‌ల పంపిణీ, వాడకంపై ట్రైనింగ్
- వెంటనే విద్యార్థులకు ఇవ్వాలని హుకుం

ప్రజాశక్తి – తిరుపతి

ఉపాధ్యాయులకు సంక్రాంతి సెలవుల్లోనూ 'శిక్ష'ణ తప్పడం లేదు. ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానల్స్, ట్యాబ్‌లు, నాడు – నేడు పనులు పూర్తి అంటూ ప్రభుత్వం హడావిడి చేస్తోంది. విద్యార్థులకు ఇచ్చిన ట్యాబ్‌ల నిర్వహణపై శిక్షణ ఇవ్వాలంటూ హుకుం జారీ చేయడంతో టీచర్లు సంక్రాంతి సెలవుల్లోనూ విధి నిర్వహణలో తలమునకలు అవుతున్నారు. పండగ సెలవుల్లో కుటుంబీకులతో ప్రశాంతంగా గడపడానికి వీల్లేకుండా ప్రభుత్వం విధులు అప్పగిస్తోందని వాపోతున్నారు.

ఇటీవలే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదివే విద్యార్థులకు ట్యాబ్లు అందించారు. అయితే పిల్లలకు సరిపడా అప్పట్లో రాలేదు. ప్రస్తుతం ఇండెంట్ మేరకు వచ్చిన ట్యాబ్లులలో ఇన్‌స్టాలేషన్, కంటెంట్ లోడింగ్ వెంటనే పూర్తి చేయాలంటూ టీచర్లపై ఒత్తిడి తెస్తున్నారు.

అలాగే వాటిని విద్యార్థులకు అందించాలంటే సంబంధిత తరగతి టీచర్లు స్కూలుకు రావాలి. వాటి వినియోగం గురించి పిల్లలకు తెలియజేయడానికి సబ్జెక్టు టీచర్లు అందుబాటులో ఉండాలి. ఇవన్నీ పండగ సెలవుల్లోనే ఎందుకు? ఉద్దేశపూర్వకంగానే ఉపాధ్యాయుల్ని ఇబ్బంది పెట్టడానికే ఇవి చేస్తున్నారని ఉపాధ్యాయ వర్గం ప్రశ్నిస్తోంది.

సెలవుల్లో ఒత్తిడి మానుకోవాలి
ముత్యాల రెడ్డి, ప్రధాన కార్యదర్శి, యుటిఎఫ్

'అసలు సెలవుల్లో పనిచెప్పి వేధించడం సబబు కాదు. సంక్రాంతి సెలవుల తరువాతే ట్యాబ్‌ల పంపిణీ, ఇన్‌స్టాలేషన్‌ను పూర్తి చేస్తారు. అలాగే నాడు – నేడు పనులు దాదాపు పూర్తయ్యాయి. వీటిపై ఓ కమిటీ పర్యవేక్షణ చేస్తోంది. రాష్ట్ర స్థాయి అధికారుల సూచనల మేరకే జిల్లా, మండల స్థాయి అధికారులు వ్యవహరించాలి. అలా కాకుండా సెలవుల్లో పనిచేయాలని ఒత్తిడి చేయడం మానుకోవాలి.

పరువు నష్టం కేసులో నగరి కోర్టుకు 'బండారు'

ప్రజాశక్తి-నగరి: వ్యక్తిత్వం గురించి నీచంగా మాట్లాడటంతో మంత్రి ఆర్కేరోజా వేసిన పరువు నష్టం కేసులో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ శుక్రవారం నగరి కోర్టుకు హాజరయ్యారు. మెజిస్ట్రేట్ విష్ణువర్మ ఆయనకు కేసు సంబందిత రికార్డులు అందించారు. కేసును ఫిబ్రవరి 13కు వాయిదా వేశారు.

FORM NO.14
{See Regulation 33(2)}
OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.
DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)
RC/401/2019 **08.11.2023**
Canara Bank, Chandramouli Nagar, Guntur District
Versus
M/s Sri Shanmukha Trading Company & others

To
(CD-1) M/s Sri Shanmukha Trading Company, Rep. by its Prop. Sri. PKNVS Sai Chakravarthy, C/o Shivani Cotton Industries Pvt Ltd, Chintapalli Road, Kurunuthala, Near 5th Mile, Guntur District-522003.
(CD-2) Sri. PKNVS Sai Chakravarthy, S/o Sri. PMSV Subba Rao, C/o Shivani Cotton Industries Pvt Ltd, Chintapalli Road, Kurunuthala, Near 5th Mile, Guntur District-522003.
(CD-3) Sri. PMSV Subba Rao, S/o Panakala Rao, D No. 8-11-108B-7/1, Nehrunagar, Guntur District.
(CD-4) Mrs. P Sudharani, PMSV Subba Rao, D No. 8-11-108B-7/1, Nehrunagar, Guntur District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/85/2018** an amount of Rs. 3,96,02,716.45 Ps (Rupees three crore ninety six lakhs two thousand seven hundred sixteen and forty five paisa only) minus Rs. 1,72,10,000/- [realized by way of sale of two properties viz. Rs. 1,34,10,000/- realized by sale of Schedule-A property and Rs. 38,00,000/- realized by sale of Schedule-B property (Part satisfaction Memo was filed on 05.02.2019)] along with the pendentallite and future interest @ 12.20% compounded with monthly rest from 17.11.2017 with cost of Rs. 1,85,000/- (Rupees one lakh eighty five thousand only) has become due against you (Jointly and severally /Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **22.01.2024** at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
6. Attention is invited to **Rule 16** of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:
16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment
Given under my hand and the seal of the Tribunal, on this day 08th November 2023
(Avasarala Anil), Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రభుత్వ పరీక్షల డైరెక్టరేట్
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన
ఆర్‌సి నెం.204/బి-1/24, **తేది: 12.01.2024**
ఎస్ఎస్‌సి పబ్లిక్ ఎగ్జామినేషన్స్ మార్చి-2024యొక్క పరీక్ష కేంద్రల్లో పాత సిసిటివి కెమెరాల నిర్వహణ మరియు న్యూ సిసిటివి కెమెరాల సప్లయ్, ఇన్‌స్టాలేషన్‌కు సంస్థఎంపిక కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు. అంచనా విలువ:రూ.50,00,000/-, ఇ-మార్కెట్‌లో టెండరు పత్రాల కొనుగోలు కాలవ్యవధి:17.01.2024 ఉ. 10గం.ల నుండి 29.01.2024న మ. 2గం.ల వరకు. తదుపరి వివరాలకు దర్శించండి: www.apeprocurement.gov.in. ఫోన్: 9177002458.
DIPRNo.12448/CL/ADVT/1/1/2021-22 సం/- డైరెక్టరేట్, ప్రభుత్వ పరీక్షలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన
నెం.04/2023-24, నిట్ నెం.10/2023-24, **తేది: 08.01.2024**
పర్యవేక్షక ఇంజనీరు, పంచాయతీరాజ్ సర్కిల్, ఒంగోలు కార్యాలయ పరిధిలో 1 పనికి అంచనా మొత్తం రూ.50.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. సదరు టెండరు లభ్యమగు తేది.17.01.2024 సా.5 గం.ల నుండి లభ్యమగును. పూర్తి వివరములకు ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in లో చూడవచ్చును మరియు ఈ కార్యాలయపు పనివేళల్లో సంప్రదించగలరు.
సం/- పర్యవేక్షక ఇంజనీరు, పంచాయతీరాజ్ సర్కిల్, ఒంగోలు
DIPRNo.12431/CL/ADVT/1/1/2021-22

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank **శాఖా కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందినందువల్ల, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తి దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత పేరు/లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	గొట్రు లత/గొట్రు వెంకట రామారావు/ **LBMCL00005392438**	(లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం మచిలీపట్నం-521001 వద్ద, డి-మార్టు రోడ్డు ఎదురు, దాసరి వారి వీధి, మున్సిపల్ వార్డు నం.15 లో మాచవరం ఎస్ సి నం.12317, కవర్‌చేయబడిన ఇంటి నం.15 275, (కొలిచే ఏరియా 142 1/2 చ.గ.లు. లేదా 119.23 చ.మీ.లు. ఖాళీ ఇంటి సైట్ తో అన్నీ సౌలభ్య హక్కులు. ఉత్తరం : మున్సిపల్ సైట్, దక్షిణం : దాసరి రాజారావు ఆస్తి, తూర్పు : దాసరి వీధి, పడమర : దాసరి రామయ్య సన్స్‌ఆస్తి/ లాంఛనప్రాయ స్వాధీనత 09.01.2024	15.09.2023 Rs. 17,89,988.00/-	మచిలీపట్నం

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 12 జనవరి, 2024
ప్రదేశం : విజయవాడ మరియు మచిలీపట్నం
అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

ఇ-వేలం - అమ్మకం నోటీసు
ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN: U67100MH2007PLC174759
నమోదిత కార్యాలయం: ఈడెల్‌వీస్ హౌజ్, ఒయఫ్‌యఫ్ సి.ఎస్.టి రోడ్ , కలిన, ముంబాయి 400098

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనతో చదువుతూ సెక్యురిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002, క్రింద సెక్యూర్డ్ అసెట్స్ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.

ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై "పిహెచ్‌ఎఫ్‌ఎల్/ అసైనర్"గా సూచిస్తారు) ఆర్థిక సౌకర్యాలు అందించిన కాలమ్‌లో స్పష్టంగా పేర్కొన్న ఇఎఆర్‌సి- ట్రస్ట్-ఎస్‌సి-**477** యొక్క ట్రస్టీ హోదాలో పనిచేస్తున్న ఈడెల్‌వైజ్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కి కేటాయించబడ్డాయి. ఈ అసైన్‌మెంట్‌కు అనుగుణంగా ఇఎఆర్‌సి అసైనర్‌కి చేరింది. మరియు సురక్షితమైన రుణదాతగా దాని హక్కులను వినియోగించుకుంటుంది.ఆ ఇఎఆర్‌సి, సెక్యూర్డ్ క్రెడిటర్ హోదాలో, క్రింద పేర్కొన్న స్థిరమైన సెక్యూర్డ్ ఆస్తులను చట్టం మరియు నిబంధనల క్రింద 13(4) కింద స్వాధీనం చేసుకుంది. 30రోజుల నోటీసు దీని ద్వారా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత మరియు హామీదారు(లు)కి ఇవ్వబడింది, క్రింద వివరించిన స్థిరమైన సెక్యూర్డ్ అసెట్స్, సెక్యూర్డ్ క్రెడిటార్‌కి అనుకూలంగా తనఖా పెట్టబడ్డాయి, దాని భౌతిక స్వాధీనాన్ని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఆధీకృత అధికారి (ఎఓ) తీసుకున్నారు. "ఎక్కడ ఉందో అలాగే" "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ఆధారంగా రుణగ్రహీత మరియు హామీదారు నుండి ఇఎఆర్‌సి ద్వారా స్వీకరించబడిన ఏదైనా డబ్బు కోసం తీసివేయబడిన తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు /ఖర్చులతో పాటు ఇఎఆర్‌సి కారణంగా దిగువ పేర్కొన్న మొత్తాలను తిరిగి పొందడం కోసం. ప్రతి ఆస్తికి రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ క్రింద పేర్కొనబడ్డాయి.

వేలానికి ఉంచిన సెక్యూర్డ్ అసెట్స్ వివరాలు:

క్ర. సం	లోన్ ఎకౌంట్ నెంబరు	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారుల పేర్లు	ట్రస్ట్ పేరు	బ్యాంక్ పేరు మరియు బ్రాంచ్, అకౌంట్ నెం మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్	12.01.2024 నాటికి మొత్తం బకాయిలు ఐఎన్ఆర్	రిజర్వ్ ధర (ఐఎన్ఆర్ లో)	ధరావత్తు మొత్తం (ఐఎమ్‌డి) ఐఎన్ఆర్ లో	వేలం తేదీ మరియు సమయం	స్వాధీనతా రకం
1	0240000 5793/ PHFL	శ్రీ. కిరణ్ కుమారి చప్పిడి ("రుణగ్రహీత") 2) శ్రీ. విజయ్ కుమార్ కొంగల ("సహ-రుణగ్రహీత")	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్ 477	ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, నారిమన్ పాయింట్, 000405135291, ICIC0000004	Rs. 28,53,048.16	Rs. 7,00,000	Rs. 70,000	15.02.2024 at 12:00 pm	భౌతిక స్వాధీనత

తనఖా పెట్టిన ఆస్తి యొక్క వివరణ: కృష్ణాజిల్లా, పామర్రు సబ్ రిజిస్ట్రీ అధికార పరిధి మరియు విజయవాడ తూర్పు సబ్ రిజిస్ట్రీ అధికార పరిధిలోని పామర్రు మండలం, కొమరవోలు గ్రామం యొక్క కిరణ్ బాబూస్ డ్రీమ్ సిటీ ఫేజ్ 2 మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ ఆర్.ఎస్.నం. 196/1లో ప్లాట్ నం.83 కొలిచే పరిధి 181 చ.గ.లు. మొత్తం బయట విస్తీర్ణం ఎసి. 1-64 సెంట్లు. ఎపి సిఆర్‌డిఎ ఆమోదించిన లే అవుట్ నం.: 11/2016/విజిఎ, ఉన్న హద్దులు : తూర్పు : ఇతరుల ఆస్తి 30-0 అ.లు., దక్షిణం : ప్లాట్ నం.84, 54-5 అ.లు., పడమర : 40- అ.లు. వెడల్పు రోడ్డు 30-0 అ.లు., ఉత్తరం : ప్లాట్ నం.82, 53.8 అ.లు. పై సరిహద్దుల మధ్య ప్లాట్ నం.83 విస్తీర్ణం 181 చ.గ.లు. తో లే అవుట్ ప్లాన్ లో చూపబడిన అన్నీ సౌలభ్య హక్కులు.

వేలం ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం:

1	అన్ని డిమాండ్ డ్రాఫ్ట్‌లు (డిడి) పైన పేర్కొన్న విధంగా ట్రస్ట్ పేరుకు అనుకూలంగా డ్రా చేయబడతాయి మరియు ముంబైలో చెల్లించబడతాయి.	
2	ఇఎమ్‌డి సమర్పణ చివరి తేదీ	వేలం తేదీకి 1 రోజు ముందు స్వీకరించబడింది
3	బిడ్ల సమర్పణ కొరకు స్థలం	ఈడెల్వీజ్ హౌస్, ముంబై వద్ద
4	వేలం స్థలం (వేలం కొరకు వెబ్‌సైట్)	ఇ-వేలం (https://auction.edelweissarc.in)
5	టోల్ ఫ్రీ నంబరు	18002666540
6	ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం	ముందస్తు నియామకం ప్రకారం

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి ఇఎఆర్‌సి వెబ్‌సైటులో అందించిన లింక్‌ను **https://auction.edelweissarc.in** చూడండి.

ప్రదేశం : ముంబై
తేదీ: 12.01.2024
సం/- అధీకృత అధికారి
ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్., తరపున

Edelweiss
Asset Reconstruction

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Bank **బ్రాంచి ఆఫీసు:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్స్, బొమ్మహల్లి హొసుర్ మెయిన్ రోడ్, బెంగుళూరు-560068.

ఏదైతే,
క్రింది సంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసులు జారీచేసి, దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలును, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
ఆ విధంగా మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు దిగువ పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.** ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్‌కు చెల్లించుటకులోబడి ఉంటుంది.

క్ర. సం	రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నంబరు	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనం తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులోని మొత్తాలు (రూ)	బ్రాంచి పేరు
1.	నక్కల గూడారు/ నక్కల శ్రావణి/ ఎల్‌బిజిటిఆర్00006071995/ ఎల్‌బిజిటిఆర్00006073558/ ఎల్‌బిజిటిఆర్00006084544.	(లోన్ డాక్యుమెంట్/ ఆస్తి పత్రాలలో వివరించినట్లు) గుంటూరు జిల్లా, మున్సిపల్ కార్పొరేషన్, పాత గుంటూరు గ్రామం, యాదవుల బజార్ లైన్ (2/10) వద్దగల సర్వే నం. 677/సి లో 150చ.గ.లు లేదా 125.42చ.మీ.ల విస్తీర్ణంతో ఇంటి నం.16-30-472 (పాత ఇ.నం.16-30-63) అసెస్మెంట్ నం. 23600/216 మొత్తం. (150చ.గ.ల విస్తీర్ణం), ఉత్తరం: 30'-00 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: వినుకొండ శ్రీనివాస రావు ఇల్లు, తూర్పు: కొండ నాగరాజు ఇల్లు, పడమర: అంగిరేకుల వేంకటేశ్వర్లు ఇల్లు/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 08.01.2024.	16.09.2023/ Rs. 50,14,906.00/-	గుంటూరు
2.	రాజ శేఖర్ బందం/ వౌహిని దేవి బందం/ ఎల్‌బిజిటిఆర్00002047599/ ఎల్‌బిజిటిఆర్00005076952.	షెడ్యూలు-ఎ: గుంటూరు జిల్లా, గుంటూరు రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్, 5వ లేన్, నెహ్రూ నగర్, గుంటూరు సిటీ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిటెడ్ పరిధిల్లో పట్టా నం.173, డోర్ నం.214/ఎ, ఎసి.5-54సెంట్లు మరియు మున్సిపల్ పాత వార్డు నం.5, కొత్త వార్డు నం.7, బ్లాక్ నం.1, టి.ఎస్.నం.9/1, ఎసి.2-20473చ.అ.లు మున్సిపల్ డోర్ నం.లు 8-6-1 మరియు 8-6-2 మరియు అసెస్మెంట్ నం. 16495 మరియు 16496, "బొమ్మరిల్లు"-నెహ్రూ నగర్ వద్ద. సరిహద్దులు: తూర్పు: ఆలపర్తి రాఘవయ్యకు చెందిన ఆస్తి-91-0", దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు-147'-6", పడమర: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు- 94'-9", ఉత్తరం: వై. శ్రీరాములుకు చెందిన ఆస్తి-37'-1" ఏజి, పడమర: వై. శ్రీరాములుకు చెందిన ఆస్తి-7'-6"ఏజి, ఉత్తరం: వై. శ్రీరాములుకు చెందిన ఆస్తి-48'-6"ఏజి, తూర్పు: వై. శ్రీరాములుకు చెందిన ఆస్తి-7'6"ఏజి. ఉత్తరం: వై. శ్రీరాములుకు చెందిన ఆస్తి-49'0". ఈ సరిహద్దుల్లో 1492.73చ.గ.లు లేదా 1248.12చ.మీ.ల సైటు మరియు ఈజిమెంట్స్, అప్పుర్టెన్సెస్ 91-0" హక్కులతో ఉమ్మడి హక్కులుతోసహా. షెడ్యూలు-బి: పై పేర్కొన్న సైటు యొక్క భాగం కొరకు పూర్తి నిర్మాణంలో నిర్మించబడిన ఏదైతే 1200చ.అ.లు (ఉమ్మడి ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియాతోసహా)తో నెహ్రూ నగర్ వద్ద బొమ్మరిల్లు యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో గల నం.103తో అసంపూర్తి రెండు బెడ్‌రూముల ఫ్లాట్ మరియు 39చ.గ.లు లేదా 32.61చ.మీ. విస్తీర్ణపు విడదీయలేని & సూచించలేని భాగం. సరిహద్దులు: తూర్పు: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఉమ్మడి కారిడార్, పడమర: ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నం.102 మధ్యలో ఒపెన్ టు స్కై, ఉత్తరం: ఒపెన్ టు స్కై, ఈ సరిహద్దుల్లో స్టిల్ట్ ఫ్లోర్ పార్కింగ్ ఏరియాలో ఒక కారు పార్కింగ్ ఏరియా కేటాయింపుతోసహా ఈజిమెంట్స్& అప్పుటెనన్సెస్ మొ॥వాటి హక్కులన్నింటితోపాటు నెహ్రూ నగర్ వద్ద సదరు బొమ్మరిల్లు యొక్క స్టిల్ట్ ఫ్లోర్ పైన అనగా., గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఒక ఫ్లాట్ నం.103/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 08.01.2024.	08.08.2023/ Rs. 16,25,621.00/-	గుంటూరు

పై పేర్కొనబడిన రుణగ్రహీతలు/ హామీదారులును బకాయి పడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా ఇందుమూలంగా కోరబడుచున్నది, లేని పిమ్మట తాకట్టుపెట్టబడిన ఆస్తులును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8&9 క్రింది నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 30 రోజులు ముగిసిన వెంటనే విక్రయించబడుతాయి.

తేది: జనవరి 12, 2024
ప్రదేశం: గుంటూరు
అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

సంక్రాంతి శతకం



రైతు పంటలన్ని రాశులు పండించి
పొలము నుంచి తెచ్చి పూర్తి జేసి
పంటచేతి కొచ్చి పరవశమ్మును పొంది
సంబరాలు తెచ్చె సంకురాత్రి

ముచ్చట గొలిపేటి ముంగిట ముగ్గులు
ముగ్గులందు గొబ్బి పూల సొబగు
రంగు రంగులొలుకు రంగవల్లుల శోభ
సంబరాలు తెచ్చె సంకురాత్రి

పనికి రానివన్ని పాత వస్తువులన్ని
తెల్లవారుజాము తెచ్చి వేసి
పోటి పడుతు ప్రజలు భోగిమంటలు వేయ
సంబరాలు తెచ్చె సంకురాత్రి

పైరు పంటలన్ని పచ్చగా పండించ
పశువు కష్టపడుతు బరువు మోసె
పశువు పూజ జేయు పశువుల పండుగ
సంబరాలు తెచ్చె సంకురాత్రి

గంగిరెద్దు వచ్చి గడపలన్ని తిరిగి
కొత్త ధాన్యపు రుచి కొరకి జూచి
పరవశించి యాడు పండుగ రోజున
సంబరాలు తెచ్చె సంకురాత్రి

హరి హరి యని వచ్చి హరిదాసు పాడంగ
చిడతలు కొడుతున్న చెవులకింపు
కొత్త ధాన్యములను కొత్త కోడలు వేయ
సంబరాలు తెచ్చె సంకురాత్రి

దేశమును విడిచి విదేశమ్ము వెళ్ళిన
పిల్లలంత వచ్చి ఇల్లు నిండ
సంకురాత్రి కలిపె సకుటుంబమును జూడ
సంబరాలు తెచ్చె సంకురాత్రి

పిల్లలంత జేరి అల్లరి జేయుచు
పైకెగురు పతంగు పైకెగురని
గాలి పటము వదిలి గంతులు వేయగ
సంబరాలు తెచ్చె సంకురాత్రి

పేద వాడు జూడ పేగులు మాడ్చుచు
మంచి భోజనమ్ము మరచిపోవు
పంచభక్ష్యములను పండుగ తినమని
సంబరాలు తెచ్చె సంకురాత్రి


గూడు లేని భిక్ష గాడు పంటను జూచి
భిక్ష మెత్తుకొనగ బింకమిడుచు
తిండికి తిన లేని దీనుల బ్రతుకున
సంబరాలు తెచ్చె సంకురాత్రి

మారునర్కుని కక్ష్య ఆగమనంలో
ఉత్తరాయణమ్ము కొత్త కాంతి
మకర సంక్రమణము మార్చును స్థితులను
సంబరాలు తెచ్చె సంకురాత్రి

ఆంధ్ర రాష్ట్రమందు నాచార వ్యవహార
సంప్రదాయ మనగ సంస్కృతియన
పండుగలను చూసి పసిగట్టు పిల్లలు
సంబరాలు తెచ్చె సంకురాత్రి

- ఆవుల చక్రపాణి యాదవ్,
99633 50973.

నేను గీసిన బొమ్మ





తోటకూర సూర్య సాహితి,
10వ తరగతి,
లిటిల్ బడ్స్ స్కూల్,
కాకినాడ.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com



ఉద్యోగం, ఉపాధి అవకాశాల కోసం ఉద్యోగులూ, వ్యాపారులూ, కార్మికులూ కుటుంబ జీవనం కోసం పొట్టపోసుకునే రోజువారీ కూలీలతో అందరూ దూర ప్రాంతాలకు వెళ్లిన వారంతా ఇంటిదారి పట్టేది సంక్రాంతిలోనే. అత్తారింటికి వెళ్లిన ఆడపడుచులు పిల్లాపాపలతో పుట్టినూరికి చేరేదే పండుగ రోజుల్లోనే. సెలవుల్లో తీరిక రోజుల్లో ఆ జ్ఞాపకాలను వల్లె వేసుకుంటూ పల్లెదారికి చేరే తరుణమిదే. పట్టణాల్లో, నగరాల్లో, దూరప్రాంతాల్లో నివాసముండే అత్యధిక జనం ఊరికి వచ్చే దృశ్యాలు గత కొన్నిరోజులుగా జాతీయ రహదారులపై ఉత్సవాలకు ప్రతిరూపంగా నిలుస్తున్నాయి.

పండగ ప్రయాణ జాగ్రత్తలు పాటించండి

సంక్రాంతి అంటేనే ఓ సంబరం.. పిండి వంటలు, బొమ్మల కొలువులు, చెరకు గడలు, కోడిపందేలు,ఎడ్ల పందేలు, తిరునాళ్లు, ఉత్సవాలు, భోగిమంటలు...ఇలా అన్నింటికీ ప్రతిరూపమే. భోగి... సంక్రాంతి.. కనుమగా మూడురోజులపాటు ఆనందోత్సాహాల మధ్య తెలుగు లోగిళ్లలో వైభవపేతంగా జరిగేది ఈ పండుగలోనే. దేశ విదేశాల్లో ఎక్కడ ఉన్నా ఈ పండుగకు సొంతూరు రావటం అదో ఆనందం.. సరికొత్త సరదా కూడా. తరాలు మారుతున్నా నేటికీ తెలుగు సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతిరూపాలు పల్లెలే. ఎక్కడున్నా తమ కుటుంబ సభ్యులు, ఆత్మీయుల్ని కలుసుకోవటానికి దోహదపడేది ఈ పండుగలోనే. చిన్నప్పుడు తల్లిదండ్రుల దీవెనలు, అమ్మమ్మ వాళ్ల ఇంట్లో సంబరాలు గుర్తొచ్చేదీ ఈ సందర్భంలోనే. ప్రపంచీకరణతో తెలుగు సంప్రదాయాలు కనుమరుగై టీవీ, కంప్యూటర్లకే పిల్లలకు అంకితమవుతున్న రోజుల్లోనూ వారిని మమతానుబంధాల వాకిట్లోకి తెచ్చేది కూడా ఇలాంటి పండుగ సమయాల్లోనే.

ముందస్తు ప్రణాళికతో ప్రయాణం సులభతరం

రెండు తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్తున్న జనంతో రైళ్లు, బస్సులు, ప్రయివేటు వాహనాలు ఇప్పటికే కిటకిటలాడుతున్నాయి. జనరల్ బోగీల నిండా జనమే జనం. దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లు నడిపిస్తున్నా రద్దీ ఏమాత్రం తగ్గటం లేదు. బస్సుల పరిస్థితీ ఇంతే! బస్సులో సీటు దొరకటం కాదు కదా; బస్‌స్టేషన్లో కాలుమోపటం కూడా కష్టంగా ఉంది. సంక్రాంతికి ప్రత్యేక బస్సుల టిక్కెట్ ధరలు ఏటేటా పెంచేసే ఆర్టీసీ ఈ ఏడాది రాష్ట్రప్రభుత్వ సూచనమేరకు ఎన్నికల సంవత్సరం కావటంతో ఈసారి సాధారణ ధరలనే వసూలు చేస్తుండటం ప్రయాణీకులకు కొంతమేర ఊరటే. ఇలాంటి రద్దీకాలంలో ముందస్తు ప్రణాళిక లేకుండా ఊరెళ్లటం కూడా సాహసమే అవుతుంది.



ఊరెళ్లేటప్పుడు ...

- ప్రయాణానికి ముందుగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉన్నామా? లేదా? అనేది ధృవీకరించుకోవాలి.
- శరీర ఉష్ణోగ్రత, జలుబు, దగ్గు వంటి కరోనా లక్షణాలుంటే తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలి. విలువైన బంగారం వస్తువులను బ్యాంకు లాకర్లలోనూ, బీరువాల్లో పెట్టుకోవటం ఉత్తమం.
- ఇంటికి తాళాలు సరిగా ఉన్నాయో లేదో ధృవీకరించుకోవాలి.
- పిల్లలు, వృద్ధుల పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలి.
- దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ప్రయాణాలను మానుకోవటమే మేలు.
- ఎక్కువ మంది గుమిగూడే ప్రదేశాలకు వెళ్లకుండా ఉండటమే మంచిది.
- పిల్లలకు కొత్త ఊరు, సరికొత్త వాతావరణం, కొంగొత్త అనుభవాలు వస్తాయి.
- ఉన్నన్ని రోజులకు సరిపడా దుస్తులు బ్యాగ్‌లలో సర్దుకుని వెళ్లాలి.
- ప్రకృతి, పర్యావరణంతో ఆహ్లాదాన్ని ఆనందించాలి.
- మనసు ప్రశాంతంగా ఉండేలా చూసుకోవాలి మనోహరమైన దృశ్యాలను కెమెరా, సెల్‌ఫోన్లలో తీసి జ్ఞాపకాల కోసం భద్రపర్చు కోవచ్చు.

- చుట్టాలను కలిసినప్పుడు మంచి అనుభూతిని పొందొచ్చు.
- ప్రయాణంలో బయట తినాల్సివస్తే నాణ్యమైన వేడివేడి ఆహారపదార్థాలనే ఎంచుకోవాలి.
- ప్రయాణాల్లో వసతులుండే ప్రాంతాల గురించి ముందుగానే తెలుసుకోవటం మంచిది.
- మార్గమధ్యలో చూడాల్సిన పర్యాటక, చారిత్రక ప్రదేశాలుంటే ముందుగానే బుక్ చేసుకోవాలి.
- పాడవ్వని ఆహార పదార్థాలను తీసుకెళ్లటం మేలు.
- కెమెరాలు, బైనాక్యూలర్లు, స్మార్టు ఫోన్లు జాగ్రత్తగా భద్రపర్చుకోవాలి.
- ఫోన్‌తోపాటు ఛార్జరు, అదనపు బ్యాటరీ, పవర్ బ్యాంకులు తప్పనిసరిగా ఉంచుకోవాలి.
- తేలికపాటి, లోపల ఎక్కువ స్థలం ఉండే బ్యాగులు ఉత్తమం.

చలికాలంలో మరింత జాగ్రత్తలు

అరేబియా మహాసముద్రంలో అల్పపీడన ప్రభావంతో పండుగ వరకూ వర్షాలు పడే అవకాశాలున్నట్లుగా వాతావరణ శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. ఉదయం 10 గంటల వరకూ మంచుతెరలు తొలగని పరిస్థితి ఉంది. ఈ విపరీతమైన చలిలో వెచ్చదనాన్నిచ్చే దుస్తులు మేలు.

- చలితో జలుబు, దగ్గు, విరోచనాలు సమస్యలపై అప్రమత్తత అవసరం.
- మందులు ముందుగానే డాక్టర్ సలహా మేరకు వెంట తీసుకెళ్లాలి.
- బస్సు ప్రయాణం పడని వారు రైలు ప్రయాణం లేదా సొంతవాహనం, ద్విచక్ర వాహనం మేలు.

కరోనాతో జాగ్రత్త సుమా...

- ప్రయాణానికి ముందే ఆరోగ్యస్థితిపై మెడికల్ చెకప్ చేయించుకోవాలి.
- అనారోగ్యంతో ఉంటే చలితో తీవ్రమయ్యే ప్రమాదం ఉంటుంది.
- ఎక్కడకు వెళ్లినా కరోనా నిబంధనలు పాటించటం మేలు.
- మాస్కు ధరించటం, వేడినీళ్లు తాగటం, సామాజిక దూరం వీలైనంత వరకూ పాటించటం మేలు.
- శానిటైజర్లు, హ్యాండ్‌వాష్, మాస్కులు అందుబాటులో ఉంచుకోవాలి.
- అత్యవసర మందులు కూడా సిద్ధంగా ఉంచుకోవాలి.


పర్యాటక ప్రాంతాలకు వెళ్తే ...

సాధారణంగా పిల్లలకు సెలవులు రావటంతో పెద్దలు కూడా తీరిక చేసుకుని పర్యాటక, చారిత్రమ ప్రదేశాలను సందర్శిస్తుంటారు.

- యువత కొండలు, పర్వత ప్రాంతాలు, జలపాతాల వద్ద జాగ్రత్తలు పాటించాలి.
- స్నేహితులు, కుటుంబ సభ్యులెవ్వరైనా ఒకరినొకరు గమనించుకోవాలి.
- ప్రకృతి రమణీయతను ఆహ్వానించే వాతావరణం అలవర్చుకోవాలి.
- హెచ్చరిక బోర్డులను గమనించి నిబంధనలు పాటించాలి.

రంగవల్లి





ఎం. వనజ, అనకాపల్లి, విశాఖపట్నం.

9 చుక్కలు 5 వచ్చేవరకు (మధ్య చుక్క)

ముగ్గులు పంపవల్సిన మా చిరునామా :
మెయిల్ ఐడి : jeevanapageps@gmail.com
వాట్సాప్ : 83329 25496





ఆర్.హెచ్ సురేఖ, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా.

15 నుండి 8 చుక్కలు (మధ్య చుక్క)



'కల్కి' రిలీజ్ డేట్ వచ్చేసింది

వైజయంతి మూవీస్ బ్యానర్‌పై ప్రభాస్ హీరోగా 'కల్కి 2998 ఏడీ' చిత్రం తెరకెక్కుతోంది. తాజాగా ఈ చిత్ర రిలీజ్ డేట్‌ని చిత్రబృందం ప్రకటించింది. వేసవి కానుకగా మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు పేర్కొంది. '6000 సంవత్సరాల క్రితం ముగిసిన కథ.. 2024 మే 9 నుంచి ప్రారంభం కానుంది' అని ట్వీట్ చేసింది. ప్రభాస్ కొత్త పోస్టర్‌ని షేర్ చేస్తూ ఓ ఫొటో విడుదల చేసింది. సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. నాగ్ అశ్విన్ దర్శకుడు. దీపికా పదుకొణె కథానాయిక. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దిశాపటానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సినిమా సెట్స్‌తో పాటు ఆయుధాలు, ఇతర వస్తువులు సరికొత్తగా ఉండేలా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటివరకూ భారతీయ సినిమా పరిశ్రమ చూడని సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించబోతున్నారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు.

'కంగువ' పూర్తి చేశారు



సూర్య కథానాయకుడిగా నటిస్తున్న 'కంగువ' చిత్ర షూటింగ్ పూర్తయ్యింది. 'కంగువ'లో నా చివరి షాట్ పూర్తయింది. ఒక ముగింపు, మరెన్నో గొప్ప ప్రారంభాలకు పునాది వేస్తుంది. వెండితెరపై 'కంగువ'ను చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. గొప్ప దృశ్యకావ్యాన్ని ఆవిష్కరించిన శివకు నా ధన్యవాదాలు' అని సూర్య సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా సూర్య స్టిల్‌ను మేకర్స్ షేర్ చేశారు. శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో దిశాపటానీ కథానాయిక. బాబీడియోల్ విలన్ పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

సరికొత్తగా విజయ్



కోలీవుడ్ హీరో దళపతి విజయ్ కొత్త గెటప్‌లో తన అభిమానులతో అలరించారు. ఆయనతో ఫొటోలు దిగటానికి ఆరాటపడ్డారు. లియో తర్వాత విజయ్ వెంకట్‌ప్రభు దర్శకత్వంలో వస్తున్న ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం' సినిమాలో నటిస్తున్నారు. వర్కింగ్ టైటిల్‌గా గోట్ అని పెట్టారు. ఈ సినిమాలో జయరాం, ప్రభుదేవా, మోహన్, ప్రశాంత్, వైభవ్, స్నేహ, లైలా, మీనాక్షి చౌదరి తదితరులు నటిస్తున్నారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. ఏజీఎస్ బ్యానర్‌పై ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ సినిమా షూటింగ్‌లో భాగంగానే తెలుసుకుని వచ్చిన అభిమానులతో ఆయన ఉత్సాహంగా సెల్ఫీలు సైతం దిగారు.





ఆపద వేళ ఆర్థిక సాయం

ప్రమాదానికి గురై ఆందోళనకర పరిస్థితుల్లో హస్పిటల్‌లో చేరిన తెలుగు సీనియర్ నటుడు డీ. వీరభద్రయ్యకు, కాదంబరి కిరణ్ తన 'మనం సైతం' ఫౌండేషన్ ద్వారా రూ. 25,000 చెక్ అందజేశారు. వీరభద్రయ్యకు మెరుగైన వైద్యం, కనీస అవసరాలను తీర్చేందుకుగానూ ఈ సాయం చేసినట్లు తెలిపారు. కాదంబరి కిరణ్.. గత కొన్నేళ్లుగా ఫౌండేషన్ తరపున ఇండస్ట్రీలోని పేద కార్మికులకు, అవసరాల్లో ఉన్న పేదలకు తోచినంత సాయం చేస్తున్నారు. మంచానికే పరిమితమైన పావలా శ్యామలకు కొన్నిరోజుల క్రితమే ఆర్థిక సాయం చేసినట్లు ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు.

తంత్ర పాట విడుదల



అనన్య నాగళ్ల హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం తంత్ర. ఇందులో ధనుష్ రఘుముద్రి హీరోగా నటిస్తున్నారు. శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. ఫస్ట్ కాపీ మూవీస్, బి ద వే ఫిల్మ్స్ బ్యానర్లపై నరేష్‌బాబు, రవిచైతన్య నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి 'ధీరే ధీరే..ధీరే' అంటూ సాగే ఫస్ట్ లిరికల్ సాంగ్‌ను నిర్మాతలతో కలిసి పాయల్ రాజ్‌పుత్, అనసూయచేతుల మీదుగా విడుదల చేశారు.



ఫిబ్రవరి 23న 'తిరగబడర సామీ' విడుదల

రాజ్‌తరుణ్ హీరోగా డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా 'తిరగబడరసామీ'. మాల్వి మల్హోత్రా కథానాయిక. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మకరంద్ దేశ్‌పాండే, జాన్ విజయ్, రఘుబాబు, అంకిత ఠాకూర్, పృధ్వి, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి కీలక పాత్రల్లో నటించారు.

సెమీస్‌కు సాత్విక్-చిరాగ్

- **క్వార్టర్స్‌లో ఓడిన తానీషా-అశ్విని పొన్నప్ప**
- **మలేషియా ఓపెన్ సూపర్-1000**



కౌలాలంపూర్: మలేషియా ఓపెన్ సూపర్-1000 బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల డబుల్స్ సెమీఫైనల్లో 2వ సీడ్ సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి-చిరాగ్‌శెట్టి జోడీ ప్రవేశించింది. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో సాత్విక్-చిరాగ్ జంట 21-11, 21-8తో చైనా ద్వయం హి-జి-టింగ్, రెన్ షింగ్ యుపై విజయం సాధించారు. ఈ రెండు గేమ్‌లను భారత జంట సునాయాసంగా చేజిక్కించుకున్నారు. సెమీస్‌లో 7వ సీడ్ కొరియాకు చెందిన టకురో హోకి-కబయషితో తలపడనున్నారు. ఇక మహిళల డబుల్స్‌లో తానీషా క్రాస్టో-అశ్విని పొన్నప్ప పోరాటం క్వార్టర్స్‌లో ముగిసింది. క్వార్టర్‌ఫైనల్లో క్రాస్టో-పొన్నప్ప జంట 15-21, 13-21తో జపాన్ జంట ఇవనగ-నకనిషి చేతిలో వరుససెట్లలో ఓడారు.

ముంబయి 281/6
ఆంధ్రతో రంజీట్రోఫీ మ్యాచ్

ముంబయి: ఎంసిఏ గ్రౌండ్‌లో ఆంధ్రతో ప్రారంభమైన రంజీట్రోఫీ మ్యాచ్‌లో ముంబయిజట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 6వికెట్ల నష్టానికి 281పరుగులు చేసింది. ఎలైట్ గ్రూప్-బిలో టాస్ గెలిచిన ఆంధ్ర కెప్టెన్ రికీ బుయ్ బౌలింగ్‌కు మొగ్గుచూపాడు. నితీశ్ కుమార్(3/44), షోయబ్(2/42) చెలరేగడంతో ముంబయి 224పరుగులకే ఆరు వికెట్లు పడగొట్టారు. ఈ క్రమంలో షామ్స్ ములానీ(30), కోటియన్(31) మరోవికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడారు. వీరిద్దరూ కలిసి ఇప్పటికే 57పరుగులు జతచేసి ఆదుకున్నారు. ముంబయి ఓపెనర్ భూపెన్ లల్వాని(61) అర్ధసెంచరీకి తోడు టీమిండియా ఆటగాడు శ్రేయస్ అయ్యర్(48) తృటిలో అర్ధసెంచరీని మిస్ చేసుకున్నాడు.

పట్టు బిగిస్తోన్న హైదరాబాద్

ప్లేట్ గ్రూప్‌లో హైదరాబాద్ జట్టు మేఘాలయపై పట్టు బిగిస్తోంది. టాస్ గెలిచిన హైదరాబాద్ తొలుత బౌలింగ్‌కు మొగ్గు చూపింది. కెప్టెన్ రాహుల్ సింగ్ నమ్మకాన్ని బౌలర్లు నిలబెడుతూ.. మేఘాలయను తొలి ఇన్నింగ్స్‌లో 33.1 ఓవర్లలో 111పరుగులకే ఆలౌట్ చేశారు. కెప్టెన్ కిషన్ లింగ్డో(51) టాప్‌స్కోరర్. హైదంబాద్ బౌలర్లు సాయిరాంకు నాలుగు, మిలింగ్, రవితేజ, త్యాగరాజన్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన హైదరాబాద్ జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 4వికెట్లు నష్టపోయి 182పరుగులు చేసింది. రోహిత్ రాయుడు(54), చందన్ సహాని(52) అర్ధసెంచరీలతో రాణించారు.

సిడ్నీ గ్రౌండ్‌కు హెలికాప్టర్‌లో వార్నర్



సిడ్నీ: బిగ్‌బాష్ లీగ్(బిబిఎల్)లో ఓ మ్యాచ్ ఆడేందుకు డేవిడ్ వార్నర్ ఏకంగా హెలికాప్టర్‌లో సిడ్నీ మైదానంలో దిగాడు. బిబిఎల్ తొలి మ్యాచ్ ఆడేందుకు డాషింగ్ బ్యాటర్ ఓ రేంజ్‌లో వెళ్లాడు. అచ్చం హాలీవుడ్ హీరో మాదిరిగా హెలిక్యాప్టర్‌లో వార్నర్ సిడ్నీ మైదానంలో దిగిన వీడియో సామాజిక మాధ్యమాల్లో ప్రస్తుతం వైరల్ అవుతోంది. శుక్రవారం సిడ్నీ సిక్సర్స్‌తో వార్నర్ మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఉదయాన్నే హంటర్ హ్యాలీ ప్రాంతంలో వార్నర్ సోదరుడి పెళ్లికి హాజరైన వార్నర్.. అక్కడి నుంచి 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌కు ప్రైవేట్ హెలిక్యాప్టర్‌లో సిడ్నీకి బయలుదేరి వచ్చాడు. ఇక స్మిత్ సారథ్యంలోని సిడ్నీ సిక్సర్ జట్టు 151పరుగులు చేస్తే.. ఛేదనలో వార్నర్ ఆడుతున్న సిడ్నీ థండర్స్ జట్టు 19.5ఓవర్లలో 132పరుగులకే కుప్పకూలి 19పరుగుల తేడాతో ఓడింది.

మిచెల్ మెరుపులు
తొలి టి20లో పాక్‌పై కివీస్ గెలుపు

అక్లాండ్: పాకిస్తాన్‌తో జరిగిన టి20లో న్యూజిలాండ్ జట్టు ఘన విజయం సాధించింది. న్యూజిలాండ్ నిర్దేశించిన 227పరుగుల భారీస్కోర్‌ను ఛేదించే క్రమంలో పాకిస్తాన్ 180పరుగులకే కుప్పకూలింది. భారీస్కోర్లు నమోదైన ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ జట్టు 46పరుగుల తేడాతో గెలిచింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన కివీస్‌కు శుభారంభం దక్కలేదు. కాన్వే(0) నిరాశపరిచినా.. అలెన్(34; 15బంతుల్లో 3ఫోర్లు, 3సిక్సర్లు), విలియమ్సన్(57; 42బంతుల్లో 9ఫోర్లు), మిఛెల్(61; 27బంతుల్లో 4ఫోర్లు, 4సిక్సర్లు) విధ్వంస ఇన్నింగ్స్ ఆడారు. చివర్లో చాప్మన్(26; 11బంతుల్లో 2ఫోర్లు, 2సిక్సర్లు) కూడా రాణించడంతో న్యూజిలాండ్ జట్టు 20ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 226పరుగులు చేసింది. ఛేదనలో బాబర్(57) మాత్రమే అర్ధసెంచరీతో రాణించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ మిఛెల్‌కు లభించింది. దీంతో ఐదు టి20ల సిరీస్‌లో న్యూజిలాండ్ 1-0 ఆధిక్యతలో నిలువగా.. రెండో టి20 ఆదివారం హామిల్టన్ వేదికగా జరగనుంది.



షోరెన్‌కు పసిడి

జకార్తా: ఆసియా ఒలింపిక్ క్వాలిఫయర్‌లో భారత షూటర్లు పతకాల పంట పండిస్తున్నారు. శుక్రవారం జరిగిన 50మీ. రైఫిల్-3 పొజిషన్ ఈవెంట్‌లో షోరెన్ 460.2 పాయింట్లుతో స్వర్ణ పతకం చేజిక్కించుకోగా.. తోమర్ 459.0 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి రజత పతకం కైవసం చేసుకున్నాడు. మూడో స్థానంలో నిలిచిన థాయ్‌లాండ్‌కు చెందిన థొంగ్ఫాఫుమ్ వొంగ్‌స్యూకీ కాంస్య పతకం అందుకున్నాడు. అఖిల్ షోరాన్, తోమర్ ద్వయం స్వప్నిల్ కుశాలేతో కలిసి టీమ్ విభాగంలో పసిడి వెలుగులు విరజిమ్మింది. ఫైనల్లో చైనా, కొరియా బృందాన్ని ఓడించి అగ్రస్థానంలో నిలిచింది. ఇక వ్యక్తిగత విభాగంలో తోమర్ మూడో స్థానానికి పరిమితం కాగా.. షోరాన్ ఆరో స్థానంలో నిలిచి నిరాశ పరిచాడు. అఖిల్, స్వప్నిల్‌లకు ఇప్పటికే ఒలింపిక్స్ బెర్త్ దక్కాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68